

# అర్ధాగ్ని

ఎన్నెన్నో ఆశలతో అత్తవారింట అడుగుపెట్టిందామె. జీవితంలో అత్యంత మధుర స్మృతిగా గుర్తుంచుకోదగిన తొలి రాత్రి. ఆమె పాలిట నిశరాత్రి అయింది. కట్టుకున్న వాడినే కసాయివాడిలా ఆమె ఎందుకు భావించింది?

శాంతి స్వరూప్



అనూహ్య—

అక్షరాలేవీ రాయని అరతావు తెల్లకాగితంమీద ఆశ్చర్యార్థకపు గుర్తులా నిలబడిపోయింది!

అక్కడ—

వేద మంత్రాలు, గంటలు వినపడ్తున్నా— అది గుడికాదు!

పదిమందికి ఒకటే సందేశం వినిపిస్తున్నా— అది బడికాదు!

పట్టుచీరెల పరపరలు, పసుపు కాళ్ళ పరుగులు—

కొత్త పంచెల అదిలింపులు— ఆహ్వానాలు

జలపాతం ఒడ్డున నీటితుంపరల్లా— అక్కడి హడావిడిని రెట్టింపు చేస్తున్నా—

అనూహ్య—

పెళ్ళి మంటపంలో పందిరి గుంజలా—

నీళ్ళలో ముంచిన మైనంలా— నిలబడివుంది!

ఆమె నిలబడ్డ వాకిలి—

పరమ నిష్ఠా గరిష్ఠుడు— వేదాంత పండితారాధ్యుడు— బ్రహ్మజ్ఞాన సంపన్నుడు—

గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తిగారి మందువాలోగిలి!

సిద్ధాన్తిగారు— వేదపాండిత్య ప్రవర్తకులేగాదు—

ఆగ్నేయపురం గ్రామంలోవున్న రెండొందల గడపలకి చెందిన కుటుంబాలకీ శిరోధార్యుడు!

విశాలమైన ఆయన ఫాలభాగాన, ఎర్రగా వెలుగుతుండే కుంకుమబొట్టు మధ్యందిన వేసవి భాస్కరుడ్ని వెలవెలపోగొడుతుంది—

గుబురు పొదల్లాంటి కనుబొమ్మలమధ్య మొలుస్తున్న మొగలి పువ్వులావున్న గంధం—

గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తిగారి సంధ్యావందనం పూర్తయిందని—

కలం మూతపెడ్తే, రాయటం పూర్తయిందని చెప్పక చెప్పినట్టు చెప్తుంది.

సంగమేశ్వర సిద్ధాన్తిగారు తన పూజామందిరంలోంచి వినిపించే మంగళా శాసనంకోసమే

అక్కడ గుమ్మికూడిన అమ్మలక్కలు అదునుకోసం ఎదురుచూసే ఆడపులుల్లా అనూహ్య చుట్టుముట్టారు!

అనూహ్య—

ఆ ఇంట్లోకి వచ్చిన రెండోకోడలు! కొత్త పెళ్ళికూతురు!

తను హైదరాబాద్ పట్నంలో పౌరోహిత్యం చేసుకుని, జోలెనింపుకుని, కుటుంబాన్ని, ఎండిన కాలువలో కాగితం పడవలా ఈడ్చుకొస్తున్న— అయోధ్యరామయ్యకు నాల్గోకూతురు! ఆఖరి కూతుర్ని ఆరోక్లాసు వరకూ చదివించాడు అయోధ్య రామయ్య!

ఆ తర్వాత శక్తి చాలక, ఇంట్లో తల్లిలేని లోటు కనపడకుండా అక్కలకి పురుళ్ళు

పుణ్యాలు పోసి ఆదుకునే పెద్దరికం వహించమన్నాడు.

ఆ బాధ్యతని ఎంతో ఆదరణీయంగా నిర్వహించింది,

ఆరగింపునకు నివేదించే అనుపాకాల్లో కొత్తిమీర ఆకులా, ఆయుర్వేద వైద్య ఔషధాల్లో తులసిదళంలా!

కట్టుకోటానికి మరో బట్టలేని లేమిని—

మడి అన్న ముసుగులో మూటగట్టి ఉన్న ఒక్క చిరుగుల పాత పట్టుచీరలో దాచిపెట్టే లౌక్యం, అనూహ్యకి వాళ్ళమ్మ జానకీరాణి ఓణీ, పరికిణీలుకట్టే రోజుల్నించే నేర్పించింది!

'లేదు' అన్న పదం నీ పెదాలు ఉచ్చరించకూడదు— అన్నది ఆమెకి అమ్మ ఆదేశం!

గుప్పెడు— అందుబాటుకాకపోతే— చిటికెడుతో అవసరం తీర్చమని ఆమె సందేశం!

అవతలివాళ్ళు అడిగింది నవ్వు అందివ్వలేకపోతే— చిర్నవ్వు—

నేలని తాకే చూపుల్తో, అరమోడ్పు కనురెప్పలే కవచాలు!

కానీ కట్నం లేకుండా పెళ్ళి ఖర్చులన్నీ తామే పెట్టుకుని కొత్త కోడల్ని తెచ్చుకున్న సంగమేశ్వర సిద్ధాన్తిగారి హృదయవైశాల్యానికి— అనూహ్య కృతజ్ఞతగా, దోసిలతో సూర్యుడికి అర్ఘ్యమిచ్చినట్టు—


కన్నీళ్ళునిండిన కాటుకకళ్ళతో నిశ్శబ్ద నమస్కారం చేసింది!!!

లోపలి సముద్రాలు, చెలియలికట్ట దాటితే—

ఎక్కడ ఆ ఉప్పుటేరులు బైటపడతాయోనని—

పెదాలమధ్య, పళ్ళ బిగువున బిగపట్టి, బొటనవేల్తో నేలరాస్తూ, అలవోకగా తనని తాను చూసుకుంది.

యగ్నకుద్యానికి— పసుపురాసి పునీతంచేసి కుంకుమదిద్దినట్టు కాళ్ళకి పారాణి!! క్షీర



సముద్రంలో చంద్రుళ్ళు తేల్తున్నట్టు వెండి అందెలు! వెన్నెల తీగల్లాంటి ఆ పాదాల మీద జీరాడుతున్న వెంకటగిరి జరీ చీర! అదీ అత్తవారు పెట్టిందే!

జరీ కుచ్చెళ్ళు బరువుకు జారిపోకుండా పట్టుకున్న వేలివేళ్ళ మెరుపుతీగెల సంకెళ్లలాటి మణికట్లకి బంగారు గాజుల జత—!

మెళ్ళో ఒంటిపేట మామిడిపిందెల గొలుసు. మంగళసూత్రం పేనిన నాన్‌తాడు పసుపుదనంతో— విరగబూసిన పచ్చగన్నేరులావుంది.

అమూహ్యా!

పొడవాటి తలకట్టుకి— మల్లెల తొడుగు—

అర్ధరాత్రి ఆకాశంలో నక్షత్రాలన్నీ ఒకేచోట పోగెట్టినట్టు—

ఆమె ఎడంచేతి చిటికెనవేలు— పెద్దక్కయ్య— అశ్విని అరచేతితో అతుక్కుపోయింది. వెట్టుకొండాన్ని సేదులా! అమూహ్యా!

అక్కడ అప్పటికి గత అరగంటకిపైగా అలా నిలబడేవుంది.

ఆగ్నేయపురంలో ముత్తయిదువులువచ్చి అక్షింతలుచల్లి ఆశీర్వదించి, అమూహ్యా అత్తగారు సోమేశ్వరీదేవికి అభినందనలు చెప్పి వెళ్తున్నారు.

ఆ ఇంట్లోకి రాకూడదని, కాని ఆగ్నేయపురపు కొత్తకోడల్ని ఆశీర్వదించాలన్న ఆకాంక్షగల—

ఇతర ముత్తయిదువులు తలవాకిటే నిలబడి చూస్తున్నారు.

ఆ తలవాకిలి— తలెత్తివస్తే తలకు తగుల్తుంది—

ఆ లోగిలి లోపలికి వచ్చేవారు గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తిగారి విద్వత్తుకి నమస్కరిస్తున్నట్టుగా తలవంచేరావాలి!

ఆ గడప వెడల్పు రెండడుగులమేర పసుపుపంట పండినట్టు, కుంకుమ కంచెవేసినట్టు— ఎప్పుడూ కన్నులపండువగా వుంటుంది.

ఆ తలుపుదాటి నపారాలోకి నడిచి వచ్చే వందడుగులూ పరచివున్న నాపరాళ్ళు, బియ్యపు పిండి ముగ్గుల్తో— పురాతన దేవళాన్ని మరిపిస్తాయి?

దానికితోడు జాజిరంగు పూసిన గోడలు, వరండా బరువుని మోస్తున్న భారీ చెక్కదూలాలు, వెడల్పాటి స్తంభాలు!

మామిడి మండల తోరణాలతో ఆ ఇల్లు అప్పుడు అచ్చం తిరణాలు జరిగే తీర్థక్షేత్రంలావుంది.

అందుక్కారణం—

కేవలం అమూహ్యా కొత్తకోడలుగా కుడికాలు మోపటమేగాదు!

అమూహ్యా పెళ్ళికి—

అత్తవారింటి గృహప్రవేశానికీమధ్య దాదాపు నెలరోజుల తేడా అవసరమై రావటమే!

అమూహ్య— పెళ్ళి హైదరాబాదులో 'కేశవచిత్రసిద్ధాన్తి! అని పిలవబడే సంగమేశ్వర సిద్ధాన్తిగారి ద్వితీయ పుత్రుడితో జరిగిననాటి రాత్రి అప్పగింతలు అవుతున్న క్షణాన—

ఉరుములేని పిడుగులా—

ఒకవార్త ఆ మంటపాన్ని రగిల్చింది!

పెళ్ళికొడుకు అన్నగారు— శివచిత్త సిద్ధాన్తిగారి సతీమణి

అప్పటికి ఆరోనెల గర్భిణి—

అకస్మాత్తుగా ఆసుపత్రిలో అసువులుబాసింది!

అనారోగ్యంతో ఆవిడ పెళ్ళికి రానేలేదు.

కబురు రాంగానే శివచిత్తసిద్ధాన్తి మెరుపువేగంతో ఆగ్నేయపురం చేరుకున్నాడు—

అది కేవలం సతీమణికి చితిపేర్చేందుకే అయింది!

గర్భస్రావం జరిగి, ఆవిడ అమరలోకాలు చేరుకుంది.

ఆ వార్త తెలిసిన పెళ్ళివారు—

కోడలు లేకుండానే వెనక్కి తిరిగొచ్చారు.

పల్లకీలేని బోయెల్తో ఊరేగింపులా!

''గొడ్డొచ్చినవేళ — బిడ్డొచ్చినవేళ''—

అంటూ ఆడంగులు లేవనెత్తజూపిన వ్యాఖ్యల దుమారాన్ని—

గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తిగారు

"అల్పాయుష్యు జీవిని ఎవరూ ఆదుకోలేరు — కొత్తకోడలు కొత్తనీరు వంటిది'' అంటూ తమ కంచుకంఠ ధ్వనితో, జడివానలా, ఆ ధూళిని అణిచేసి అమూహ్య — కాపరానికి 'తిథి' నెలరోజుల తర్వాత నిర్ణయించారు' అంతలో మూతకపు రోజులయిపోయి—

ఆ ఇంటి ఆవరణంతా ఆవుపంచితంతో పవిత్రం చేయించారు సిద్ధాన్తిగారు స్వయంగా పర్యవేక్షిస్తూ.

అలా ఆలస్యంగా అత్తవారింట అడుగుపెట్టిన అమూహ్యకి ఆరోజు సమాగమం — గర్భాదాన సంభావన దినం!

పట్నంలో పెరిగినా, చదువుకున్నా 'ఆ' క్షణం అంటే అమూహ్యలో అర్థం తెలీని



లెక్క

"నువ్ బదులు తీసుకెళ్ళింది నాలుగు స్పూన్ల కాఫీపొడిగా? మూడు స్పూన్లే ఇస్తున్నావేం?'' అడిగింది రమ.

"ఆ మధ్య ఒకసారి నువ్ మా ఇంటికొచ్చినప్పుడు నీకో కప్పు కాఫీ ఇచ్చాగా?'' టక్కున అంది పిసినారి పద్మ.

— ఎం.రాధాకిషన్ (సికిందరాబాద్)

ప్రకంపనం సృష్టించింది.

ఎప్పటికప్పుడు ఈ విషయాలన్నీ తెలిసిన ఉమాహ్యా—

మామగారి ఔదార్యం పట్ల ఎనలేని గౌరవాన్ని పెంచుకుంది.

పుట్టింటి పేదరికాన్ని 'సారె'తోపాటు పంపించడం చేతులాడక తండ్రి అయోధ్యరామయ్య పెద్దకూతురు అశ్వని తోడిచ్చి పెద్దల్లుడితో సహా పంపించాడు.

ఆగ్నేయపురంలో పాసింజర్ రైలు దిగి సిద్ధాన్తిగారి ఇల్లు చేరేదాకా గ్రామ ప్రజలందరూ, పెళ్ళికూతురితోపాటు ఊరేగింపుగా వచ్చారు. పసుపుకుంకుమ పళ్ళేరాలు ఎదురు పట్టుకుని!

ఆ ఆదరణ, ఆప్యాయత, అన్నింటినీ మించి అక్కడి సంప్రదాయ వైభవం అమాహ్యాకి — పంజరంలోంచి పాలంగట్లమీదకొచ్చిన పాలపిట్ట ఆనందాన్ని కలిగించింది.

అంతలో పూజామందిరం తలుపులు తెరుచుకున్నాయి విచ్చుకుంటున్న విరజాజి మొగ్గలా!

అంతే!

వసుదేవుడికి రేపల్లె వెళ్ళేందుకు యమునానది తాను చీలి దారిచ్చినట్టు అక్కడికి చేరిన ఆడంగులు పూజామందిరానికి అటూ ఇటూ జరిగి వినయంగా తలలు వంచి నిలబడ్డారు.

అప్పటిదాకా గుసగుసల్తో సాగర తరంగ ఘోషలా వున్న అలజడి గాలి ఆగిపోయినప్పటి తటాకంలోని అలల్లా నిశ్శబ్దత్వం ఆవరించింది.

"మావగారొస్తున్నారు"

అమాహ్యా తన చిటికెనవేలి గోటితో అక్క అశ్విని అరచేతిలో గట్టిగా నొక్కింది. అది ఆమెలో చెలరేగుతున్న తడబాటు తప్పించుకునేందుకు.

కదలివస్తున్న రుద్రుడిలా — ఎర్రటి పట్టుపంచెలో ఆయన తెల్లటి శరీరం మరింత మెరిసిపోతోంది.

చేతిలో రాగి తీర్థపాత్ర, ఉద్ధరిణితో అతి మెల్లగా అడుగులేస్తూ వస్తున్నారు.

అమాహ్యాకి వెన్నులోంచి వణుకు మెడవరకూ పాకింది.

ఆయన అడుగు దూరంలోకి వచ్చేశారు.

అమాహ్యా అప్రయత్నంగానే చటుక్కున వంగి ఆయన కాళ్ళకి దణ్ణం పెట్టి కళ్ళకద్దుకుంది!

"తీర్థం తీసుకోమ్మా"

గాంభీర్యం చెడకుండా మంద్రస్థాయిలో మృదంగనాదంలా సంగమేశ్వర సిద్ధాన్తిగారి స్వరపేటిక నాదం వినిపించింది.

అమాహ్యాకి తన తొందరపాటు తెలిసొచ్చింది.

క్షమించమన్నట్టు కనురెప్పలు ఒక్కసారి కదిలించి ఆయనవంక చూసింది.

సూర్యకాంతిలో ఉషోదయాన మల్లెమొగ్గ కొసమీద మెరిసే మంచుముత్యంలా—

ప్రశాంతంగా ఆయన పెదాలు నవ్వుతున్నాయి.

అనూహ్య కొంగుచివరని లాగి, కుడిచెయ్యి దోసిలికిందపెట్టి, దానికింద ఎడమచెయ్యిపెట్టి తీర్థం తీసుకుంది కళ్ళకద్దుకుని.

పచ్చకర్పూరం కరిగించిన కొబ్బరినీళ్ళు!

కొత్త రుచి—

"కేశవుడేడి?!"

సిద్ధాన్తిగారి గొంతు మలయమారుతమంత లలితంగా వుంది!

ఆ ప్రశ్నడుగుతూనే ఆయన ఎడమచేత్తో రాగి తీర్థపాత్రని సోమేశ్వరీదేవికందించారు!

"స్నేహితులొస్తే పెరట్లో కబుర్లాడుతున్నాడు"

ఆవిడ మాటలు, ఆయనపట్ల భయాన్ని, మాట జవదాటని వినయాన్ని, గాలివీస్తే తలవంచే గడ్డిపూవులా తెలిపాయి! ఆవిడ పదాలు వేడిపాలలో కరిగే పంచదార పలుకుల్లా పూర్తిగా పలకదు.

"ఊఁ!"

సంగమేశ్వర సిద్ధాన్తిగారు వురిమారు!

అంతే అక్కడ నిశ్శబ్దం స్తంభించిపోయింది!

ఆయన కుడిచెయ్యి కొద్దిగా పైకిలేచింది! ఆ గుప్పిటలో అక్షింతలు.

అనూహ్య అర్థం చేసుకుని ఆయన పాదాలకు మోకరిల్లింది.

"వ్యస్తభ్నాద్ రోదసీ మిత్రో అద్భుతోంతర్వావ్యకృణోజ్జ్యోతిషాతమః
విచర్మణీవ ధిషణే అవర్తయద్ 'వైశ్వానరో విశ్వమధత్తవృష్ణ్యమ్—




## పాపం... భార్య!

సిర్మాన్ప్రలోని నానాయా చింయా గ్రామంలోని ఓ టైలర్ కొన్ని నెలలు ఎలాంటి సంపాదనా లేకపోవటంతో ఆ మధ్యన తన భార్యను ఇంకొకరికి మూడు వేలకు అమ్మాడట! విషయం తెలిసిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు! వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు కొన్నవాళ్ళ్ని, అమ్మినవాళ్ళ్ని అరెస్టు చేశారు. ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతోంది! పాపం... భార్య!

—జూపిటర్

ఇహైవస్తం మావియౌష్టం విశ్వమాయుర్ వ్యశ్నుతమ్
క్రీడంతౌ పుత్రైర్ నప్తృభిర్ మోదమానౌ స్వేగృహే''

లయబద్ధంగా, మృదంగనాదంలా, సజీవ జలధారలా వేదమంత్రాలు ఉచ్చరిస్తూ, అక్షితలు అనూహ్య తలమీద పూలరేకుల్తో శివార్చన చేసినంత సౌమ్యంగా జారవిడిచారు!

అనూహ్య పులకరించిపోయింది.

తొలకరి చినుకుల పడ్డ బీడులా!

అనూహ్య మనసు, విత్తిన వెంటనే వృక్షం అయినట్టు ఆనందంతో పరవశమైంది.

సంగమేశ్వర సిద్ధాన్తిగారు కురిసిన మేఘంలా, కదిలివెళ్తూ-

''ముహూర్తం మించకుండా కార్యాలన్నీ కానివ్వండి''

సోమేశ్వరీదేవికి చెప్పినట్టు ఆయన అన్నా — అది అక్కడున్నవారందరికీ శిలాశాసనం!

భుజాలమీదుగా కప్పుకున్న పట్టు ఉత్తరీయం సర్దుకుని ఆయన మళ్ళీ పూజామందిరంలో

కి వెళ్ళిపోయారు సూర్యముఖి పూవులా!

ఆయన అలా వెళ్ళడం తరువాయి, పడవ వెళ్ళిపోయిన వెంటనే అలలు కలిసిపోయినట్టు ఆడంగులు మళ్ళీ కలకలంతో గోచీలు, కుచ్చెళ్ళు ఎగదీసి తక్కిన పనుల్లోకి కదిలారు.

మరో గంటకి—

లోపలి వసారాలో ముందుగా మగవారివి, ఆపైన ఆడవారివి భోజనాలైనాయి. ఎంగిలి విస్తరాకులు ఎత్తేసి, పసుపునీళ్ళు చల్లి, బియ్యపు పిండితో ముగ్గులు వేసి అలంకరించారు.

అనూహ్య—

ఆ సమయంలో ఒక విషయాన్ని గమనించి ఖంగుతిన్నది.

తన భర్త, కొత్త పెళ్ళికొడుకు — కేశవచిత్త సిద్ధాన్తి ప్రతి పనిని తన అన్నగారైన శివచిత్తసిద్ధాన్తి అనుమతితోటే చేస్తున్నాడు!

అది లక్ష్మణ లక్షణంలే అనుకుంది!

భోజనాల తర్వాత బావగారు అటుగా పెరట్లోకి వెళ్తే, తానుకూడా అటే వెళ్తున్న కేశవచిత్తుడిని చూసి, అనూహ్య పెద్దక్క అశ్విని—

కొంగు తలమీదకి బావగార్ని చూసి సర్దుకుంటున్న అనూహ్యతో—

''అనూ నీకు సీతమ్మ వారంతటి సౌభాగ్యం లభిస్తుందే'' అంటూ మెల్లగా చీర కట్టు పైగా పుటికి పొంగి వస్తున్న సన్నటి మడతలో చూపుడువేల్తో పొడిచింది అల్లరిగా!

''అక్కా! లక్ష్మణులవారి సతీమణి ఊర్మిళాదేవే — సీతకాదు. నువ్వెప్పుడూ ఇంతే. పురాణాలన్నీ తకిందులుగా వుదహరిస్తావ్'' అనూహ్య గుసగుసగానే అక్కని ఎద్దేవా చేసింది.

''ఏదైనా సుఖమేనే — ఊర్మిళైతే వున్నంతసేపూ నిద్రే — కాదు సీతైతే అత్తపోరు లేకుండా ఊళ్ళుపట్టి తిరగొచ్చు''

అశ్విని తన వితండవాదంతో తన పొరపాటును సమర్థించుకోజూసింది. అమూహ్య తలూపి ఊరుకుంది అక్కతో వాదం పెంచడం అక్కడ మంచిదికాదని!

మరో అరగంటకి—

అక్కడి వాతావరణంలో గాంభీర్యం, సముద్రతీరంలో ఇసుకతిన్నెల మీద అలలు అల్లే నునుపుదనంలా ఆవరించింది. మామగారు తమలపాకు వేసుకుని మండువా చావడిలో వున్న టూగుటుయ్యాల్లో దిండు వేయించుకుని కుడిమోచెయ్యి ఆన్చి, ఆ అరచేతిని తలకి తాటించి, మెల్లిగా ఊగుతూ తనలో తాను అద్వైత రామాయణ కీర్తనలు మననం చేసుకుంటున్నారు. ఆయన తల వెనక్కి తిప్పితే వెనకాల పెరట్లో ఏం జరిగేదీ కనపడ్తుంది;

ఆ మండువాలో వున్న గోడ గడియారం పదకొండు గంటలు కొట్టింది. అమూహ్య అప్పుడు అరవిచ్చిన సంపంగిలా వుంది.

అమూహ్యకి అరచేతుల్లో చిరుచెమటలు పట్టాయి.


అత్తగారు సోమేశ్వరీదేవి, ఆడబడుచు మంగళ, అక్క అశ్విని మరో ఇద్దరు ముత్తయిదువులు—

అమూహ్యని — ఆ గదిదాకా నడిపించుకెళ్ళారు!

నక్షత్రాలు వెన్నెలదారిలో జాబిల్లికి చూపిస్తున్నట్టుంది.

తెల్లటి చీర, తెల్లటి జాకెట్టు, చేతిలో వెండి పళ్ళెం, తెల్లటి వెండిగ్లాసులో తెల్లటి పాలు — మీగడ బొమ్మలా వుంది.

పారాణి కాళ్ళు సంకెళ్ళు పడ్డట్టు — కదలికలు మర్చిపోయినట్టు, గడప దాటేందుకు తడబడ్డాయి!



అనూహ్యని—

అశ్విని మెల్లిగా పువ్వు కోసుకువేందుకు ఆకుని తోసినంత సున్నితంగా ముందుకు కదిపి—

తలుపు గడి వేసింది!

ఆ బిగింపు — కాలవు కళ్ళెం తగిలింపవుతుందని — ముందుకే తప్ప అడుగు వెనక్కి రాలేని, నదీ సంగమం చెందే సెలయేటి తత్వానికది సంకేతమని — తెలిస్తే

అనూహ్య—

అడుగు ఆగేదో — ఆనందంతో అదిరేదో?!?

అగరొత్తుల పరిమళం పొగ, చలికాలపు ఉదయంలో పొగమంచులా ఆవరించాయి!

విశాలమైన గది మధ్యలో పందిరి మంచం—

నది మధ్యలో వుండే "లంక"లా అనిపించింది!

తెల్లటి ట్యూబ్‌లైట్ వెలుగులో, మల్లెపూల దొంతరల్తో మబ్బు పొరలు, తెరలుగా, తలదిండ్లుగా, ఉన్నట్టున్న పరుపులు దిళ్ళు — అనూహ్య — అయోమయంలో స్థాణువైంది!!!

భయంతో బిగుసుపోయి, కనురెప్పలు, వర్షాకాలంలో బిర్రబిగిసే తలుపు రెక్కల్లా సగానికే తెర్చుకున్నాయి!

ఈతరాని, ఈత చెట్టు దుంగ సముద్రంలో తేల్తూ, మధ్యలో వున్న ఆ "లంక"ను చేరుకోవటం — చేతులే రెక్కలుగా ఆకాశం అందుకునే ప్రయత్నం చేస్తున్నట్టుంది!

ఆ అరమోడ్పు చూపుల్తో అక్కడి వెన్నెల వైశాల్యాన్ని కొలిచింది!

ఆ గదికి అవతల పెరట్లోకి వెళ్ళేందుకు మరో తలుపు మూసేవుంది!

అలలు తడిపి తుడిచిన తీరంమీది ఆల్చిప్పలా ఆ గదిలో ఆ వెన్నెల మంచం తప్ప మరేమీ కన్పించలేదు అనూహ్యకి!

పందిరి కోడు అడ్డంగా మంచానికి అవతల, తలుపు పక్కగావున్న కిటికీ రెక్కలు మూస్తూ నిలబడ్డ ఆయన!!!

అనూహ్య—

అడుగుల్ని — అంగుళాలు అగాధాలు దాటుతున్నట్టు కదిపే ప్రయత్నం చేస్తోంది.

గుండె, భయంతో, చేస్తున్న లయవిన్యాసం అనూహ్య చెవులకి, శివతాండవంతో మృదంగ నాదంలా సోకింది!

చేతులు, తన అధీనం తప్పి వేళ్ళు వణికాయి!

చేతిలోవున్న వెండిగ్లాసు ఒరగబోయింది—

అనూహ్య — అనాలోచితంగా రెండు చేతుల్తో పాలగ్లాసు పట్టుకుంది!

అంతే—!



అప్పటిదాకా ఆ గ్లాసు కాధారంగా నిల్చిన వెండి పళ్ళెం .ధణికిత ధోం తక్రిట తక్రిట ధణకిణ ధక్రిట ధోం —

అంటూ ఆంధ్ర నాట్యం చేసింది నాపరాళ్ళ మీద!

ఆ పళ్ళెం చేస్తున్న లయ — అమూహ్యాలో చెలరేగిన అయోమయ స్థితికి

బాహ్యరూపంలావుంది!

ఆ చప్పుడుకి కిటికీ రెక్క వేస్తున్న "ఆయన"—

"ఏంటది"

[illegible] ము తిరిగారు!!!

అనూహ్య?!!

మూత మూయటం మర్చిపోయిన అత్తరు బుడ్డిలా అ ప్రతిభురాలైంది!

ఎదురుగా — బావగారు — శివచిత్త సిద్ధాన్తిగారు!!!

అనూహ్య — ఆకులన్నీ దూసిన గన్నేరు కొమ్మలా అయిపోయింది!

పెదాలు తడారిపోయినై! ఎండకు బీటలువారిన శిలల్లా విచ్చుకున్నాయి! మాటలు ఎడారి బావుల్లో నీళ్ళలా, గుండె గోతుల్లో కూరుకుపోయినై!

అనూహ్య — కాటుక కళ్ళు!

వెలుగారిపోయిన వొత్తులున్న ప్రమిదల్లా బోసిపోయినై!

అలా ఓ రెండు నిముషాలసేపు — కాలం — తనంతట తాను చైతన్యమై కదిలి కరిగిం తర్వాత—

పందిరి మంచం తలకట్టు దగ్గరికొచ్చి నిలబడ్డ బావగారివి—

చుబుకం అంచుగుండెలకు తగుల్తున్నదన్నంతగా తలవంచి కనురెప్పలు, దాదాపు పూర్తిగా మూసినంత జేసి—

అతికష్టంమీద — పదాలు, పెదాలు దాటించింది

"నే... నేను.. పొరపాటుగా ఈ గదిలోకి వచ్చానా?!"—

అనూహ్యలో ఇంగితం ఇగిరిపోయింది.

ఆమె జ్ఞానేంద్రియాలకి తెల్సు — తనంత తానుగా ఆ గదిలోకి రాలేదని!

అనూహ్య పలుకులు, తమలపాకుతో పాలు, బొట్టుబొట్టుగా విడిచినంత సౌమ్యంగా వున్నాయి!

శివచిత్త సిద్ధాన్తి

తెల్లటి ధోవతి, సిల్కు లాల్చీ ముఖాన కుంకుమ గీతలో— కురిసిన మేఘంలా వున్నాడు!

అనూహ్య అమాయకపు ప్రశ్నకి — బలపంతో రాతి పలకమీద రాస్తున్నట్టు

"నువ్వా పొరపాటుగా రాలేదు — నేనూ తప్పుగా ఇక్కడ మంచోలేదు" — అన్నాడు!

శివచిత్తుడి సమాధానం — అనూహ్యని అగాధంలోకి అణచివేసినట్టయింది!

అతి తేలికైన పొగమబ్బుని ఆకాశమంత అరచేత్తో మూసి నలిపేసినట్టు ఆమె, వుక్కిరి బిక్కిరిగా, వూపిరందనట్టు ఇరకాటపడింది!

"అంటే"???!

అనూహ్య — చేతిలో వెండి పాలగ్లాసుని మరింత గట్టిగా పట్టుకుంటూ అడిగింది!

అందులో గోరువెచ్చటి పాలు, ఆమెకి మరుగుతున్న మంటని, ముట్టుకున్నట్టుంది!

"కుహస్విద్దోషా కుహవస్తోరశ్వినా కుహాభిపిత్వం కరతః కుహోషతుః కో వాంశయుత్రా విధవేవదేవరం మర్యం నయోషా కృణుతే సధస్థ ఆ— శివచిత్త సిద్ధాన్తి నోటి వెంట ఆ పదాలు, పది జలపాతాలు ఒక్కసారిగా వురికి దూకినట్టు వెలువడ్డాయి!

అతన్ది ఆయన తండ్రిగారి కంటే మంద్రస్థాయిలో వుండే గంభీర స్వరం!

బలమైన చేత్తో మోదితో మృదంగం చేసే భేరి అది!

అనూహ్యకి ఒక్క అక్షరం కూడా అర్థంగాలేదు—

శివచిత్తుడికేసి ఒకే ఒక్కసారి కళ్ళెత్తి చూసి తల వంచి "ఆ పవిత్ర పదాలకు అర్థం తెల్సుకునే ప్రయత్నం చేయగల అక్షరజ్ఞానం నాకు లేదు — పండితులు మీరే తెలియచెప్పాలి"—

అనూహ్య పలికిన తీరు ఆమె వినయానికి అద్దం అందించింది!

"కాగితానికి, కలాలు తనమీద చెక్కే అక్షరాలు అర్థమవనక్కర్లేదు— అంతకంటే తెలియనక్కర్లేదనుకుంటా"—

శివచిత్త సిద్ధాన్తి గొంతులోని గాంభీర్యంలో కొంత కాఠిన్యం అన్నంలో రాళ్ళ పలుకులా ధ్వనించింది!

ఆ కాఠిన్యానికే అనూహ్య — లోలోన వణికిపోయింది!

ఇలాంటి వింత విపత్కర స్థితిలో ఏ కన్యా ఎప్పుడూ ఇరుక్కుని వుండదు—

ఇదేంటి?!

కన్నె చెరనుంచే కల్యాణ గడిద్వారా కమనీయ కలం రాజ్యంలోకి కదిలి రాబోతున్న ఈక్షణాన — బావగారు, ఇలా తన కోసం కేటాయించిన గదిలో — అర్థంగానిదేదో అంటున్నారు!

మనసు పడ్తున్న మధనే పైకి పల్కింది అనూహ్య!

"నేను కాగితం లాంటి దాన్నా?!"—



## పేకాట

నళినితో ఆశ్చర్యంగా అంది స్నేహితురాలు సరళ —

"మీవారు పేకాటలో ఎంత డబ్బు పోగొట్టుకున్నా నువ్వేమీ అనవా? అబ్బ! ఎంత సహనమే నీకు?!"

"సహనమా పాడా? ఆయన పేకాట నాతో తప్ప వేరెవరితోనూ ఆడరు" నవ్వుతూ అసలు విషయం చెప్పింది నళిని.

— ఎం.రాధాకిషన్ (సికిందరాబాద్)

''ప్రశ్నలు అమాయకత్వాన్ని కాదు అహంకారాన్ని సూచిస్తాయి''—

అది హెచ్చరిక!

అనూహ్య తనలో తరంగాల్లా తన్నుకొస్తున్న సందేహాలకి సమాధికట్టి

''నా వుద్దేశ్యం...''

''కాలయాపన, కల్యాణ కాలహరణ హేతువు — చెప్పింది చేయటం నేర్చుకో — కుటుంబానికి క్షేమం''—

''బావగారు నామీద కోపంగా వున్నారు — నా మెళ్ళో తాళికట్టిన క్షణాన అక్కయ్యగారు...''

అనూహ్య — తన పాత్రప్రభావంపట్ల పశ్చాత్తాపంగా అంటున్న ఆ మాటల్ని ''గతం గతః! అశుభ జ్ఞాపకాల్ని తవ్వి శాంభరీదేవికి అపచారం చేయకు'' శివచిత్తుడు మంచంమీద కూర్చుంటూ, అనూహ్యని కూర్చోమని సైగచేశాడు!

అప్పటికి అనూహ్యలో జఢత్వం కరిగింది!

ఆమె — మనసు — అసహజమైందేదో జరుగుతోందని గమనిస్తోంది!

''శాంభరీ దేవికా?!''—

ఆ పదం కొత్తగా విన్న అపరిచితత్వాన్ని పలికించింది. అనూహ్య!

''మేం శాంభరీ వుపాసకులం! తరతరాలుగా శాంభరీ విద్యా అధ్యయనం మా వంశాచారం. ఆ ఆచార నియమాల్లో ఇదొకటి''—

ఆగాడు శివచిత్తుడు!

అతన్లో ఏ భావమూ లేదు! ఉలిశిలని కొట్టినట్టు ఉలక్కుండా వున్నాడు!

''ఏ నియమం?''

పెదవి దాటిన ప్రశ్నకి జంకంగా పై పంటితో అసలే కమలాపండు తొనలా వున్న పెదవిని కొరుక్కుంది అనూహ్య!

''శబరితత్వ నిబంధవ! నువ్వు ఈ ఇంటికి వచ్చిన గంధర్వివి — అదే వృష్ణ్యప్రతిఘ్నీధిశివాప

శుభ్యః సుయమా సువర్చాః

ప్రజావతీ వీరసూర్ దౌ వృకామాస్యోనే మమగ్నింగార్హపత్యం సపర్య''—

మంత్రోచ్చారణలా సాగుతున్న శివచిత్తుడి వాగ్ధాటి, ఒక లిప్తకాలం ఆగింది!

అందుక్కారణం అనూహ్య — తెల్లటి ముఖం వెలిసిపోయిన ఆకాశంలా ఆశ్చర్యంగా కళ్ళు విప్పార్చటమే!

ఆమెనలా ఒక్కక్షణం చూసి శివచిత్తుడు—

''శబరితత్వ ఆచారంలో అంతర్లీన దేవరన్యాయాన్ని నీకు విపులీకరిస్తాను. అయినవాడికి ఆరగింపుకుని విదించే పాకాన్ని, పక్వం తెల్పిన సథముడు రుచి చూసి — ఆపైనే...''

''ధర్మ''—

అనూహ్య చేతిలో వెండి పాలగ్లాసు కిందపడి, పాలన్నీ అక్కడ చిందాయి!

"అంటే మీరు — నన్ను—"

అనూహ్య ఆపైన మాట్లాడలేకపోయింది.

ఆమె గొంతు అసహ్యంతో, అవమానంతో, జుగుప్సతో నిండిపోయింది.

"పాలు ఒలికిపోయినయ్యా?!"

శివచిత్తుడు వేసిన ప్రశ్న ఏదో సంకేతంలా అనిపించింది.

"చెయ్యి జారింది"—

అతన్ని 'అండీ' అని సంబోధించాలన్న ఆలోచనని అణిచేసింది అనూహ్య!

"అందులో అసహజం ఏమీ లేదు — ఆచారం పూర్వీకులు నిర్దేశించిన శాసనం పాటించటం మన కర్తవ్యం—"

"బావగారూ నన్ను క్షమించండి"—


అనూహ్య—

రెండు చేతులూ కళ్ళి ముఖాన్ని దాచుకుని, కూర్చుండిపోతూ మంచం కాలుని ఆసరా చేసుకుంది.

కళ్ళు మూసుకున్న — అనూహ్యకి తన చుట్టూ వున్న దృశ్యం సుడిగుండంలా విపరీతమైన వేగంతో గిరగిరా తిరుగుతున్నట్టుంది!

అనూహ్య — అపరిమితమైన సంక్షోభానికి గురవుతున్న గుర్తుగా ఆమెను తడిపేస్తున్న స్వేదం, వూట బావినీరులా వుబుకుతోంది!

ఆమె కొద్దిగా తేరుకోటానికి కొంత సమయం పట్టింది.




## ప్రముఖ శాస్త్రవేత్త

చాలామంది ప్రముఖ శాస్త్రవేత్తలకు ఏదో ఒక హాబీ ఉంటుంది. వారు రిలాక్స్ కావడానికి అదొక మంచి ఔషధం. సాధారణంగా 90 శాతం ప్రముఖ శాస్త్రవేత్తలకు సంగీతం, సాహిత్యం, చిత్రకళల మీద ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ఏ ప్రముఖ శాస్త్రవేత్త జీవితాన్ని పరిశీలించినా ఈ విషయం నిజమని తేల్తుంది! అంటే ఇలాంటి హాబీలేని వారు ప్రముఖ శాస్త్రవేత్తలు కాలేరంటారా? కొంతవరకూ నిజమే.

—జూపిటర్

శివచిత్తుడు చాలా సాదాగా_

"ఈ నిబంధన, నియమం, నా నిర్ణయమైతే, నిన్ను క్షమించగలననే నమ్మకం కలిగించగల్ను — కానీ—"

"కానీ—"

అర్ధోక్తిగా ఆగిపోయిన శివచిత్తుడి వంక కళ్యాత్రి చూసింది.

చూపులా అవి? కావు.

ప్రశ్నల కాపులు!

కన్యగా నన్ను కబళించాలన్న కోరికగాదా?

ఆచారం పేరున సంకెళ్ళు వేయాలన్న కుత్సితం కాదా?

ఆయనేరి? వన్నాదుకోరా?

అర్ధరాత్రి కావస్తున్నా ఎక్కడున్నారు?

ఈ మనసు, శరీరం ఆయన కోసం కాదా?

అంపశయ్యలా వున్న అనూహ్యా కళ్ళలోకి చూస్తూ శివచిత్తుడు—

"కానీ — ఈ నిబంధన పూర్తయితేనే కేశవుడికి ఈ ప్రాంగణ ప్రవేశార్హత"—

"వద్దు — నా పట్ల అంత కఠినంగా వుండకండి — మీరు సర్వజ్ఞులు వేదపండితులు నా వల్ల ఏదైనా పొరపాటు జరిగితే క్షమించండి కానీ — ఈ నిబంధన"—

అనూహ్యా — ఏడుస్తూ మెల్లగా అంటోంది!

ఆమెలో రోషం — అసహాయత

పేదరికం నేర్పే చేతకానితనం — కన్నీళ్ళులా కరిగాయి.

గొంతు నొక్కుకుని మాట్లాడింది — అవతల ఎవరన్నా వింటారేమోనన్న శంకతో!

"గంధర్వీ"—

శివచిత్తుడు, వారిస్తున్నట్టుగా మంద్రంగా అన్నాడు.

"నేను కోరితే అది అక్రమం — అమానుషం — శాసనం నిర్దేశిస్తే అది శిరోధార్యం — అనివార్యం — అర్థం చేసుకో — బలవంతం లేదు — నీకు ఈ గదిలోకి రావటానికే ముహూర్తం నిర్ణయించారు కాని — నీ మనసుకి కాదు"—

"మీరు దైవ సమానులు బావగారు! ఈ అల్పురాలికి మీతో వాదన చేసే వాక్పటిమ లేదు కాని ఈ ఆచారం తెలీని నా మనసు ఈ శరీరాన్ని ఆజ్ఞాపించి అదుపు చెయ్యలేకపోతోంది నన్ను మీ కాలి చెప్పుగా భావించి తన్ని వదిలేయండి"—

అనూహ్యా గడగడా ఆడిగింది!

ఆమెని, వులిపిరి దారాల్లా కనపడ్తున్న బలమైన శాసనాలు వురితాళ్ళలా అల్లుకుంటున్నాయని తెల్సు!

పూర్తిగా ఓడిపోయి — తల నేల మీదికి వాల్చేసింది. అక్కడ పళ్లెంలోకి పారుతున్న 'పాలు' ఆమె నుదిటి తిలకాన్ని 'తడి' చేశాయి!

మంచం కిర్రుమంది — లీతువులా!

వూపిరి బిగబట్టి ఆలకిస్తోంది అమాహ్యా!!!

శివచిత్తుడు మంచం దిగాడు!

అమాహ్యా గుండెల్లో రాయి పడింది!

మంచం చుట్టూ తిరిగి అమాహ్యా దగ్గరికి వచ్చాడు!

అమాహ్యాకి తన గుండె చేస్తున్న లయ, తన చెవులకి అగ్నిపర్వతాలు బద్దలవుతున్న ధ్వనిని కల్గించి, ఏ శబ్దమూ వినపడని చెవుల్లోంచి, వేడి నిట్టూర్పుల మెడిగాలులు సృష్టించాయి!

పాము నోటి తడి తగుల్తున్నా ఎగరలేని కప్పలా — అమాహ్యా.

ఏ లిప్తలో — ఆ చెయ్యి తనను తగుల్తుందోనని

ఆరిపోవటానికి రెపరెపలాడే గుడ్డిదీపంలా గుబగుబలాడింది!!

"నేను వెళ్తున్నాను గంధర్వి! కానీ ఒక్కమాట — ఈ అగ్రజాడి స్పర్శ తగిలిందన్న రుజువు తర్వాతే నీకు పతిసమాగమం"


శివచిత్తుడు ఒక్కొక్క మాటను, కొలిమిలో కాల్చిన ఖమ్ముపైన సమ్మెట పోటులా అని వెళ్ళిపోయాడు.

తల మీద విరిగిపడ్తుందనుకున్న కొండచెరియ, తృటికాలంలో ధూళిమేఘంలా చెదిరిపోయినందుకు—

అమాహ్యా — ఆ దేవుడికి మొక్కుకుంది!

అయాచితంగా మంగళసూత్రాన్ని కళ్ళకద్దుకుంది!

అలసట ఆమె కళ్ళని శ్రావణమేఘంలా కమ్మింది!



అలానే మంచం కాలుని అవరా చేసుకుని తలవాల్చి అలవోకగా కళ్ళు మూసుకుంది!

తుఫానులో సముద్రం ఈది తీరం చేరినవాడు సొమ్మసిల్లినట్టు అమాహ్యా – సొలిపోయింది.

ఆమె చుట్టూ, పల్లంలోకి పారుతున్న పాలు—

ఆ రాత్రి కరిగిపోతున్న తీరుకి గుర్తుగా—

ఆ పాలలో తడుస్తున్న కుచ్చిళ్ళు అమాహ్యాకి ఏ మాత్రం స్పృహని కలిగించలేదు!

అలా రాలిపోయిన పూవులా—

ఎంతసేపు సొలిపోయిందో తెలీదు!

ఎవరిదో మృదువైన చెయ్యి ఎడం భుజంమీద పడేసరికి మెలకువొచ్చింది!

గబుక్కున వులికిపడి తలెత్తింది!

కేశవచిత్తసిద్ధావి!

అంతే!

ఒక్కసారిగా జిగురులా అతని కాళ్ళని చుట్టేసింది!

అప్పటిదాకా వుగ్గబట్టుకున్న ఉద్వేగం వుప్పెనలా వులికింది!

"ఏమండి ఎక్కడికెళ్ళారండి? ఎప్పుడూ వెళ్ళకండి, నన్ను మీతోనే వుండనివ్వండి"—

కేశవచిత్తుడ్ని దారపుండ చిక్కులా చుట్టుకున్న అమాహ్యని మెల్లిగాపట్టి లేవనెత్తి దగ్గరికి తీసుకున్నాడు!

ఆ గుండెల మీద తలవాల్చి ఎక్కెక్కి ఏడ్చింది అమాహ్యా!

ఆ వర్షం పడితే కాని మేఘం తేలికపడదు.

కేశవచిత్తుడు అమాహ్యా తలమీద మెత్తగా నిమిరాడు!

ఆ ఆప్యాయత చాలు అమాహ్యాకి!

అతన్ని ఆకులో హరితంలా అతుక్కుపోయింది!

అమాహ్యాకి అయిదు నిమిషాలు పట్టింది, తనని తాను సంబాళించుకునేసరికి!

కేశవచిత్తుడు, అమాహ్యని, గాజుపళ్ళెంలో గాజుపూలు పెట్టి పట్టుకెళ్ళినట్టు—

పాలు ఎండి గడ్డకట్టిన ఆ ప్రదేశం నుంచి అవతలికి తీసుకెళ్ళి – మంచం అటువైపు అంచున కూర్చోబెట్టుకున్నాడు.

ఆ అడుగుల్లో అమాహ్యాకి తగులుతున్న అతని శరీరం కల్గించిన నులి వెచ్చదనం, ఆమెకి జీవం పోసింది!

వెలిగిన కళ్ళతో తలుపులోకి జూసింది!

తెలతెలవారుతోంది—

మాటలురాని పాపాయి బోసినవ్వులా!

"తెల్లవారిపోతోందే?"

అనూహ్య గొంతులో అమృతప్రాయ మైందేదో పెదవి కందీ జారిపోతున్నదన్న దిగులు ధ్వనించింది!

కేశవచిత్తుడు, ఆమెనలాగే పొదివి పట్టుకున్నాడు.

“ఏమండీ తెల్లవారిపోతోంది—”

తలుపు బైటకేసి చూపించింది. ఆమె పలికిన ఆశ్చర్యార్థకంలో — ఇంతసేపు ఎక్కడికెళ్ళారు అన్న సంశయం అయ్యో — మళ్ళీ పన్నెండు గంటల పగలు గడవాలే అన్న బాధ విన్పించాయి!

“అనూహ్యా—”

కేశవచిత్తుడి గొంతు, ఇసకలో వానచినుకులు ఇంకినంత సౌమ్యంగా పలికింది.

ఆ మార్దవానికి, ఎండ తగిలిన హిమబిందువులా కరిగింది అనూహ్య! అప్పటిదాకా ఆపుకున్న ఆవేదన మాటల రూపం — ఎత్తింది.

“ఎందుకండీ నన్ను విడిచివెళ్ళారు. ఇంకెప్పుడూ — కాదు ఇప్పుడు కూడా నన్ను విడిచివెళ్ళకండీ—”

మరింతగా హత్తుకుంది అనూహ్య, కేశవచిత్తుడ్ని!

అనూహ్యని, అతని మాట ఆపకపోతే ఇంకా ఎన్నో చెప్పేదే కాని—

“అనూహ్యా — అగ్రజి స్పర్శ జరిగిందా?!”

కేశవచిత్తుడి ప్రశ్న, అనూహ్య నెత్తిన శతకోటి శతఘ్నులు పేల్చింది!

మల్లెమొగ్గ ఘుఖావ బావలతో మందువిప్పు కణికలు కుమ్మరించినట్టైంది! వాలిక కదుపులోపలికి పీక్కుపోయినట్లు అనిపించింది!

మాట శిలైపోయింది!

అనూహ్య, కేశవచిత్తుడ్ని — వింత జీవిని చూసినట్టు చూసింది!

ఆమెకు, తనని చుట్టిన అతని చేతులు కొండచిలువల్లా బరువుగా అనిపించాయి!



పెళ్ళి


“నన్ను గుర్తుపట్టారా ప్రొఫెసర్? ఇరవై సంవత్సరాల క్రితం మీరు నన్ను పెళ్ళి చేసుకొమ్మని అడిగారు!” అడిగింది వసుంధర.

“అలాగా! మరి పెళ్ళి చేసుకొన్నావా?” నింపాదిగా అన్నాడా మతిమరుపు ప్రొఫెసర్.

—జోకర్ (హైదరాబాద్)

అంటే?!
ఈయనకి తెల్సి — జరిగిందా?
ఇది సంస్కారమా — సంసారమా?
"అమూహ్యా అగ్రగజ స్పర్శ జరిగిందా?!"
ఈసారి కేశవచిత్తుడి ధ్వని కొద్దిగా అసహనాన్ని పులుముకుంది.
"....."
లేదు అన్నట్టు పూర్ణబింబాల్లాంటి తన నీలిపాపల్ని తిప్పి చెప్పింది!
అంతే!!!
కాపుకెదిగిన చెరుకు తోటలోకి రాతిరథం దొర్లితే వెన్ను విరిగిన చెరుకు కొమ్మలా — కేశవచిత్తుడు తోసిన తోపుకి వెనక్కి విరుచుకుపడింది అమూహ్యా!!
"విశ్వష్టశాలా — నా నియమాన్ని నీటిపాల్జేసావు గదే"—
కేశవచిత్తుడు వెంటనే మంచం దిగి తలుపు దగ్గరికి వెళ్తూ కఠోరంగా అన్న ఆ మాటలు అమూహ్యకి—
దాహమేసిందని, దోసిలిలోకి తీసుకున్న నది నీళ్ళు, క్షారమై, చేతులు దహించినట్టు—
కొలిమిలో కాల్చిన ఇనప సూదులు కంఠంలో గుచ్చినట్టు విలవిల్లాడిపోయింది!
భర్త గుండెల్లో తలదాచుకుందామని ఒదిగిన అమూహ్యకి అక్కడ చింతతీర్చే తలపు సంగతి దేవుడెరుగు — చితిపేర్చినట్టైంది!
కేశవచిత్తుడు,
గొలుసులోంచి తెగిపడిన ముత్యంలా తలుపు దాటి వెళ్ళబోయాడు!

మంచం మీది నుంచి — అమూహ్యా ఒక్క దూకు దూకింది, ఉల్కలా!
కేశవచిత్తుడి రెండు కాళ్ళు చుట్టేసింది, వరద నీళ్ళలో కొట్టుకొచ్చిన గడ్డివలలా,
"నన్ను క్షమించండి — నాకే ఆచారాలు తెలీవు! పట్నంలో పెరిగినదాన్ని నన్ను పరీక్షించటానికల చేసారనుకున్నాను— మీకింతస్తాపం కలిగిస్తాననుకోలేదు"—
అమూహ్యా కన్నీళ్ళతో కేశవచిత్తుడి పాదాల్ని కడిగేసింది!
కేశవచిత్తుడు కరగలేదు! కదలబోయాడు.
"నన్ను క్షమిస్తేగానీ మిమ్మల్ని వదల్ను"
"క్షమించటానికి నేనెవర్ని? శాంభరీ ఉపాసన నియమం వుల్లంఘించ ప్రయత్నించకుండా వుంటానని ప్రమాణం చేస్తేనే, నేను నీ ముఖం చూసేది"—
కేశవచిత్తుడు మరో మాటకి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా గడపదాటి వెళ్ళిపోయాడు!
ఆ విసురుకి తట్టుకోలేని అమూహ్యా ఆ గడప చేరుకుని తెల్లబోయింది!
"స్నానానికి వెన్నీళ్ళు తోడించమంటావా అన్నయ్యా"



ఆడబొందుచు మంగళ, పెరట్లోకి విసవిసా నడిచిపోతున్న కేశవచిత్తుడ్ని అడుగుతూ నిలబడింది!

ఆమె నిలబడ్డ తీరుచూస్తే, ఆమె అక్కడ చాలాసేపట్నుంచి వుందని అనిపిస్తుంది!

మంగళ గొంతు విని తలెత్తి చూళ్ళేకపోయింది అమూహ్య!

తమ గడప దగ్గర కూలబడి వుంది—

ఆయన విసవిసా వడిచి వెళ్ళిపోవటం—
గమనించిన ఎవరైనా చెప్పగ్గలు—
ఆ రాత్రి మామూలుగా తెల్లవారలేదని—!!!
అనూహ్య తమన్న చోటినుంచి కళ్ళెత్తి దృష్టి సారించింది!
మంగళ కాళ్ళు వెనగ్గా వెళ్ళిన చూపు దూరంగా గుంజకి కట్టేసిన తెల్లటి 'లేగదూడ' దగ్గరాగింది!
విశాలమైన పెరట్లో పది ఆవులు, రెండు గేదెలున్నాయి!
అక్కడున్న బావినుంచీ పశువుల కొట్టం వరకు వున్న దణ్ణాంపైన అప్పటికే తడిసిన పట్టుచీరెలు ఆరేస్తున్నారు!
ఆ పెరట్లో వున్న తులసికోట ముందు పూజ పూర్తయిన గుర్తుగా పసుపు కుంకుమలపైన అక్షింతలు, తులసిమొక్క పైన పూలతోపాటు ధారాళంగా పొగలు చిమ్ముతున్న అగరొత్తులు!
తులసికోటకి వున్న గూటిలో మినుకుమినుకుమంటున్న మూడె దీపం—
అనూహ్యకి — ఏదో తెలివి గొప్ప సామ్యాన్ని సూచించాయి!
ఆ పవిత్రతకి — అక్కడ వెలుగుతున్న దీపం — ప్రతీకలా లేదు—
అగ్నిదహిస్తే కాని, అక్కడేదీ వెలుగు విస్తరించదని — చెప్పినట్టు అన్పించింది అనూహ్యకి!
''వొదినా వేడినీళ్ళు తీసుకురావా?''
మంగళ మాటలు వ్యంగ్యాన్ని, పూవుకి రేకులున్నంత సహజంగా పూసుకున్నాయి!
''ముఖం కడుక్కుని''—
అనూహ్య ఆగిపోయింది. ఆడబడుచు పెదాల వంకర నవ్వుచూసి!
''వేడివేడిగా స్నానం చేస్తే వలిగి వ్యాధిన కుసుమాలకి — వొంటినొప్పులు తగ్గుతాయి''
మంగళకింకా పెళ్ళికాలేదు—
కాని ఆ పిల్ల నోటివెంట అలాంటి మాటలు
ఆడబడుచంటే అర్ధమొగుడు — అన్న పురాతన సూక్తికి జీవం పోస్తున్నాయి.
''.....''
అనూహ్య మవునంగా తనని తాను సంబాళించుకుని లేచి నిలబడింది.
అంతలో మంగళ తలుపు దగ్గరికొచ్చి చెయ్యి అందిచ్చింది!
ఆమె కళ్ళు అనూహ్య భుజాలు దాటి గదిలో మంచం మట్టూ, అక్కడ నేలికి ఎండి గడ్డకట్టిన పాలని, అణువణువూ పరిశీలించాయి!
''అన్నయ్య చాలా మొరటు కదొదినా''—

మంగళ, అక్కడ మంచంపై ఒక పక్కగా నలిగిన పరుపుని, దుప్పటిని కళ్ళతో చూపిస్తూ అడిగింది!

అమాహ్యాలో వాళ్ళమ్మ మేల్కొంది!

అంతే!

తనలో రగుల్తున్న అవమానాగ్నిని అదిమేసి, బుగ్గల్లోకి లేని సిగ్గుని కుప్పించి—

రాత్రి జరిగిన రతికేళి గుర్తొస్తే, రంగు మారిపోయే పడుచు అందంలా తలొంచుకుని,

"ఫీ పోవమ్మా"—

అన్న భావం కప్పించేలా తల కదిలించి, ముందుకు కదిలింది అమాహ్యా!

"గదుసుదే మా కొత్త వదినె"—

వెనకగా వస్తున్న మంగళ ఆ గదికి 'గడి' వేసింది!

చెదిరిన కుంకుమ తిలకం—

నిద్రలేమివల్ల — ఉదయకిరణాలు జీరాడుతున్న తూర్పు ఆకాశంలాంటి కళ్ళు—

నలిగిన తెల్లచీరె — జడలో తురిమిలీసిన మల్లెలా!

అలా పెరట్లోంచి ఇంటి వెనక వసారాలోకి నడిచివస్తున్న అమాహ్యాని, ఎదురొచ్చి, అక్కడ అశ్విని అందుకుంది!

అక్క అప్పటికే తలార స్నానంచేసి, పోచంపల్లి పట్టుచీర కట్టుకుని, చేతిలో పొగలు పొగలు చిమ్ముతున్న కాఫీగ్లాసుతో కళ్ళతో చిలిపిగా నవ్వుతూ ఎదురొచ్చింది!!!

"అమా"—

అశ్విని గొంతులో ఆప్యాయత, అనురాగం, సన్నజాజి, పరిమళం కల్పినంత సౌమ్యంగా పలికాయి!

ఆమె కట్టిన పట్టుచీరె అమాహ్యా అత్తవారు పెట్టిందే!

అశ్విని గుండె లోతుల్లో ఎక్కడో అమాహ్యాకి అత్తవారింట్లో లభిస్తున్న ఐశ్వర్యాలకి,




## ఫీజుగా బంగారం

స్కూలు ఫీజులు తెగ పెరిగిపోతున్నాయని వ్యగ్ర అవుతున్నవారు ఈ వార్తను చదివి కాస్త ఊపిరి పీల్చుకోవడం ఖాయం! ప్రముఖ మొగలు సామ్రాజ్యాధిపతి అయిన అక్బర్ తన కుమారులకు చదువు చెప్పిన పర్షియన్ కవి అబ్దుల్ వయిజీకు ఎంత ఫీజు ఇచ్చేవాడో తెలుసా? ఏడాదికి తన కుమారుల బరువంత బంగారం ఇచ్చేవాడట! చూశారా... ఎంత కాస్ట్లీ ఎడ్యుకేషనో?!

— జూపిటర్.

అనూయ పరిషైరులో కలువులా మొలిచినా, సహజంగా అక్కగా కనిపించే ఆప్యాయత దాన్ని బైటకి రానివ్వలేదు.

తమ పుట్టింట్లో కేవలం పగటి కలలుగానే మిగిలిపోయే పట్టుచీరెలు, నగలు, పిండివంటలు, ఆ ఇంట్లో చెట్టుకొమ్మకి ఆకులున్నంత సహజంగా వుండటం అశ్వినికి, మొదటిసారి గుర్రపుబగ్గీ ఎక్కినంత హుషారుగా వుంది!

"కాఫీ తాగేసి ముఖం కడుగుతావా?"

అశ్విని అడిగిన ప్రశ్నకి ఆమెని అనూహ్య అంగారక గ్రహం నుంచి దిగి వచ్చిన అంతరిక్షవాసిని చూసినట్టు చూసింది!

అమ్మింట్లో స్నానాలయింతర్వాత ఇంట్లో అయిదుగురికీ కలిపి కాగే అరపావు పాలతో తయారయ్యే కాఫీని, అందరూ తాగింతర్వాత తమ 'రుచి' చూసేది—

ఆ సంగతి అక్కకి, చీరెకి ఒక కొసన కొంగు వుంటుందని తెల్సినంత స్పష్టంగా తెల్సు— కానీ — అశ్విని చేతిలోవున్న చిక్కటి మరుగుపాలలో కాఫీ పెదాలకంటుతూ వుంటే — అడుగులు భూమికి అరడుగు ఎత్తున పడ్తున్నాయి!

"అలిసిపోయుంటావనలా అడిగా..."

అనూహ్య వాడిచూపులకి తట్టుకోలేక అశ్విని, సంజాయిషీ ఇస్తున్నట్టు అని, ఆమె చెయ్యి పట్టుకుని తనకి కేటాయించిన గదివైపు మెల్లిగా తీసుకెళ్ళింది!

మరో గంటకి అనూహ్య వర్షం నీళ్ళు కడిగిన గులాబిరేకులా వుంది. నసారాలోకి వచ్చి బిక్కబోయింది!

మావగారి పూజగదిలోంచి తీర్థం తీసుకుని తడిచేయి, ఎర్రటి పట్టువుత్తరీయానికి తుడుచుకుంటూ వస్తున్న శివచిత్తుడు చావడి మధ్యలో ఆగిపోయాడు!

అతనికి ఒకవైపు దూరంగా గదిలోంచి బైటకొచ్చిన అనూహ్య—

మరోవైపు ముందు వాకిట్లోంచి గుండెలవిసేలా పొలికేకలు పెట్టుకుంటూ, తల, నుదురు బాదుకుంటూ గోడుగోడున ఏడుస్తూ, పెద్దావిగారికి తరతరాలుగా బట్టలుతికి చలువ (ఇస్త్రీ) చేసే చాకలి రామసామి! అతని కుటుంబజనం!

వారి ముందు ఆగ్నేయపురం పటేలు పెద్దయ్య!

పెద్దయ్య చేతిలో పులికి పంజాలా, వెండిపొన్నున్న కర్ర!

"చిన్నయ్యవారూ అఘాయిత్యం జరిగిపోనాదండి"—

పెద్దయ్య గొంతు దీనంగా, చిల్లిపడ్డ డోలు మోగిస్తున్నట్టుంది!

"పొద్దున్నే అశుభం ఏంటి పటేలుగారు"

శివచిత్తుడు అసహనంగానే అడిగాడు, పటేలు మాట వినపడకుండా రామసామి వాళ్ళ ఏడుపులు, శివచిత్తుడికి శివమెక్కిస్తున్నాయి.

"రామసామి కొడుకు కిట్టిగాడు పోయాడు చిన్నయ్యవారూ"—

"ఎలా?"

"కాలుజారి చెరువులో పడ్డాడట"—

"పన్నెండేళ్ళుండవూ వాడికి"—

శివచిత్తుడు టూగుటుయ్యాల్లో కూర్చున్నాడు!

రామసామి, కొడుక్కి వడకొచ్చిన పదోవెల మంచి వాడ్ని తనతోపాటు చాకిరేవుకి తీసుకెళ్తానే వున్నాడు!

కిట్టిగాడు రామసామికి ఎనిమిదో కొడుకు ఆఖరివాడు.

అందుకేవాడంటే తండ్రికి అమిత ప్రేమ!

"పన్నెండేళ్ళ మంచి రేవుకెళ్తున్నడు అయ్యవారూ, ఇవ్వాళ పొద్దునకూడా మవింట్లో బట్టలు కూడా తీసుకెళ్ళాడట — కానీ"—

పెద్దయ్య ఆగిపోయాడు మాట పెగలక.

"కానీ"— రెట్టించాడు శివచిత్తుడు.

మరోసారి రెట్టించిన తర్వాత పెద్దయ్య బైటపెట్టాడు!

"కొత్తకోడలుగారి మధుపరకం చలువకేసారంట — ఆ కోక నీళ్లలో తేలిపోతుంటే పట్టుకోబోయి, కాలుజారి—"

ఆగిపోయాడు పెద్దయ్య.

అప్పటికే పటేలు గుండెలు లబడబమవటం రెట్టింపైంది!

ఆ ఇంట్లో వ్యక్తి గురించి అలా చెప్పగలగటం అంటే నిప్పును అరచేత్తో తాకటమే!

అయినా పటేలు గనక, అతనికది తప్పలేదు!

పటేలు వెనకాల అతని కొడుకు కాంతి ఏడుస్తున్న రామసామిని ఓదార్చే ప్రయత్నం



చేస్తున్నాడు!

"అంటే! మా ఇంటికొక కిట్టిగాడి ప్రాణం తీసిందంటావా పెద్దయ్యా—"

శివచిత్తుడి గొంతు వింతగా పల్కింది—

వయసుతో ప్రమేయం లేకుండా ఎదుటివారిని ఏకవచనంతో సంబోధించటం అతని ప్రత్యేకత!

ఆ మాటకి అదిరిపోయాడు పటేలు పెద్దయ్య—

"లేదయ్యావారూ — జరిగిన ఘోరం వివరించానంతే"—

"ఊ. ఇప్పుడేం కావాలి"—

శివచిత్తుడు ఆ క్షణాన పెద్దయ్య కంటికి కంట్లో నలుసులా కనబడ్డాడు.

"పెద్దయ్యావారి చెబితే ఎప్పుడు పాడె కట్టమంటారో తెల్సుకుందామని..."

"నాన్నగారి పూజిప్పుడే అయింది"—

శివచిత్తుడు అప్పటికే వెనగ్గా వచ్చి నిలబడ్డ సంగమేశ్వర సిద్ధాంతిని గమనించలేదు!

"పటేలుగారు — ఇంత అన్యాయం ఎలా జరిగింది?"

సిద్ధాంతిగారు అతిసౌమ్యంగా — నదిలో నీళ్ల ఒడ్డుని వేసవికాలంలో తాకినంత మెల్లగా అడగటం—

రామసామి కుటుంబాన్ని, మరింత రేకెత్తించింది.

నిండుకుండ భళ్ళున పగిలినట్టు గొల్లుమన్నారు.

"కిట్టిగాడు ఇంతలోనే ఆదిదేవుడైపోతాడనుకోలేదు రామసామి" ఆయన అనునయ వాక్యాలు, వారి బాధని, ఉపశమింపజేసాయి, అరచేత్తో నిమిరిన, ఎగిరొచ్చిన పావురాయి ఈకల్లా!

విధి లిఖితం అని— అనివార్యం అని నారిమారడించడానికి సిద్ధాంతిగారు ఆరోజు మధ్యాహ్నం మూడింటికి శవదహన ముహూర్తం నిర్ణయించి "రామసామీ— ఇదివుంచు— కిట్టిగాడు నా కళ్ళలో మెదుల్తానే వున్నాడు

కదిలి వెళ్ళిపోయాడంటే మనసొప్పుకోవటంలేదు"—

అంటూ రెండొందలు ఆయన రామసామి చేతిలో పెట్టారు. వాడు వద్దంటున్నా. మరి కాసేపటికి ఆ జనమంతా వెనుదిరిగారు.

ఆనకట్టని తాకి మరలిన అలల్లా!

"కొత్తకోడలమ్మ కోక ముట్టకున్నా బాగుండేది"—

"ఆడి ముఖాన ఆ చావురాసుందాది— ఏమనుకుని ఏం లాభం"—

"ఆ యమ్మ అడిగెట్టింది— మగోడు మట్టైతాన్నాడు"—

ఆవేశంలో అవివేకం, అజ్ఞానం, పొంగుతున్న పాలు, గిన్నె అంచుని గమనించనట్టు, హద్దులు దాటి పెరిగి వాళ్లమాట ఎవరి వ్యక్తిత్వానికి ఈ దై గుచ్చుకుంటోందో

ఆలోచించటంలేదు!

"నోర్మూసుకోండెహె! ఆడు నిన్న రాత్రి సారా తాగి పొద్దెంకిందాకా పాకకాడున్నది ఎవ్వరికీ జ్ఞప్తిరాదే. ఆయమ్మ కోక మీదపడి ఏడుస్తున్నారు"—

పటేలు కొడుకు పద్దెనిమిదేళ్ళకాంతి గొంతుపెంచి అరిచి వారిని నివారించాడు.

"నువ్వు నోర్మూసుకోరా కాంతయ్యా వాళ్ళు పిల్లాడు నువ్వి ఏడుస్తుంటే నీ నీతులేంది— అప్పలు నువ్వెందుకొచ్చావిటు"—

పటేలు ఉస్సుమన్నాడు! అంతే! కాంతి తన జతగాళ్ళతో వెళ్ళటానికి పక్కకి తిరిగాడు. ఈ మాటలన్నీ సిద్ధాన్తిగారి వాకిలిదాటకముందే జరుగుతున్నాయన్న ఇంగితం కాంతి వాడి స్నేహితుల్లో వెలిగింది.

కాని అప్పటికే జరగవలసిన అరిష్టం జరిగింది!

శివచిత్తుడు తండ్రి లోపలికి వెళ్ళిపోవటం చూసి—

"అరిష్టం అన్నిసార్లూ అనాకారిగానే రాదు— అందంగానే అడుగుపెడ్తుంది"— అతను తనని గురించే అంటున్నాడని అనూహ్య అర్థం చేసుకుంది. శివచిత్తుడి గొంతు విన్న పటేలు, పటేలు కొడుకు కాంతి ఒక్క క్షణం నివ్వెర పోయారు!

పటేలు బుర్రకి అంతగా అందలేదుకాని, కుర్రాడు కాంతి కళ్ళలో కాంతిని పెంచింది!

ఒక్కసారి తన చేతిలోవున్న తువాల ఝళిపించి భుజానేసుకుని వెనక్కి తిరగబోతూ తలెత్తి చూసాడు!

లోపలి చీకట్లో అమావాస్య నాటి రాత్రి నల్లదనంలో మెరుస్తున్న స్వాతి నక్షత్రంలా నిలబడున్న అనూహ్య ఒక లిప్తకాలం కనబడింది!

కాంతి చూపులు, శివ చిత్తుడ్ని దాటి వెళ్ళాయి!




## టిప్స్ ఫర్ మీల్స్

డైటింగ్ చేసే వాళ్లకో చిట్కా! అన్నం తినే ముందు ఒక గ్లాసు నీళ్ళు గానీ, పది నిముషాల ముందు ఓ యాపిల్ గానీ తీసికొంటే మీరు అతిగా తినరు! ఈ పద్ధతి డైటింగ్ కాకపోయినా... మనం తినే దానిమీద మనకు కంట్రోల్ ఉంటుంది! అలాగే పోషకాహార విలువలున్న పదార్థాల్ని ముందు తినండి! ముందుగా అది జీర్ణం కావటంవల్ల శరీరానికి మంచిది! అలాగే ఏమి తిన్నా ఓ పదిసార్లు నమిలి తినండి! జీర్ణ శక్తి వృద్ధి అవుతుంది.

—జూపిటర్

అనూహ్య అదే క్షణంలో చివ్వున తలెత్తి వాకిట్లోకి చూపుసారించింది!
ఆ చూపులు రెండూ కల్సిన చోట శివచిత్తుడు నిలబడి వున్నాడు!
కాంతి అనూహ్యని చూసి తలొంచుకున్నాడు.
అనూహ్య కళ్ళలో పువ్వు తెంపిన గన్నేరు కొమ్మ నుంచీ వూరే పాలలా, వుబుకుతున్న కళ్ళు ఎవరికంటా పడలేదు!
''వూ''—
శివచిత్తుడు, తనలో ఎడారిలో ఇసకతుఫాను పెంచే దిబ్బలా ఎదుగుతున్న ఆసహానాన్ని హుంకరించాడు!
అతని ఓర్మి లేమికి పరాకాష్ట— రెండింటికి సంగమేశ్వర సిద్ధాన్తిగారి ఆజ్ఞ కిట్టిగాడి దహనసంస్కారానికి, నేతృత్వం వహించవల్సింది శివచిత్తుడే!
ఆరోజు భోజనాలు ఆ ఇంట్లో మరీ విస్తారంగా సాగాయి.
సమాధుల దగ్గర దీపాలు పెట్టినట్టు!
అతిథులు అందరూ దాదాపూ వెళ్ళిపోయినా ఆ ఇంట్లో సందడికేం తక్కువలేదు. పాలేళ్ళు, పని వాళ్ళు చాలా మందే వున్నారు.
అయినా—
వాళ్ళందరూ మవునంగా ముగించారు, అవనతం చేసిన పతాకాల్లా! అశ్విని, అనూహ్య కూడా ఎక్కువగా మాట్లాడుకోలేదు!
కేశవచిత్తుడు, అనూహ్య అసలు ఒకరికొకరు ఎదురు పళ్ళేదు— భోజనాల దగ్గర తప్ప!
అక్కడ—
ఒకరి ఎంగిలి మరొకరు— అన్న వేడుక
కేవలం ఒక ఆచారంలా గడిచింది,
అనూహ్యకి శివచిత్తుడన్న మాటలు పదే పదే గుర్తుకొచ్చి మనసు వికలమై పోతోంది!
పుట్టింటి పేదరికం— వెనక్కి రాలేవని హెచ్చరిస్తుంటే
అత్తింటి ఆచారం— ముందంతా ముళ్ళ కంపేనని చూపిస్తోంది
అక్కతోకూడా చెప్పుకోలేని — అంతరంగిక ఒంటరితనం—
చెప్పుకుందామనుకున్నా— అక్క కళ్ళల్లో అలవోకగా వెలుగుతున్న 'ఆశ' అనూయగా రూపుదిద్దుకోవటం అనూహ్యకి అందుతూనే ఉంది ఎవరికీ అర్థంకాని అంధకారమది—!
పిరమిడ్లు కట్టేందుకు రాళ్ళు ఎత్తుకెళ్ళిన బానిసల్లా, కాలం భారంగా గడిచింది అనూహ్యకి.
చీకట్లు ముసురుకుంటున్నకొద్దీ అరచేతుల్లో చెమట్లువిండాయి!
మావగారి పూజ ఆ రాత్రి మరింతసేపు ఎక్కువగా సాగింది!

తొమ్మిదింటి దాకా ఎవరెవరో వచ్చి అత్తగారిని పలకరించి పోతున్నారు!

మ్యూజియంలో పాత తివాచీని, రాణిగారి వీణని చూసినట్టు అమాహ్యాని దూరంగా ఆసక్తిగా పరికించిపోతున్నారు.

భోజనాల దగ్గర రామసామి బట్టలుతికడంలో దిట్ట అన్న ప్రసక్తివచ్చి ఆ విషయం అటు ఇటు తిరిగి కిట్టిగాడి మరణానికి కారణం–

కొత్త చీరే అన్నట్టు తేల్చారు!

అమాహ్యాకి–

వెండి కంచంలో వడ్డించిన గడ్డ పెరుగు, కఠిన పాషాణంలా కన్పించింది! మెతుకు మింగుడుపడ్డేదు.

అప్పటికే తన చెయ్యి కడిగేసుకున్న కేశవచిత్తుడ్ని చూసి

"మీరుండరా"–

అమాహ్యా భయంతో అదిరిపడ్తున్న గుండెల్ని చిక్కబట్టుకుని అడిగింది!

"పూజకెళ్ళివస్తా"–

లేచి వెళ్ళిపోయాడు మరో మాటకి తావివ్వకుండా.

అమాహ్యా అన్ని ప్రాణాలూ నిస్తేజమైనాయి!

అక్షరాలు రాలిపోయిన వాక్యంలా కూర్చుండిపోయింది.

మరో గంటకి అక్క అశ్విని అలంకరింపు మొదలుపెట్టేసరికి అమాహ్యా మెదడు కొలిమిలో పడ్డ మైనంలా అయింది!

అశ్విని దువ్వేస్తూ చివరగా రెండు చెవులపైకి చెంపల మీదికి పడేట్లు అమాహ్యా జుట్టు దువ్వినప్పుడు–




## వేలుముద్ర తడాఖా

నేర పరిశోధనా రంగంలో వేలుముద్రలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఒకరి వేలుముద్ర మరొకరి వేలుముద్రలో ఎట్టి పరిస్థితులలోనూ కలవదు! అంతేకాదు– జీవితాంతం ఎవరికైనా ఒకే వేలు ముద్రలుండటం అద్భుతమైన విషయం! ఇంతకీ ప్రపంచంలో మొట్టమొదటి వేలుముద్రల కేంద్రం ఎక్కడ ప్రారంభించారో తెలుసా? మన దేశంలోనే! 1895వ సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెన్సీ బ్యూరో ఈ కేంద్రాన్ని ప్రారంభించింది! ఇది నిజంగా మనకు గర్వకారణం!

–జూపిటర్

అనూహ్యకి—
బగ్గీకి కట్టె గుర్రం కళ్ళకి కట్టే గంతలు గుర్తొచ్చాయి.
బైటికి లోకానికి తేలిని వ్యధ ఆ కళ్ళలో రగుల్తున్న సత్యం ఆ గంతలు కప్పేస్తాయనిపించిందామెకి!
మరో పావుగంటకి అనూహ్య— "ఆ"గది గడప దాటి లోపలికి అడుగుపెట్టింది!
వెనకాలగా తలుపులు మూసుకున్నాయి, నవ్వుల నేపథ్యంలో గొళ్ళెం పెట్టినచప్పుడు— తలుపు కిర్రుకిర్రులు సంకెళ్ళు బిగుస్తున్నట్టు!
అనూహ్య— కనురెప్పలు పూర్తిగా తెరవకుండానే గదంతా పరికించి— హాయిగా గుండెనిండా వూపిరిపీల్చి— తనలోతాను నవ్వుకుంది.
కవిత్వం రాయాలని ప్రయత్నించి ప్రయత్నించి కుదరక కాగితాలు పాడుచేసి అలిసిపోయి, ఏమీరాయని తెల్లదనాన్ని ఆప్యాయంగా చూసి చేత్తో నిమిరినట్టు అనూహ్యకి అనుభూతి ఆవరించింది.
ఆ గది మామూలుగా— ఒంటరి మంచంతో ఏ అలంకరణలూ లేకుండా ఎవరూ లేకుండా వుంది!
అనూహ్య లోపల్నించి గడివేసి, విప్పార్చిన కళ్లతో ముందుకు కదిలింది!
తత్వవేత్తలా, పెదవి విరిచి నవ్వుకుంది! మంచంమీద కూర్చుని ఆ వేదిక నిజానికి తనకి మరో తోడు దొరికినందుకు ఆనందించాల్సిన గద్దె—
కాని— ఆ క్షణం— ఎవరూ లేకపోవటం ఆత్మానందానికి దోహదం చేసింది—
అది అనూహ్యకి వింత వేదాంత వికాస ప్రమోదిక విలాసాన్ని కల్గించింది.
అలా ముడుచుకున్న మల్లె మొగ్గలా మంచం కోడుకు ఆనుకుని మోకాళ్ళ మీద తలపెట్టి— కళ్ళుమూసుకుంది.
అదే ఆమె అవాంతరం లేకుండా అనుభవించిన సంతోషం.
చాలా సేపటికి—
ఒక్కసారిగా, నడుస్తున్న కాళ్ళ కింద భూమి కుంగిపోయినట్టు—
కూర్చున్న మంచం— భూకంపం వచ్చినట్టు వూగుతే— గబుక్కున కళ్ళుతెరిచి వులికి పడింది—
మంచం అవతలి అంచున— శివచిత్తుడు!
అతని చెయ్యి ఆ మంచం వూపిందని అనూహ్యకి అర్థమైంది!
తనని తాను తిట్టుకుంది— ఆ గదికి వున్న రెండో తలుపుకి గడివేయనందుకు—
లోపలి కంగారు కప్పిపుచ్చుకుని మంచం దిగబోయింది!
'అనవసరంగా అవసరపడిపోకు— నేనే'—
శివచిత్తుడు మాటలు— నూరుతున్న కత్తి రాతిమీద చేసే శబ్దతాండవంలా



వున్నాయి!

"మీరెలా వచ్చారు"—

అమాహ్యా ఒకటి అడగాలనుకుని మరోటి అడిగింది!

మనసుకీ, మాట పలికించే మేధస్సు మధ్య సంయమనం స్తంభించింది!

"మీరు మళ్ళీ ఎందుకొచ్చారూ"—

అన్నది ఆమె అడగాలనుకున్న ప్రశ్న— మాటబైటకొచ్చేసరికి అలా రూపాంతరం చెందింది!

శివచిత్తుడు, అనూహ్య మనసు చదివినట్టు, నిర్వికారంగా "శాంబరీ ఉపాసకులు నియమాలు మర్చిపోయి నిద్రపోరు"— అతని మాటలు—

కాలి బాటని సూచించే కంకరరాళ్ళ పలుకుల్లా కఠినంగా వున్నాయి!

అతను రెండో రోజుకూడా అదే నియమం పేరుతో ఆక్రమణకి వస్తాడని వూహించిన అనూహ్య.

తన పుట్టింటి సాంగత్యంలో తనకిచ్చిన పాండిత్య పరిమళాన్ని కొంత శివచిత్తుడికి అందిందామనుకుని "మీరు వేదవేదాంత పండితులు. నేను పొట్టకూటికి పౌరోహిత్యం చేసుకునే పేద కుటుంబీకుడి అజ్ఞానపు ఆఖరి సంతానాన్ని నేను మీకు చెప్పగలిగేదాన్ని కాను— కానీ"—

"కానీ అటూ కాలం గడిపేటం అసమంజసం అధర్మానికి అది ఆధారం అవుతుంది"—

"ధర్మాలు నాకు తెలీవు కాని — మా నాన్నగారు చెబుతుంటే విన్నాను—

పధ్నాలుగు మనువుల్లో ఒకడైన ధర్మమూర్తి శ్వేతకేతుడు—

సతులెన్నండు పరుపురుషార్థినిలే గా
జనదవ్యపురుష సంగం మంబునజేసి
సకల పాత కములు నగు పరిగ్రహాభూతలైన
సతుల కిట్టి దమర్యాద ఇంమనుష్యులకెల్ల
చేసిలోక ప్రసిద్ధిగాక— అన్నాడని"—

అనూహ్య మెల్లిగా ఆ పద్యాన్ని చక్కటి పదాల ఎరువుతో పలకటం— ఆమెకివున్న సాహిత్య సౌలభ్యాన్ని తెల్పింది.

శివచిత్తుడు నిరుత్తరుడై ఒక లిప్తకాలం నిల్చిపోయి—

వుసిగొల్పిన గ్రామ సింహంలా అహంకరించి

"ఈ శాసనాన్ని ధిక్కరించటం నడకనిచ్చిన దేవుడి సృష్టిలో కుంటివాళ్ళూ వున్నారని ఆ సృష్టికర్తని అవమానించటమే"—

శివచిత్తుడు, అనూహ్యని తొడుక్కుండాన్కి కాలుదూర్చిన చెప్పులో మేకు గుచ్చుకుంటే కలిగే అసహనంతో చూసాడు!

"నా అజ్ఞానాన్ని క్షమించండి— నా మనసు ఎదురు తిరుగుతోంది మీ ఉపాసనా నియమాలు ఆచరించటానికి నా శరీరాన్ని అది అదుపుచెయ్యలేకపోతోంది"—

"మనసుని అదుపుచెయ్యలేకపోతే— జీవితం గాడి తప్పుతుంది"

"మీతో వాదనకు దిగే ధైర్యంలేదు— నా దొక విన్నపం"

"ఏంటి"—

శివచిత్తుడిలో అసహనం అసహ్యంగా మారుతోంది.

"మీరు శాంబరీ ఉపాసకులు— మా కుటుంబానికీ ఈ నియమాలు వర్తిస్తాయా అన్న మీమాంసని మీరు"— ఆర్ద్రోక్తితో ఆగింది అమూహ్య!

"నదికి సముద్రాన్ని సంగమించే దాకా దాని వ్యక్తిత్వం.

ఆ తర్వాత అది సముద్రంలో అంతర్భాగమే—

నీ పుట్టింటి అలవాట్లు ఆ వూరుదాటి ఈ గడపతొక్కటంతోనే అంతమైనాయి— నువ్వు ఇప్పుడు ఈ వంశంలో దానివి"—

శివచిత్తుడి కాఠిన్యం— అమూహ్యకి, సూదుల్తో చిల్లులు పొడిచిన కాగితంలా చేసింది—

అల్లల్లాడుతున్న కొసధైర్యంతో నేలమీద కూర్చుండి పోయింది!

"ఆలోచించుకో అరిష్టాలు అవతరిస్తున్నాయన్నది అంతగా వివరించి చెప్పనక్కర్లేదనుకుంటా"—


శివచిత్తుడు—సన్నగా వినపడ్తున్న ఎక్కిళ్ళ శబ్దానికి ఆగిపోయాడు! అమూహ్య

అప్పటి దాకా ఎదిరించినట్టు మాట్లాడినా, కూడదీసుకున్న ధైర్యం జావగారిపోతే— వర్షించింది, మేఘంలా!

"ఏడవకు అసహ్యంగా! ఆలోచించుకో— నేను నిన్ను దండించి ఓడించలేను— కాకపోతే, కాదన్నంతకాలం అగ్రజస్పర్శ జరగలేదన్న ఆటంకంతో కేశవుడీ గడపే దాటలేదు"—

శివచిత్తుడు తలుపు విసురుగా వేసి వెళ్ళిపోయాడు!

అమూహ్య!



ఉలి చెక్కని శిలలా పడిపోయింది.
అలానే నేలని తాకుతూ నిద్రపోయింది!
వేడి దనం బుగ్గలకి నుదుటికి సోకితే— కళ్ళు తెర్పింది.
తెల్లవారింది!
ఎదురుగా అక్క అశ్విని!!!
అరచేతుల దోసిలిలో అమూహ్య ముఖం— ప్రొ
అర్పిపోయిన అరవిందంలా—
"అక్కా"—
అమూహ్య అశ్వినిని, వదిలోపడ్డవాన చినుకులా అతుక్కుపోయింది!
"రెండో వాడుకూడా కొత్తేట"—
అశ్విని, అమూహ్య ఆరాటాన్ని మరోలా అర్థంచేసుకుంది:
"అక్కా"—
అలసటగా ఆవురించింది— దాన్ని అశ్విని ఆటపట్టిస్తూ "కుమారీ మంచం ఏదో ముంగిలేదో తెలీకుండావా"—
తెరిచివున్న వాకిలిని వంగిని పరుపుని పరికిస్తూ అన్నది అశ్విని! అప్పుడు గానీ అమూహ్యకి పూర్తిగా "మెలకువ"రాలేదు!
తనలో రగుల్తున్న బాధాగ్ని తన వరకే పరిమితం అని తెల్పి— నటన, కనురెప్పలకి నేర్పింది—
"పో అక్కా"
అంటూ తానే లేచి ముందుకు కదిలింది అమూహ్య.
ఆ తర్వాత చాలాసేపు కేశవచిత్తుడికోసం వెదికిన అమూహ్యకి— ఆ ఇంట్లో అటు పోకు— ఇటు రాకు అది మడి— ఇది దడి అన్న కంచెలున్న గదులు కన్పించాయి తప్ప— భర్త గురించి ఏమీ తెలీలేదు! తన అదృష్టాన్ని అమూయపడ్తున్న అక్కని తల్చుకుని— నవ్వుకుంది!
యాంత్రికంగా పనులు జరిగిపోతున్నాయ్ ?
బండి వెంబడి చక్రంలా తన ప్రమేయంలేకుండా అమూహ్య ఆ వేగంతో కదిలిపోతోంది.
రెండురోజుల తన కలల రాజ్యం అలా బీదువారినందుకు పమ్మెట పోట్లు తగిలిన తగరపు రేకులా పల్చబడ్డ మనసు మొద్దుబారింది!
ఆయనకు అలానే వుంటే అమూహ్యకి బాగుండుననిపించింది!
అయినా మనకి అనిపించినంతమాత్రాన అనుకున్నట్టు అన్నీ జరగవు కదా—
అలానే అయింది!
మావగారి పూజ ముగిసేసరికి మధ్యాహ్నం పదకొండైంది.

ఆరోజు భోజనాల పంక్తిలో మావగారికి అత్తగారికి అమాహ్యా వడ్డిస్తోంది! ఆడబడుచు అజమాయిషీ చేస్తోంది—

శివకేశవులిద్దరూ లేరు!

సంగమేశ్వర సిద్ధాన్తిగారు భోజనం మొదలు పెట్టేంతర్వాత పెదవి విప్పి మాట్లాడరు— అది ఆయన నియమం!

అమాహ్యా ఆయనకి కూరకలుపన్నంలో నెయ్యి పోస్తున్నప్పుడు, చాదకుండా దోసిలిపట్టారు— ఆ దోనెలాంటి దోసిలి వాడుతున్న క్షణంలో

వంద టముకులు ఒక్కసారి మోగినట్టు

''పెద్దయ్యగారూ''—

వారింటి పాలేరు పొలికేక పెట్టాడు వాకిట్లోంచి!

సిద్ధాన్తి చెయ్యి వణికింది—

కారణం— ఆ కేక కాదు— పాలేరు వచ్చిన సమయం తెల్సి—

ఆ సమయంలో సిద్ధాన్తిగారు భోజనం చేస్తుంటారనీ— ఆయనను అప్పుడు ఆటంకపర్చకూడదని అందరికీ తెల్సిన సంగతే అయినా పాలేరు పీలయ్య వచ్చాడంటే— ఏదో అత్యవసరం వచ్చిందన్నమాట—

సిద్ధాన్తిగారి మనసుని మరింక ఆలోచించనివ్వకుండా

''పెద్దయ్యగారూ పెద్దయ్యగారూ''—

పాలేరు పీలయ్య, చెవికోసిన మేకలా అరుస్తూనే వున్నాడు

''వెళ్ళిచూడు ఏమిటో''—

అమాహ్యాకి కళ్ళతో సంజ్ఞ చేసారు మావగారు.

ఆయన కళ్ళలో మెరిసే చండశాసనపు తళుకులకే అమాహ్యా కమ్చీ తగిలిన




## గిన్నీస్ పుస్తకంలోకి!

టీవీ మహాభారత్ ఇప్పటిదాకా సృష్టించిన రికార్డుల పరంపరతో తృప్తిచెందని చోప్రా గిన్నీస్ ప్రపంచ రికార్డుల పుస్తకంలోకి జొరబడటానికి ప్రయత్నిస్తున్నాడు. మహాభారత్ సీరియల్‌ను చూసిన భారతీయుల సంఖ్య ఓ ప్రపంచ రికార్డు అనేది చోప్రా వాదం! అంతేకాదు! అది ప్రసారమయిన 90 వారాలలో దూరదర్శన్‌కు వ్యాపార ప్రకటనలద్వారా 50 కోట్ల రూపాయలు రావటం కూడా ఓ రికార్డేనట! ఆల్ ది బెస్ట్ చోప్రా!

-జూపిటర్

గుఱ్ఱప్పిల్లలా పరిగెత్తినట్టు ముందులోగిలిలోకి కదిలింది!

అక్కడ చేరిన వారిని దూరంనుంచే చూసి తోసిన తెరలా తలుపు పక్కకి తొలగింది!

ఎదురుగా పటేలు గారి కొడుకు కాంతి, అతని స్నేహితులు, పాలేరు పీలయ్య మరో ఇద్దరు ముగ్గురు పనివాళ్ళు— చేతుల్లో పలుగులు పారలు—

దండయాత్రకి వచ్చినట్టనిపించినా, వాళ్ళ ముఖాల్లో తాండవిస్తున్న దీనత్వం— ఏడుస్తున్న ఏనుగుని గుర్తుకు తెస్తున్నాయి.

"మావగారు భోజనంలో వున్నారు— ఏమిటో కనుక్కోమన్నారు"—

అనూహ్య పలుకులు, తేనె చినుకులకి పంచదార అద్దినట్టు వినపడ్డాయి.

"కొత్త కోడలమ్మగారు దండాలమ్మగారు పెద్దయ్యగారు భోంచేస్తుంటారని తెల్సినా వచ్చినావమ్మా— పని అంత అవసరంగావుంది"—

పీలయ్య— జంటుగా అన్నాడు!

"ఏంటో నాకు చెప్తే మావగార్కి చెప్తాను"—

అనూహ్య మాటలకి రెండు నిముషాలు వాళ్ళలో వాళ్ళు గుసగుసలాడుకుంటూ వుండటం, ఆమెకి ఆశ్చర్యం కల్గించింది!

అనూహ్య మళ్ళీ రెట్టించేలోపలే పటేలు కొడుకు కాంతి—

"పెద్దయ్యగారు, తమకి అగ్రహారీకులు ఇచ్చిన పొలంలో బావి తవ్వించారండీ— నీళ్ళు ఇంకిపోయిన బావిలో పూడిక తీసే పని పీలయ్యని చెయ్యమన్నారు— పెళ్ళి హడావిడిలో ఇన్నాళ్ళూ పనికాలేదు— ఈరోజు మొదలెట్టాడు కాని"—

కాంతి ఆగాడు!

అనూహ్యకి అతని పద్ధతిలో వినయం కంటే ప్రశాంతత కన్పించి ఆనందమేసింది— అతని చిన్న వయసుకీ, అతనికి అబ్బిన సంస్కారం—

చిన్న మొగ్గైనా, సంపంగికి పరిమళం పూచినట్టు అనిపించింది!

"కానీ—"

మనసులో వుబుకుతున్న అభిమానానికి కళ్ళెంవేసి అడిగింది అనూహ్య!

ఒక క్షణం జంకి —కాంతి పీలయ్యని చెప్పమని మోచేత్తో పొడిచాడు!

"బావి పూడిక తీస్తుంటే — ఇన్నాళ — పుర్రెలు బైటపడ్డాయమ్మా — ఎముకలు కూడా వచ్చాయమ్మా— మరి ఇంకా తవ్వమంటారో ఆపమంటారో పెద్దయ్యగార్ని అడగండమ్మా"—

పీలయ్య గొంతులో ఆవేదన, పండులో రసంలా ధ్వనించింది!

"మావగార్ని అడిగి చెప్తాను"—

అతి అణకువగా అంటూ వెనక్కి తిరిగిన అనూహ్య ఒక్కక్షణంపాటు స్తంభించిపోయింది

తలతీసేసిన శిలావిగ్రహంలా!

ఎదురుగా శివచిత్తుడు, ఉరమటానికి సిద్ధంగా వున్న కారుమేఘంలా నిలబడి వున్నాడు—

అతని కళ్లలో ఎర్రటిజీరలు — అర్ధరాత్రి సూర్యోదయపు అపహాసపు ఛాయల్ని పొడసూపుతున్నాయి.

అమాహ్య — కొంగు భుజంమీదికి లాక్కుంటూ తలొంచుకు ముందుకు అడుగేయబోయింది!

ఆ మేఘం ఉరిమింది — కొండరాళ్ళు దొర్లించినట్టు!

"ఏమిటడిగేది? అంతటి అపభ్రంశపు శకునం తర్వాతింకా ఆ బావిలో వూట వూరుతుందనేనా — పీలయ్యా నీకెందుకు బుద్ధిలేదురా?"

"నన్నేం చేయమంటారు చిన్నయ్యగారు"—

పీలయ్య పేలవంగా పలికాడు.

అతని గొంతు, తల్లిమేక కనపడక అల్లాడే పిల్లమేకలా గాబరాగా వుంది!

"ఏం చెయ్యటం ఏంటిరా? అన్నంలో బొద్దింక చచ్చిపడుంటే — ఏరి పారేసితింటావా ఏం? కక్కుర్తి సన్నాసీ కంచంతోసహా విసిరి కుప్పతొట్లో పారెయ్యటమే"—


శివచిత్తుడి మాటలు శతకోటి కోట్ల సూదులు పెట్టి మదుట్లో గుచ్చినట్టనిపించింది అమాహ్యకి!

అక్కడ్నుంచి కదిలివెళ్ళిపోవటానికి ఆమె దారికడ్డంగా రాతిగోడలా వున్నాడు—

అమాహ్య కతని పలుకులు వినకతప్పలేదు—

చెవులకి వినపడ్తున్న మనసుకి సోకకుండా ముడుచుకుపోయింది — మొగ్గలా!

"చిన్నయ్యగారూ అది బావి గదండీ"—




## పాపం... స్టూడెంట్స్!

టీచర్లకు జీతాలివ్వటానికి నిధులు లేనినే విశ్వవిద్యాలయాల గురించి విన్నాంగానీ.. వాక్‌మేన్‌లూ, డస్టర్లూ వంటి స్టేషనరీ వస్తువులు కొనటానికి డబ్బుల్లేనినే యూనివర్సిటీ గురించి మీరు విన్నారా? పాట్నా విశ్వవిద్యాలయంలోని మగధ మహిళా కాలేజి విద్యార్థినులు ఈ మధ్యన వాటిని కొనటానికి డబ్బు పోగుచేయటంకోసం రోడ్డుమీద అడుక్కొన్నారు! కాలేజీ, విశ్వవిద్యాలయ అధికార్లు ఒకరినొకరు విమర్శించుకుంటూ కాలక్షేపం చేయటంతో విద్యార్థినులకు 'ముష్టి' తప్ప మరో గత్యంతరం లేకపోయింది.

—జూపిటర్

పారెయ్యటం అసంభవం అన్న విషయం గుర్తుచేస్తూ

"పనికిరానిదాన్ని పక్కన కూర్చుని పోచికోలు కబుర్లు చెప్తావేం — పనికిరాదూ అని ఖచ్చితంగా తెలిస్తే దాని మాట మరి రాకుండా మర్చిపోవటమే"—

"అంటే చిన్నయ్యవారూ"—

పీలయ్య అనుమానాన్ని క్షణంలో నివృత్తి చేసాడు శివచిత్తుడు.

"మూసెయ్యరా దాన్ని"

ఇక మాటలకి తావు లేదన్నట్టు అక్కడున్న టూగుటుయ్యాల బల్లమీద కూర్చుని కండువా ఝుళిపించాడు!

"చిన్నయ్యవారు ఆ బావిలో నీళ్ళు అటు హరిజనవాడకీ — ఇటు పెద్ద పొలాలకీ పనిస్తయి గదా మూసేస్తే"—

పటేలు కొడుకు కాంతి అడ్డు తగలబోయాడు.

"శాస్త్రం వద్దని శాసిస్తోంది, కాదు అని మొండిగా పోవాలనుకుంటే మీ ఇష్టం"—

శివచిత్తుడు కాంతిమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు.

శాస్త్రం వారికి శిలాశాసనం—

ఆ శాసనకర్తల్ని కాదనే ధైర్యం ఎవరికీ లేదు.

ఆ ఆగ్నేయపురంలో—

శివచిత్తుడి మాటలకి లోపల్నించే చెయ్యి తుడుచుకుంటూ వస్తున్న సంగమేశ్వర సిద్ధాన్తి—

అలలు ఆగిపోయిన సముద్రంలా నిలబడి వున్నారు!

"పెద్దయ్యవారు వచ్చారు"

పీలయ్య మళ్ళీ అంతా చెప్పబోయాడు కాని, విన్నానన్నట్టు చెయ్యి పైకెత్తిన సిద్ధాన్తిగార్ని చూసి ఆగిపోయాడు.

"శివుడు చెప్పినట్టే కానివ్వు పీలయ్యా"—

ఆయన పలుకులు పొలానికి కంచె వేసినట్టే!

"అంటుకున్న అరిష్టం పోవాలంటే అదొక్కటే దారి" శివచిత్తుడు తండ్రి అండ చూసుకుని, రెచ్చిపోయాడు గొలుసు లాగిన రేచుకుక్కలా!

అక్కడే నిలబడి, నడక మర్చిపోయిన జాబిల్లిలా వున్న అనూహ్య గురించే ఆ మాటలు శివచిత్తుడన్నదని అందరికీ తెల్సు—

అయినా ఏనుగు మీద ఈగవాలినట్టు, ఎవరూ పట్టించుకోలేదు.

అనూహ్య—

చాలా ఇబ్బందికరంగా ఇరకాటపడింది.

"పెద్దయ్యవారూ"—

పటేలు కొడుకు కాంతి ఒకడుగు ముందుకేసి తన సందేహాన్ని వివరించాడు.

''ఆ ఎముకలు ఎన్నో ఏళ్ళ కిందవిగదా — భూమి పొరల్లో ఏ తరానిదో తెలియదు గదా అయ్యవారూ వాటినిబట్టి మనందరికీ అక్కరకొచ్చే బావిని''—

కాంతి మాటల్లోని తర్కాన్ని, ఎగిరొస్తున్న వుల్కని గమనించినంత ఆసక్తిగా గమనించిన సిద్ధాన్తిగారు

''అంతకంటే పురాతనమైన నీళ్ళు కావాలని, పుడమితల్లి గుండెచీల్చినప్పుడు — ఆ తల్లి అయుష్షాన్ని ఇలా తెలుపుతుంది''—

సిద్ధాన్తిగారి మాటలకి అడ్డు తగుల్తూ శివచిత్తుడు.

''ఏరా కాంతయ్యా. అయ్యవార్లతో తర్కం పెట్టుకునేంత పెద్దవాడివయ్యావా?''

వురిమాడు శివచిత్తుడు.

అతనికి, మేకల్లాంటి మనుషుల్ని కమ్చీతో ఎప్పుడు కొట్టాలో బాగా తెల్సు.

''లేదయ్యవారూ — లేదు''

అలా వెనక్కి వెళ్ళిపోయాడు, తక్కిన వారితోపాటు కాంతి!

తీరాన్ని తాకిన అలలా!


తనకు తానై నియమించుకున్న పరిధిని అల ఎప్పుడూ దాటదు—

దాటితే — అది ప్రళయం!

ఆ ఘటన రోజా సంభవించదు!

కనువూడ్చినట్టు, అందర్నీ వాకిలి తలుపుదాకా సాగనంపి వెనక్కి తిరిగిన శివచిత్తుడు, అక్కడలేని అనూహ్యని వుద్దేశించి అన్నట్టుగా

''తూనీగలు వాన రాకడ చెబుతాయని — నిక్కబొడుచుకున్న గాడిద చెవులూ పోటీ పడతాయట.



అప్పుడే తెలుస్తుంది, రాబోయే అనర్థానికి అంకురార్పణ ఎక్కడో''—

గట్టిగానే అరుస్తున్నాడు — తండ్రి ఉనికిని గమనించినట్టు

''శివా!''—

సిద్ధాంతిగారు మెట్లెక్కి వెళ్తూ ఒకేసారి పిలిచారు.

అంతే.

అక్కడ గాలి స్తంభించిపోయింది.

''బావి పూడ్చేసిన తర్వాత అక్కడే జలదేవతారాధనాలయం కట్టిద్దామని పటేలుగారికి కబురెట్టించు''—

సిద్ధాంతిగారి ఆఖరి మాట పూర్తయ్యేసరికి ఆయన తన పడక గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్నారు!

అమూల్య భోజనం చేయకుండానే పెరట్లోకి వెళ్ళిపోయింది.

నిజమా?

తన పాదం ఆ ఇంటికి అనర్థాలు అంటిపెట్టుకొస్తోందా?

తను మనసా, వాచా, కర్మణా తన ఇల్లు అదే అనుకుందే —

ఆ నూరు పడిపోవాలి—

ఆ పునాది పగిలిపోవాలి—

ఎలా పూహిస్తుంది—

ఆ లేత మేధస్సు, మనస్సు ఈ ఘర్షణలో తిరగలి రాళ్ళ మధ్య నలిగిపోయిన దినుసులా రూపు మారిపోయాయి!

ఫలితంగా—

సాయంత్రం వరకూ పెరట్లో సన్నజాజి పందిరి కింద వేసివున్న నవారు మంచంలో అచేతనంగా పడుకుంది!

''ఏం అమూల్యా అలిసిపోయావా?''

కేశవచిత్తుడు మెల్లిగా వచ్చి మంచం పక్కన నిల్చున్నాడు.

అమూల్యకి ఆ స్పర్శ, ఆ లలితమైన శబ్దతరంగం ఎంతో ఆనందాన్ని అందించాయి.

అమృతాన్ని కుండల్లో ధారపోస్తున్నట్టు ఉంది!

తన దోసిలితో జుర్రుకోవాలని అర్రులు జాచింది.

ఆగిపోయింది — ఆత్మసంశయం!!!

''ఎందుకిలా ఆగిపోయావ్''—

కేశవచిత్తుడు ఎంతో సౌమ్యంగా అడిగాడు.

ఆ ఆర్ద్రతకి అరగదీసిన గంధపు ముక్కలా అయిపోయింది అమూల్య!



"ఆనందంలో మాటలు ముగ్ధలవుతున్నాయండీ"

అమాహ్యా మాటల్ని కేశవచిత్తుడు పూర్తి కానివ్వలేదు. అది అపరసంధ్య వేళని – పెరట్లో దడిలేని అరుబయలని చూడలేదు–

ఒక్కసారిగా అమాహ్యా పైకి ఒరిగి ఆమె పెదాల్ని తన పెదాల్తో తేనెలో తియ్యదనంలా –

నీళ్లలో పంచదార పలుకుల్లా అతికించాడు!

"నన్ను మాట్లాడనివ్వరా?"

వూపిరి బరువుగా పీలుస్తూ అన్నది అనూహ్య.

"పెదాల పలుకుల్ని పెదాలు వింటాయి, మనం మౌనంతో మూగబోదాం పదంలో అక్షరాల్లా"—

కేశవచిత్తుడు మరింతగా దగ్గరయ్యాడు అనూహ్యకి!

గాలి ధూళిని పెనవేసుకున్నట్టు అనూహ్య కేశవచిత్తుడ్ని చుట్టేసింది—

"అబ్బ ఎంతటి వుడుం పట్టే నీది"—

అశ్విని బలవంతంగా, అనూహ్య బిగికౌగిలి విడదీసుకునేటప్పటికిగానీ — అది కలనీ — తాను అందని అనుభూతిని అలా భ్రమతో తీర్చుకుంటున్నదని తెలీలేదు అనూహ్యకి.

ఒక్కసారిగా నీరసపడిపోయింది, కొండమీది నుంచీ దూకిన కాగితపు ముద్దలా అసంబద్ధంగా వూగిసలాడింది!

"అంత పగలూ రాత్రి తేడా తెలీకుండామా, స్పర్శ గుర్తు పట్టలేకుండామా అయిపోయావా ఏం?"

అశ్విని తన సహజధోరణిలో అన్నప్పటికీ, ఆ వాక్యంలో ఒకే ఒక్కపదం అనూహ్యని అతలాకుతలం చేసింది!

స్పర్శ—

గుర్తు—

ఒక వస్తువుని ఒకే కోణం నుంచీ చూస్తే ఆ వస్తువు ఒకే విధంగా కన్పిస్తుంది—

అదే వస్తువుని కోణం మార్చి చూడగల్గితే—

రూపు మారకపోయినా పరిమాణంలో తేడా వస్తుంది. అదే దృశ్య భ్రమ!

దృశ్యం — సత్యం—

భ్రమ — నిత్యం—

అనూహ్య మనసులో అదే ఆలోచన గింగుర్లు తిరుగుతోంది — సుడిగాలిలో ఎండుటాకులా!

"అనూ మాట్లాడవేమే? స్పర్శజ్ఞానం కూడా పోయిందా?" అశ్విని చిన్నగా బుగ్గమీద చిటికేసింది!

ఆ చేతిని అలానే అదిమిపట్టి

"అక్కా ఇదేమిటే—"

"సరసం"—

"స్పర్శ లేనిదే సరసం లేదా?"

"సరసం లేందే సంసారం లేనట్టు, స్పర్శ లేందే సరసం ఎలా?"

అశ్విని భాష్యం అనూహ్యకి నచ్చలేదు.

"సంసారం కావాలంటే స్పర్శ కావాలా?"

"అహ అక్కర్లేదే — యక్షకన్నెలు కాపురం చేసినట్టు మానస సంయోగం చెయ్యి"

అశ్విని అసహనంగా అనూహ్య పాదాల మీద చరిచింది.

"అక్కా — అదీ స్పర్శేగా"—

అంటూనే ఆగిపోయింది అనూహ్య — ఆమె మనసులో సంకెళ్ళు తెగిపడిపోయిన సంతోషపు సూర్యుళ్ళు శతకోటి కిరణాలతో — అప్పటిదాకా తనని అలుముకుంటున్న చీకట్ల తెరల్ని తుంపులు తుంపులుగా చెండాడినట్టు అనిపించింది!

ఆ భావన పుట్టించిన ప్రకంపనాలు అనూహ్య చెక్కిళ్ళని పున్నమి జాబిల్లిలా వెలిగించాయి!

"అనూ స్పర్శ స్పర్శ అంటూ ఏవిటో జపం చేస్తున్నావు. మీ దేవుడు అన్నిరకాల స్పర్శలు చవిచూసారా?!"

అశ్విని ధోరణి అంతా గుడ్డెద్దు చేలో పడ్డట్టే!

అటుఇటూ చూడదు — ఒకటే పోకడ!

అనూహ్య తాను అయాచితంగా సాధించిన విజయ శస్త్రప్రయోగాన్ని వూహించుకుని ఆనందంతో పులకించిపోయింది — సముద్ర సంగమం భావనతో పొంగే నదిలా!!

ఆమె అంతర్మథనం తెలీని అశ్విని — అనూహ్యని మరీ మరీ బేలగా అనుకుని జాలిపడింది!

అనూహ్య అలానే అక్క సాంగత్యంలో ఆ సంధ్యా సమయం గడిపింది.

రాత్రి భోజనాలయింతర్వాత భోజనానిక్కూడా రాని కేశవచిత్తుడి కోసం కళ్ళన్నీ ప్రమిదల్లా చేసుకుని ఎదురుచూసింది అనూహ్య!

ఆమె ఎదురుచూపులకి ఫలితం రాత్రి బాగా పొద్దుపోయింతర్వాత గాని లభించలేదు.

గదిలోకి అడుగిడిన అనూహ్య—

నూనెలో నానిన వొత్తిలా వెలిగేందుకు తయారయ్యే వెళ్ళింది!



ఆశ

"మా ఆవిడ కోలుకోడానికి ఇంకా ఎంతకాలం పడుతుంది డాక్టర్?"

"ఓ పదిరోజులు..."

"అంతకన్నా ఎక్కువకాలం పట్టే అవకాశమే లేదా?" ఆశగా అడిగాడు అవతారం.

— ఎం.రాధాకిషన్ (సికిందరాబాద్)

ఆ వెలుగుకంటే ముందు, తాను తగిలి దహించబడ్తుందని తెలిసీ, ఆమె—

ఒక కృతనిశ్చయంతో—

సరిహద్దు తెలిసిన పహరా సైనికుడిలా—

ఏ జంకూ లేకుండా — ఏదొచ్చినా ఎదుర్కొనేందుకు ఎదురుచూస్తూ వెళ్ళింది.

అర్ధరాత్రి దాటుతున్నదనగా శివచిత్తుడొచ్చాడు గదిలోకి చాలా హడావిడిగా—

అతని వాలకంలో అసహనం కంటే ఆత్రుత కనపడింది.

"ఏం నిశ్చయించుకున్నావు గాంధర్వీ"—

అలా ఎందుకు సంబోధిస్తాడో తనని, అమూహ్యకి అర్థంకాలేదు.

"....."

మవునంగా కనురెప్పలెత్తి చూసింది.

మబ్బులే లేని ఆకాశంలా, నిరీహకి ప్రతీకల్లా వున్నాయి ఆ కళ్ళు!

శివచిత్తుడే మళ్ళీ మాట్లాడాడు—

"ఎన్నో తరాలుగా దాహం తీరుస్తున్న వూటబావి, మూయించవల్సి వచ్చింది — వూళ్ళో అందరి నోళ్ళలో మట్టి కొట్టినట్టు ఆ బావి మూతపెట్టారు — అందరూ ఏమంటున్నారో తెల్సా"—

ఆ తర్వాత అతను ఏ మాటను పేనుతాడో అమూహ్యకి తెల్సు—

అందుకే వురిమే కారుమేఘం కురవకపోతుందా అని వూరుకుంది—

ఆ మవునాన్ని — నిర్లక్ష్యంగా—

ఆ వినయాన్ని — నిర్లజ్జగా — అన్వయించుకున్న శివచిత్తుడు —

"అరిష్టదేవత వూళ్లో అడుగుపెట్టిందని — పరోక్షంగా మన కుటుంబాన్ని దూషిస్తున్నారు — అందుక్కారణం నువ్వేనని చెప్పనక్కర్లేదనుకుంటా"—

"మీ నియమాలు వుల్లంఘించాలన్న తలబిరుసుతనం లేదు నాకు — కాని నాలో ఎదురు తిరుగుతున్న మనసు, మేధస్సుకి మధ్య ఆకాశానికీ అగాధానికీ మధ్య వున్నంత చేరువతనం వుంది. దాన్ని నేను అధిగమించలేకపోతున్నాను"

అమూహ్య తనకున్న నిర్ణయాన్ని తెలియజెప్పేందుకే రంగాన్ని సిద్ధం చేస్తూ అంత పెద్ద వాక్యం పలికింది!

"కారణాలు కాదు — ఫలితం ప్రభావం చూపుతుంది"

"నన్ను ఈ ఒక్క విషయంలో వెలివెయ్యకూడదా — సర్వజ్ఞులు మీరు"

"నువ్వు శాస్త్ర శాసనాన్ని ధిక్కరించితే అలానే అవుతుంది. అగ్రజ స్పర్శ జరగలేదన్న ఆంక్షని దాటలేని కేశవుడు ఈ గది గడప దాటి రాలేదు"

శివచిత్తుడు తన మాట పూర్తి చేయనేలేదు.

అమూహ్య అలలా వెళ్ళి అతని కాళ్ళు పట్టుకునేందుకు పాదాల దగ్గర కూలబడింది.

"నేను వారి భార్యగానే మరణిస్తాను — వారు తాకని ఈ కాయాన్ని, చిటారుకొమ్మన కాసిన కాయలా, ఎవరికీ కొరగాకుండా, రాలిపోనివ్వండి"—

అమూహ్య తన అచంచల నిర్ణయాన్ని అలా మాటిగా చెప్పేసరికి శివచిత్తుడికి శివమెత్తుకొచ్చింది.

"నాశనానికి దాపురించావు — నీ మూర్ఖత్వంతో ఈ ఇంటికీ, ఊరికీ సర్వారిష్టం తెస్తావ్ — జేష్ట్యాదేవి" — అదుపు తప్పిన కోపంతో ఈదురుగాలిలా దూసుకుపోబోయాడు.

"నన్ను క్షమించండి"—

అమూహ్య శివచిత్తుడి పాదాలు పట్టుకుంది.

"నీ స్పర్శ నన్ను సర్వభ్రష్టుణ్ని చేస్తోంది"—

అమూహ్య చేతుల్ని పాదాల్తో విదిలించి విసురుగా వెళ్ళిపోయాడు!

అమూహ్యకి మదిటిమీదినుంచి కొండరాళ్ళు తిరగలి తీసినంత హాయిగా అన్పించింది!

తన అరచేతుల్ని మునివేళ్ళని ముద్దుపెట్టుకుంది!

తనివితీరా ఆ వేళ్ళని ఒకదాన్తో ఒకటి తాకించి.

విచిత్రవీణ వాయించినట్టు అనుభూతి పొందింది!

స్పర్శ జరిగింది!

లక్ష్మణరేఖ చెరిగిపోయింది!

అగ్రజులవారిని స్పృశించింది—


ఆంక్షలు అరటిబోదెల్లా అణగారిపోయాయి.

ఇక మిగిలింది.

తన దేవుడికే — అశ్వత్థామహత: కుంజరిత మంత్రోపాయాన్ని తెలియజెప్పి తాదాత్మ్యం చెందే క్షణం కోసం.

స్వాతి చినుకులకు ఎదురు చూసే ఆల్చిప్పలా ఎదురు చూస్తూ కూర్చుంది!

శివచిత్తుడు వెళ్ళిపోయిన తర్వాత—




## అవును! నిజం!

మనిషి గెడ్డంలోని వెంట్రుకలు అదే సైజులోవున్న రాగివైరంత గట్టిగా ఉంటాయి.

చైనాలోని స్త్రీలు బియ్యపు పిండితో తమ పళ్ళు రుద్దుకుంటూ శరీర సౌందర్యాన్ని పెంపొందించుకుంటారట.

స్కాట్లండ్‌కు చెందిన వార్విరెన్ అనే వ్యక్తి 328 రోజులు టీ, కాఫీ, సోడానీళ్ళు మాత్రమే తాగుతూ గడిపాడట.

—జూపిటర్

ఆ మంచంమీది దుప్పటిని అణువణువూ, మల్లెరేకు కన్నా సున్నితంగా తాకుతూ సర్ది కూర్చుంది!

పరువు పరువం కలక్కుండా — ఒక అంచున ఒదిగి మోకాళ్ళమీద తలవాల్చి పెరటి వాకిలి వైపు చూపులు నిల్పి విశాలమైన తటాకంలో వికసించిన కలువలా— వుంది!

ఆ ఎదురు చూపులకి ఎదురొచ్చినవి. కేవలం ఏ రుచీలేని — నిశ్శబ్ద క్షణాలే!

కోడి కూసిం తర్వాత.

ఆ ఇల్లు ఒక్కసారిగా ఆవలించి వొళ్ళు విరుచుకున్నట్టు చైతన్యం హడావిడీ, వెలుగూ వేడిలా కల్సివై!

కలకాలం — మనుషులు గలగలా మాట్లాడుకుంటున్న ధ్వనులు—

అనూహ్యని లేపాయి—

ఆ రాత్రి తెల్లారిపోయిందని — అనూహ్యకి యుద్ధం చెయ్యకుండానే రాజ్యం పోగొట్టుకున్నట్టు తెల్సిన సైనికుడిలా అనుభూతి పొందింది!

నిరాశగా మంచం దిగబోతుంటే—

అనూహ్య గదిలో పెరటి తలుపులు తీసుకుని వచ్చిన ఉదయ కిరణాల్తో పాటు వచ్చిన మనిషి—

ఆమెకి కోటి కోటి కోట్ల — పున్నమిచంద్రులు వెంట తెచ్చాడు!

కేశవచిత్తుడు!

ఒకడుగు గడపబైటే వుంది.

"అనూహ్య — నాకు లోపలికి వచ్చే అవకాశం వుందా?" అతని ప్రశ్నలోని ఆంతర్యం అర్థం చేసుకున్న అనూహ్య రెండు చేతులూ చాచి కేశవచిత్తుడికి చూపిస్తున్నట్టు గాల్లోకి ఎగరేసింది.

కేశవచిత్తుడు ఆశ్చర్యంతో విప్పారిన కళ్ళు మరింతగా వెడల్పు చేసి చూశాడు!

అతని దృష్టికి అనూహ్య ఆప్యాయంగా, అందివచ్చిన అరటిగెలలా కన్పించింది.

అయినా అడుగు కదలలేదు.

"అనూహ్య — అగ్రజ స్పర్శ జరిగిందా?"

అతనడిగే పద్ధతి అనూహ్యకి అపరిమితమైన ఆశ్చర్యాన్ని కలిగించింది—


అతను భర్త—

తను భార్య—

మానం, ప్రాణం, జీవనం అతనికే అర్పితం అది — చెట్టుకి కొమ్మలు మొక్క మొలిచినంత సహజం. ఆ సహజ సిద్ధమైన హక్కుని, హోయిని, హోదాని పొందేందుకు — ఆయన్లో వున్న జంకు అసహజం — అర్థంలేని ఆటంకాలనీ, ఆంక్షలనీ అల్లుకుని—

తన పెరట్లో పూచిన పూవుని తాకకుండా — కొమ్మనే రాలిపోతుంటే — నీరిహాతో

చూస్తూ నిలబడిపోవటం అమూల్యకి—
అంబుధికీ ఆకాశానికీ అంచులు అంటించినట్టు కనిపించే దిగంతం గుర్తొచ్చింది!
అవి కల్సినట్టే కనపడ్డాయి.
అయినా వాటిమధ్యన అందుకోలేని అగాధం—
అలానే పెదవికీ, పళ్ళానికీ మధ్య కనిపెట్టిన కడలులు ఎన్నో!
ఇదీ ఇంతేనా?!!
ఆలోచన్ల వరదలో మునిగిన అమూల్య నిశ్శబ్దాన్ని కేశవచిత్తుడు మరోలా అర్థం చేసుకున్నాడు.
"చెప్పు!— అన్న శబ్దం, చెప్పులుకుట్టేవాడికి ఒకే భావాన్ని స్ఫురింపజేసినట్టు—
'అయితే సరే'
అంటూ విసుక్కా వెనుదిరిగాడు.
అతన్లో కదలిక అమూల్యకి అశనిపాతంలా తగిలింది!
అంతే—
ఉప్పెన కెరటంలా కేశవచిత్తుడి కాళ్ళను చుట్టేసింది.
"జరిగిందండి — స్పర్శ — మీరు వెళ్ళకండి"—
అమూల్య ఆ పదాలు అంటూ తన చేతులు చూపించింది! బాగా నూనెలో ఊరిన వత్తి వెలిగినట్టు వెలిగాడు కేశవచిత్తుడు!
'అయిందా — నా ఆంక్ష తీరిందా — హమ్మయ్య" అంటూ అమూల్యని భుజాలు పట్టుకు లేవదీసి అక్కున చేర్చుకున్నాడు!
అమూల్య — ఆనందానికి అవధుల్లేవు!



అనూహ్య కేశవచిత్తుడ్ని, నీట చినుకులో తేమలా అతుక్కుంది!

నదులు పొంగుతున్నట్టు—

ఆ ప్రవాహానికి ప్రభంజనం ఊపునిచ్చినట్టు — చెట్లన్నీ తమ సంగమానికి సంతోషంగా నాట్యం చేస్తున్నట్టూ — కాళ్ళు మేఘాల చెప్పులేసుకుని — పరిగెడుతున్నట్టూ — తాము తామేకాదనిపించింది!

''ఇంక నన్నెప్పుడు వదిలివెళ్ళరు గదూ''—

గోముగా అడుగుతూ అనూహ్య కేశవచిత్తుడ్ని.

అలావే వాక్యంలోని భావంలా అతుక్కుని అనుసరించింది.

కలువల్ని కోసుకుని గుండెలకద్దుకుని మోకాలు లోతు నీళ్ళ కాలవ దాటుతున్న దానిలా మెల్లిగా మంచం దగ్గరికి నడిచింది!

కేశవచిత్తుడు అనూహ్యని పొదివి పట్టుకున్నాడు!

అది కలకాదుగదా—

అన్న శంకతో అరచేతిలో కొనగోటితో గిల్లుకుంది!

నిజమే!

మరింతగా కేశవచిత్తుడ్ని హత్తుకుంది.

నేతలో పడుగుపేక? దారాల్లా!

అనూహ్యకి — మనసు తేలికై — శరీరపు ఉనికి ఉల్లిపొరలా తోచింది!

నిత్య దైవారాధనా పటిమతో నిగారింపు తేలిన కేశవచిత్తుడి మోముకి తన చెక్కిలి ఆన్చి తమకంగా చూసింది!

శ్రావణబెళగొళలో బాహుబలి విగ్రహంలా వున్నాడనిపించి — సిగ్గుతో ముగ్ధై పోయింది!

అనూహ్యని తన కుడిచేత్తో ఆమె భుజాలకిందుగా లాగి తన గుండెలపైకి లాక్కున్న కేశవచిత్తుడు ఆమెతో ఎక్కువగా మాట్లాడలేదు.

విరియని పువ్వులా అతని కళ్ళు—

అతనల్సిపోయాడని — నిద్రకోరుకుంటున్నాడని

అనూహ్యకి చెప్పినట్టు అనిపించి—

మెల్లిగా అతన్ని దిళ్ళపైకి వాల్చి, తను అతని బంధంనుంచి, గుప్పెటలో నీళ్ళు జారినట్టు, పక్కకి తొలిగింది!

అయినా

అనూహ్య కేశవచిత్తుడ్ని, శరీరానికి—

సహజకవచమైన చర్మంలా అతుక్కుని,

ఆ మలివెచ్చదనపు ఆనందాన్ని తనవితీరా అనుభవిస్తోంది!

ఆ వెచ్చదనం రగిలిస్తున్న కొలిమిని ఆరకుండా ఉంచేందుకు—

అనూహ్య — కేశవచిత్తుడి కాళ్ళు లలితంగా నొక్కుతూ కూర్చుంది! ఆ స్పర్శ ఆమెకు స్వర్గద్వారానుభూతి కల్గిస్తోంది!

నిద్రలో కూడా — కేశవచిత్తుడు—

గొణుగుతున్నట్టు ఆ పెదాలు కదిలిస్తున్నాడు.

చెవి ఒగ్గి ఆ రహస్య ధ్వనులు విందామని వంగి ఆశ్చర్యపోయింది.

"త్రయంబకం యజామహే సుగంధం పుష్టి వర్ధన"
ఉర్వారిక మానబంధనాన్ మృత్యోర్ముక్షీ యమామృతాత్"

అస్పష్టంగా విన్పించిన ఆ మంత్రోచ్ఛారణకు అనూహ్య కొద్దిగా ఖంగుతిన్నది!

ఆమె ఆశించింది — ఆ పెదాలు తన పేరు జపిస్తున్నాయను కుంది!

రాత్రంతా ప్రజానిధులు నిర్వహించినాయన. ఆ అభ్యాసం ఆగకుండా అలానే జపం చేయటం—

కేశవచిత్తుడి — జీవన విధానంలో — ఆ 'క్షణం'

ఎంతటి ప్రాముఖ్యత సంతరించుకుందో — వేసవి ఎండలో వున్న ప్రమిదలో దీపంలా తెల్సి — కొంత నిరాశపడింది!

అయినా—

ఇంగితం ఆమెలో విచక్షణను తట్టిలేపి

"రాత్రంతా పూజలో అల్సినతన్ని కొంతసేపైనా సేదతీరనీ"— అన్నది.

ఆ భావం అనూహ్యకి కొండంత బలమిచ్చి నిలబెట్టాయి!

ఆమె అలా అతని కాళ్ళునొక్కుతూనే,

చాలా సేపటికి నిద్రపోయింది—

బాగా పొద్దెక్కింది—

పెరట్లోకివున్న తలుపులు గడగడా శబ్దం చేస్తున్నాయి. రెక్కలు తడిసిన పావురాయి నీళ్ళు విదిలిస్తున్నట్టు.

"ఎవరది"—



# చెంబు

చుట్టంచూపుగా జోగినాథం ఇంటికి వెళ్ళాడు శంకర్రావు.

"మీ ఆవిడకి కోపం ఎక్కువనుకుంటానే?"

"నిజమే బాబాయ్! ఎలా కనిపెట్టేవ్?"


"ఏం లేదు. ఇందాక కాళ్ళు కడుక్కోడానికి నాకు నిచ్చిన చెంబు బాగా సొట్టలు పడివుంటేనూ..."

— ఎం.రాధాకిషన్ (సికిందరాబాద్)

కేశవచిత్తుడు ఉలికిపాటుతో మంచం ఒక్క గెంతుతో దిగి తలుపు దగ్గరికెళ్ళబోయాడు

అమాహ్యా — కలత నిద్రమత్తు వొదిలి—
క్షమవరజమ అయస్కాంతాన్ని అంటుకున్నట్టు అతన్ని కదల కుండా పట్టుకుంది!
"ఊ — వొదులు"—
కేశవచిత్తుడు విదిలించుకుని వెళ్ళటం అమాహ్యాని విశ్చేష్టురాల్ని చేసింది!
తలుపు గడితీసిన కేశవచిత్తుడు అంతకంటే ఎక్కువ ఆశ్చర్యపోయాడు!
ఎదురుగా?!
సంగమేశ్వర సిద్ధాన్తిగారు—
సంక్రాంతి పండగరోజుల్లో ఇంటి ముంగిలి ముగ్గుల్లో నిలబడే జంగమదేవర శంఖం ఊదినట్టు—
ఒళ్ళు జల్లుమనేలా
"కేశవా సమయాసమయాలు మర్చిపోతే ఎలా?
సంతోషానికైనా, సంతాపానికైనా సందర్భం వుండాలి"—
ఉరుములు, వడగళ్ళు ఒకేసారి కురిసినట్టుందాయన కంఠం!!
కేశవచిత్తుడు ఒణికిపోతున్నాడు!
అడుగులు గబగబా వేస్తూ పెరట్లో వున్న స్నానాలగదిలోకి పరిగెత్తాడు. అమాహ్యా—
సిగ్గుతో చితికి గుల్ల అయిపోయింది!
ఆమెలో ఆర్తి తీరనేలేదు.
చల్ల నీళ్ళలో మైనవు బొమ్మలా గడిపింది అన్నిరాత్రులూ!
తీరా తమకం తెల్లారే క్షణానికి—
తూరుపు తెల్లారిపోయింది!
సూర్యుడేరాని వర్షాకాలపు ఉదయాన్ని చూసే సూర్యముఖి పూవులా—
అమాహ్యా—
కొంగు తలమీదికి లాక్కుని తలొంచుకుని నిలబడింది!
"త్వరగా నీ అవసరాలు తీర్చుకుని తయారవ్వు. మధ్యాహ్నం భోజనాల తర్వాతే మా ప్రయాణం"—
సిద్ధాన్తిగారు గాలిని శాసించినట్టు పలికారు!

అప్పటికే ఆయన పూజ పూర్తయిందా రోజు—
అప్పుడే ముగించిన పూజ గుర్తుగా ఆ కుడి చేతి వేళ్ళు ఇంకా కుంకుమతో మెరుస్తునే వున్నాయి—
మదురు, నాసికాగ్రం — మంచుతో తడిసిన కలువల్లా మెత్తడి వెలుగులో



మెరుస్తున్నాయి!

"మీ ప్రయాణం"–

అన్న శబ్దం విన్న అనూహ్యకి – అంతటి అవంత గంభీర వాక్ధార తనమీద అమృతాన్ని చిలికినట్టు అనిపించింది!

చీకటిని చింపిన వేకువ, వెలుతురు స్నానాలు చేయిస్తుందని తెలిస్తే — రాత్రి పూర్తిగా మెలకువతోనే వుండేదాన్ని అనుకుంది అమాహ్య!!

ప్రయాణం — అంటే ఈ శాపనాల పంజరంనుంచి — కొంతకాలం పూర్తి స్వేచ్ఛ—

రెక్కలకు వేసిన సంకెళ్ళ తాళాలు తీస్తారన్నమాట.

అమాహ్య — మామగారున్నారని ఉగ్గబట్టుకుంది కాని

లేకపోతే — మనసులాగే తాను కుప్పిగెంతులు వేయాలనుకుంది!

ఆ ప్రయాణం — ఆ స్వేచ్ఛ — ఆ విడుదల.

ఆమె పట్ల అభిశాపమవుతాయనీ

ఆమె ఆశగా గడపదాటి పెడ్తున్న అడుగు

ఆమెని వింత అనుభూతివైపు నడుపుతుందని తెలిస్తే?!

అమాహ్య — ఎలా అనుకునేదో?!!

అమాహ్య ఏమనుకున్నా—

కాలం మటుకు — నిరాటంకంగా వేడిగాడిపొయ్యి పైనున్న పెనం మీది నీటి చుక్కలా ఆవిరైపోతోంది!

భోజనాలకి ముందు ఓ అరగంట వుందనగా—

వీధిలో కోలాహలం, గట్టుతెగిన చెరువులా తన్నుకొచ్చింది!

అప్పటిదాకా అమాహ్యతోపాటు కూర్చుని ప్రయాణపు వూహలు అల్లుతున్న అశ్విని, మంగళ తుపాకీ తూటా పేలిన చప్పుడు విన్న పిట్టల్లా—

ఒక్క అంగలో మధ్య ముంగిట్లోకి దూకారు!

అక్కడ శివచిత్తుడు వరదలో దూసుకొచ్చే మొరటి కెరటంలా ఉధృతంగా మరుగులు కక్కుతూ వస్తున్నాడు!

అతని వెనకాల పటేలు, పటేలు కొడుకు కాంతి, వాళ్ళకి కొంత దూరంలో హరిజనవాడ ఆడాళ్ళు, పిల్లలూ, ముసలివాళ్ళు గోడు గోడున ఏడుస్తూ — వగరుస్తూ వస్తున్నారు!

"కష్టాలెప్పుడూ ఒంటరిగా రావని, ముంచుకొస్తే ఇంతే—

అరిష్టాలన్నీ మనమీదికి విరుచుకుపడాలా?!"

అరుస్తున్న శివచిత్తుడు ఎదురుపడ్డ చెల్లెలు మంగళను, అశ్వినిని

"లోపలికి పొండి — అసలే చికాగ్గా వుంటే మీ మొఖాలెందుకూ శకునాలు"—

ఎంగిలి మెతుకులు కడిగిన చెయ్యి విదిలించినట్టు, వాళ్ళని తరిమాడు.

సుడిగాలికెగిరిపోయే ఎండుటాకుల్లా లోపలికొచ్చారు వాళ్ళిద్దరూ! వాళ్ళల్లో మంగళఇంకా లోపలి తలుపు దాటలేదు.

"ఓసే మంగళా — నాన్నగారెక్కడున్నారో చూడు"

శివచిత్తుడు గొంతు విని సిద్ధాన్తిగారు రానేవచ్చారు!

"నాన్నగారూ వాడలో కరెంటు తీగతెగిపడి పాకలంటుకున్నాయి. నలుగురో అయిదుగురికో ప్రాణాలు కడబెట్టాయి"—

ఆ మంటలు తనని వెన్నంటే వస్తున్నట్టే అదిరిపడ్తున్న శివచిత్తుడ్ని శాంతపరుస్తూ — సిద్ధాన్తిగారు.

"మంటలార్పే ప్రయత్నం జరగలేదా పటేలుగారు — అందరూ ఇటే వచ్చినట్టున్నారు"

ఆకాశం ముక్కలై రాల్తున్న— తన మోము మీది గాంభీర్యాన్ని చిర్నవ్వుని చెరగనివ్వని ఆయన మెల్లిగా అక్కడున్న పడకుర్చీలో కూర్చుంటూ పటేలుగారికి మరో కుర్చీ చూపించారు.

"ఆ ప్రయత్నాలు వాటి దోవన జర్గుతూనే వున్నాయి పెద్దయ్యవారూ ఇట్లా రోజుకో అవాంతరం రాకుండా మీరునిదన్నా చేయాలి — శాంతిజపం లేదా హోమం ఏదైనా సరే"

పటేలు తను పరివారంతో కదిలి రావటానికి కారణం చెప్పకచెప్పాడు!

"అయ్యవారు మీరే కాపాడాల మమ్మల్ని"

తలుపు బైట నిలబడ్డ జనం గోలగోలగా ఏడుస్తూనే సిద్ధాన్తిగార్ని దీనంగా కోరారు!

"ద్రవ్యాణాం తు క్రియార్థానాం సంస్కారః క్రతుధర్మః —
యజ్ఞోపి తస్యైజనతాయై కల్పతే, యత్రైవం విద్వాన్
హోతాభవతి
జనానాం సమూహో జనతా — తత్సుఖాయైవ యజ్ఞోభవతి"

సిద్ధాన్తిగారి కంఠం ఢమరుఖలు మోగించినట్టు
ప్రతిధ్వనించింది—




## స్త్రీల ప్రత్యేకత

కలర్ బ్లైండ్‌నెస్ (వర్ణాంధత) చాలా సాధారణమైన వ్యాధి! అయితే ఈ వ్యాధి ఎక్కువగా మగవారినే వరిస్తుంది! దీనికి కారణం ఏమిటో ఇప్పటికీ తెలియలేదు! ప్రతి 200 మంది పురుషుల్లో 8 మందికి ఈ వ్యాధి ఉంటే ఒక్కరికి మాత్రమే స్త్రీలలో వస్తుంది! అందుకేనేమో రకరకాల రంగుల దుస్తుల్ని ధరించాలని స్త్రీలు ఉబలాటపడ్తుంటారు! సో... ఇకమంచి ఏదయినా రంగును గుర్తించాలంటే... ఎందుకైనా మంచిది స్త్రీనే అడగండి!

—జూపిటర్

అర్థంగాకపోయినా — గుళ్ళో విగ్రహం ముందు కళ్ళు మూసుకుని చేతులెత్తి దణ్ణం పెడ్తూ నిశ్శబ్దంగావుండే భక్తుల్లా

అక్కడ చేరిన వాళ్ళందరూ సిద్ధాన్తిగారి వేద మంత్రాన్ని విన్నారు!

"పటేలుగారు పదిమంది మేలుకోరేవారు కాబట్టే అలా శాస్త్రవిధిలో ఆలోచించారు — మీరన్నట్టే జరిపిద్దాం అవాంతరాలూ, అరిష్టాలూ అన్నీ తొలగిపోతాయి"—

సిద్ధాన్తిగారి పలుకులకి పటేలు చేతులు జోడించి తలపైకెత్తి నమస్కరించాడు!

వెనకాల చేరిన జనం కూడా ఆయన్నే అనుసరించారు ఏరుదాటే గొర్రెల్లా!!

"నాన్నగారూ ఊరువూడ్చేముందు మన ఇల్లు కూడా శుభ్రంగా ఊడ్చుకోవాలని చెప్పండి"

శివచిత్తుడు ఆ సందడిలో తండ్రికే వినపడేలా అన్నాడు!

పటేలుకి ఏం చెప్పాడో వినపడకపోయినా, ఏదో అడ్డు తగలబోతున్నదనిపించింది.

'పెద్దయ్యవారూ — నిన్న మీరు ఎలా పొలాన్ని నీటదేవి గుడికి దానం చేస్తామన్నారట — అంతటి మహాభాగ్యానికి మనూరు నోచుకుందని మాకెంతో గొప్పగావుందయ్యవారూ!"

పటేలు సిద్ధాన్తిగారి ముందుకాళ్ళకి సంకెళ్ళు వేసే ప్రయత్నం చేసాడు!

సిద్ధాన్తిగారి పొలంలో వున్న బావిని పూడ్చి అక్కడే జలదేవత ఆరాధనాలయం కట్టిస్తే శాశ్వతంగా వచ్చే ఆదాయంలో తన వాటా పోతుందేమోనన్న భయం, పటేల్ మాటల్లో ఆకుచాటు పిందెలా తొంగిచూసింది!

అడుగుతీసి అడుగువేస్తే — తనకెంత లాభం

అనుకునే — ప్రజావ్యాపారి పటేల్?

అతని కుప్పిగంతులు సిద్ధాన్తిగారి ముందు—

మర్కటానికి కప్ప నిర్వహింపజూపే గురుకులంలా వుంటుంది!

"అదే అంటున్నాడు అబ్బాయి పటేలుగారూ—

ప్రజలు కోరిందీ — ప్రభువు ఆదేశించిందీ అదే అంటోంది. బావి వున్న స్థలంలో నే గుడి కట్టిద్దాం. అవసరాలు మీరెలాగు సమకూరుస్తారుకదా — అది నా స్థలం అని ఆలోచించండి — అది ప్రజలకోసం — ప్రజలే నాకిచ్చిన బహుమానం అది — సైనికుడి ఖడ్గంలా ఆపదలో ఆదుకునేందుకే అది నా దగ్గరున్నది"—

సిద్ధాన్తిగారి మాటల్లో లౌక్యాన్ని పటేలు మనసులో మెచ్చుకున్నాడు—

శివచిత్తుడు, తండ్రి చాకచక్యంపట్ల విస్మయంతో విన్రముడై వింటూ నిలబడ్డాడు!

శివచిత్తుడు గ్రామం దృష్టిలో కఠిన నియమనిష్ఠాగరిష్ఠుడు—

తండ్రి మాటను శిలాశాసనంగా ఆరాధించే విజ్ఞుడు!

కాని సిద్ధాన్తిగారి కంటికి—

శివచిత్తుడు — అరమరికలు లేకుండా దేన్నైనా పరపరమని కోయగల పదును పళ్ళ

రంపంలాటి యువకుడు!

ఆజ్ఞ ఒక్కటే అతని కవసరం — అంటించిన అగ్న్యస్త్రంలా లక్ష్యాన్ని ఛేదించుకునొస్తాడు!

ఆ లక్షణమే ఆయనని అతనిపట్ల అనురాగ పూరితం చేస్తుంది!

"శివా — అన్నీ సక్రమంగా జరిపించే బాధ్యత నీదే" అంటూ శివచిత్తుడ్ని దగ్గరికి రమ్మని పిలిచారు.

"నాన్నగారూ మనింట్లో కూడా సంపూర్ణ సంప్రోక్షణం జరగాలి — అరటి బోదెకి మురుగునీళ్ళు అవసరమైనట్టు మీ సత్సాంప్రదాయ నిష్ట వృక్షానికి ఈ ఇంటి వ్యక్తుల క్షాళన అవసరం"—

శివచిత్తుడి మాటల్లో అంతర్లీనంగావున్న

అనూహ్య ఏహ్యాభావాన్ని ఆయన గ్రహించారు!

"శివా ప్రస్తుతం గ్రామక్షేమం ప్రధాన లక్ష్యం — అందుకే జలదేవతా రాధనాలయం స్థాపనకు అవసరమయ్యే విధులన్నీ మీరు పూర్తి చేయండి"—


సిద్ధాన్తిగారి మాటల్లో 'మీరు' అన్న పదం శివచిత్తుడ్ని బాగా ఆకర్షించింది—

మీరు — అంటే ఆయన ఉద్దేశంలో శివచిత్తుడు, పటేలుగారని అతని భావంలో శివుడు, కేశవచిత్తుడని.

ఆ మాటే పైకి అన్నాడు. విత్తులోంచి తలపైకెత్తిన మొలకలా?

"కేశవుడు బావి పూరించేపని పూర్తయినంతర్వాత—

నాతోపాటు తిమ్మాచారి దగ్గరికి తీసుకెళ్తాను — దేవతా విగ్రహాన్ని చేయించాక తిరిగొస్తాం"—



ఏకధాటిగా చెప్పుకుపోతున్న శివచిత్తుడి వాక్ప్రవాహాన్ని సిద్ధాన్తిగారు — ఒకే ఒక్క సంజ్ఞతో ఆపేసారు రైలు సిగ్నల్లా!!

"కోడలుపిల్ల — కేశవుడు ఈ మధ్యాహ్నం రైలుకి ప్రయాణం అవుతున్నారు — ఆరావళి కొనల్లోని శాంబర్ దేవాలయంలో ఆరాధనచేసి వస్తారు"—

లోపల శివచిత్తుడి మాటలు విని, తన ప్రయాణం ఆగిపోతుందేమోనని, వుండేలు దెబ్బతిన్న ఉలికిపిట్టలా వణికిన అమూహ్య—

మామగారి హామీ విని కుదుటపడింది—

వాన వెలిసినప్పటి గడ్డిపోచలా!

"శాంబరీ దేవాలయమా? ఆరావళి కోనెలకి ప్రయాణమే వారంపైన పడ్తుందే?"

"అది మన వంశీకుల వ్యవస్థాపితం — మనం పోరం పరిక ధర్మకర్తలం — కొత్త దంపతులు అక్కడికెళ్ళి నిద్రచేసి రావటం అమల్లంఘనీయ ఆచారం"

సిద్ధాన్తిగారు మాట్లాడటం లేదు. ఆదేశిస్తున్నారు.

శివచిత్తుడు — కుమిలి కుతకుతలాడుతున్నాడు!

శాంబరీ ఉపాసన ప్రకారం, దేవర వ్యాయం పూర్తి కాలేదు!

మరి కేశవుడు భార్యతో ఎలా వెళ్తాడు!

అది అసంప్రదాయకమే!

ఆ విషయం తండ్రికి తెలీదా?!

తెలిసే ఆయన దాటవేస్తున్నారా?!

శివచిత్తుడు సందేహాల సమూహంలో ఇరుక్కుపోయి

"శాంబరీ ఉపాసన పూర్తికో—

అతని మాట పూర్తికానివ్వలేదు సిద్ధాన్తిగారు

"శాంబరీ ఆలయంలో అన్నీ పూర్తవుతాయి"—

ఇక తర్కానికి తావులేదన్నట్టు లేచారు—

శివచిత్తుడు చికాకుతో కాంతి అతని స్నేహితులవైపు చూస్తూ

"పదండి — ఆ బావి పని పూర్తయ్యిందో లేదో చూద్దాం"—

అంటూ కదిలాడు!

అతని నడకలో బలవంతంగా యుద్ధం రంగంనుంచి వెనక్కి తిప్పిన మదగజపు అడుగుల్ని చూసి సిద్ధాన్తిగారు లీలగా నవ్వుకున్నారు!

చిత్రకారుడికి తెల్సు— ఏ కుంచెతో ఏ రంగు వేయాలో ఎక్కడ కుంచె విదిలించాలో—

అదే కుంచెకీ, రంగుకీ పటానికీ ఏం తెలుస్తుంది???

పనేలుగారు కదిలారు జనంతోపాటు!

పటేలుగారి కొడుకు ముందుకి ఈదుల్తూ వెనక్కి చూస్తున్నాడు!

కాంతి కళ్ళకి—

ఆ ఇంట్లో ఏదో చీకటి రేఖలు ముళ్ళుచుట్టుకుంటున్నాయని పించింది—

హరిజన వాడ జనం — సంగమేశ్వర సిద్ధాన్తిగారి సమాజక్షేమ దృష్టికి దండాలు పెడుతూ వెళ్ళారు!

ఆరోజు మధ్యాహ్నం—

సూర్యుడు దిగంబరంగా, ఆకాశంలో తిరుగుతుంటే, చూడలేక, తలలు వంచుకుని తరుణులు తరలిపోతున్నవేళ.

అమాహ్యా, కేశవచిత్తుడు—

బండిలో బయల్దేరారు!

అంతకుముందు — చిక్కటి పెరుగన్నం పెట్టిన అత్తగారు ప్రయాణానికి సన్నద్ధం అవుతున్న అమాహ్యాని పక్కకి పిల్చి

“దూర ప్రయాణంలో బంగారు నగలు క్షేమంగాదమ్మా— తర్వాత నీయిస్తాం”— అంది, నర్మగర్భంగా

అర్థం చేసుకున్న అమాహ్యా—

మెళ్ళో అత్తవారు చేయించిన గొలుసు, చేతికున్న ఒక జత బంగారు గాజులూ తీసి అత్తగారికిచ్చింది?

అప్పుడామె మెళ్ళో మంగళసూత్రం తప్ప ఒంటిమీద మరేమీ బంగారం లేదు — కాళ్ళకి మట్టెలు వెండివి!!

ఒకే పెట్టెలో దంపతులిద్దరి బట్టలూ సర్దింది అమాహ్యా?

అక్క అశ్విని తాము తెచ్చుకున్న వెండి మరచెంబు చెల్లెలికిచ్చి—



## ప్రకృతి బ్యాంక్

“తండ్రి” గురించి వ్యాస రచన పోటీ నిర్వహించింది ఓ స్కూలు. ఓ గడుసు కుర్రాడు తన వ్యాసంలో తండ్రిని “పిల్లలకు ప్రకృతి ప్రసాదించిన బ్యాంకే తండ్రి”గా నిర్వచించాడు.

—జోకర్ (హైదరాబాద్)

''దంపతులు కలల్లో మునిగిదీన్ని మర్చిపోతారేమో—

ఓ ఇనప గొలుసు కూడా ఇవ్వనా'' అంటూ కళ్ళనీళ్ళతో బుగ్గమీద ముద్దెట్టుకుంది?

''అక్క'' — బావురుమంది అమాహ్య.

''అమా — సాయంత్రానికి నేను వెళ్తాను — మళ్ళీ ఎప్పుడో— తడవ తడవకీ వస్తే మర్యాదగా వుండదు — ఏదన్నా విశేషముంటే ఉత్తరం వ్రాయి''—

కొంటెగా వెయి గిల్లింది!

అమాహ్య అందరి కాళ్ళకీ మొక్కి బండెక్కింది!

మంగళ ఎదురొచ్చింది — మంగళకరం అంటూ?

రైలుస్టేషను దగ్గరాగిన ఎడ్లబండిలోంచి దిగుతున్న అమాహ్య—

ఒక్కక్షణం నివ్వెరపోయింది!

అంత ఎండలో ఆమెకు వెన్నులో చలిపుట్టింది!

ఎదురుగా పటేలు కొడుకుకాంతి, అతని స్నేహితులిద్దరు, చేతిలో పళ్ళబుట్టలు!

''ఏం కాంతయ్యా — తోడొస్తున్నావా''—

కేశవచిత్తుడు, బండి దిగటంతో సాయం అందించిన కాంతితో అన్నాడు.

''లేదు చిన్నయ్యవారూ — మనవూరి దంపతులు తొలి ప్రయాణం గదా అందుకని''—

మాటలు దొరక్కనసిగాడు! చిర్నవ్వుతో!

అది అతని స్వభావం, అధిగమించాలన్న ప్రయత్నం అవధులు దాటకుండా?

మరో పావుగంటకి రైలు ఆగిందా ఆగ్నేయపురంలో

కేవలం రెండే రెండు నిమిషాలు!

గబగబా కేశవచిత్తుడు, అమాహ్య జనరల్ కంపార్ట్మెంట్లో ఎక్కారు!

కేశవచిత్తుడి చేతికి పెట్టె అందించాడు కాంతి!

''వెళ్ళొస్తాం కాంతయ్యా''—

''క్షేమంగా రండయ్యవారూ''—

కాంతి తాను తెచ్చిన పళ్ళబుట్ట అమాహ్య చేతికందిస్తూంటే ఆమె ఎడమచేతి వేళ్ళు తగిలాయి!

మబ్బుల్లా మెత్తగావున్న ఆ తీగెలు—

కాంతిలో బడబాగ్ని తాకిన భయాన్ని కల్గించాయి?

కళ్ళెత్తి చూడలేక తలొంచుకునే

''దూర ప్రయాణం — జాగ్రత్త''

ఏ సంబోధనా లేకుండా కాంతి పలకటం అంతటి హడావిడిలోనూ అమాహ్య గమనించింది!

రైలు కదిలింది — గతంలోకి జారిపోయిన గుర్తులా!

విడిచేసిన కోకలా పడిలిన పొగవంక చూస్తూ వెనక్కి తిరిగారు కాంతి, అతని స్నేహితులూ!

మెల్లిగా ఊర్లోకి నడిచి వచ్చేసరికి వారికి శివచిత్తుడెదురొచ్చాడు.

"ఏరా కాంతయ్యా అంపకాలు పెట్టొచ్చావా?"

ఆ ప్రశ్నకి, బాణం తగిలిన పీనారేకులా గిలగిల్లాడాడు!

"చిన్నయ్యవారూ — మేం రైలు స్టేషను దగ్గర్నించి"—

"కేశవుడు మరదలూ ఊరెళ్తుంటే మీరు పళ్ళబుట్టలు కావ్కలు పట్టుకెళ్ళారు — ఏరా?! వారినలా ఇద్దరినీ పంపించటం మా ఆచారమని ఊరుకున్నాంగానీ — తోడెళ్ళలేకనా"—

"అయ్యవారూ మీకెలా తెల్సిందండీ"—

అప్పుడే ఈ విషయం శివచిత్తుడిదాకా ఎలా చేరిందన్న ఆశ్చర్యం కాంతి కళ్ళలో మెరిసింది.

"చిటికెనవేలు ఏం చేస్తుందో బొటనవేలుకి తెలీదా ఏంరా? ఈ సంగతి రాతిగుండెవాడ్ని నాదాకానే వచ్చింది — పెద్దయ్యవారికి ఉప్పందుతే — మీ తలలు తెగిపోతాయి జాగ్రత్త"—

హెచ్చరిస్తూనే ముందుకు కదిలిపోయాడు—

మొక్కజొన్న చేలో గుడ్డిగా నడిచిపోయిన దున్నలా—

కాంతి గుండెలవిసిపోయాయి!

మెల్లిగా కాళ్ళీడ్చుకుంటూ నడక సాగించారు.

"వద్దంటే విన్నావా! వూరి మర్యాద చిన్నయ్యవారి ఆదోరంటే గౌరవం అన్నావు — ఇప్పుడు చూడు నిప్పులు తెచ్చి ఒళ్ళో పోసుకున్నావు"—

కాంతి స్నేహితులు అతన్ని దెప్పిపొడిచారు!

మవునం, కాంతి భాష అయింది—




## చీమకళ్ళు

మన సృష్టి ఎంతో విచిత్రమైనది! స్వయం రక్షణ కోసం ప్రతి జంతువుకూ... అందుకు అనుకూలమైన అవయవాలూ... తెలివితేటలు ఉంటాయి! ఉదాహరణకు చీమనే తీసుకొందాం! అతి చిన్న శరీరంతో అది తమాషాగా ఉంటుంది. తన చిన్న మెడను తిప్పి దిక్కులు చూడలేకపోవటంవల్ల దానికి రెండువందల కళ్ళను ప్రకృతి ప్రసాదించింది! అంటే చీమ తన కళ్ళతో కదలకుండా అన్నివైపులకూ చూడగలదన్నమాట!

—జూపిటర్

వేకువలో నక్షత్రకాంతిలా, కాంతి వెలవెలబోతూ కదిలాడు.
అదేరోజు సాయంత్రం అశ్విని వేరే రైలెక్కి హైదరాబాదు చేరుకుంది!
చుట్టాలు కూడా పక్కలు సర్దేసుకున్నారు?
సిద్ధాన్తిగారిల్లు — పీల్చింకిపోయిన ఇసుక దిన్నెలా వుంది!
అయినా ఉదయించటం మానని సూర్యుడిలా—
పూజావిధులు యధాప్రకారం జరుగుతూనే వున్నాయి!
శివచిత్తుడు — బండి చక్రంలా తన చిత్తంతో నిమిత్తం లేకుండా — పొలంలో బావిని పూరించి దానిమీద గుడికి పునాదులు లేపించాడు!
అతనాపనిలో పదిరోజులు గడిచిపోయిన విషయాన్ని గమనించనేలేదు, రాలిపోతున్న ఆకుల్ని కొమ్మలెక్క పెట్టనట్టు!
ఆగ్నేయపురం గ్రామం యావత్తూ తమ శక్తికొద్దీ తృణమో పణమో ఆ పనికి సాయపడ్డారు.
ఆ పదిరోజుల కాలం అనూహ్యని కేశవచిత్తుడిని ఆరావళి పర్వత శ్రేణుల్లో వున్న శాంబరీ ఆలయంవున్న కుగ్రామం దగ్గరికి చేర్చాయి!

రైలు ప్రయాణం మూడురోజులు! రెండు రైళ్ళు మారి చేరారు! దోడిల్‌పూర్ రైలుస్టేషన్లో దిగి 'ధింపా' గ్రామం చేరుకోటానికి బస్సులో ఒకరోజు ప్రయాణం—
అక్కడినుంచి బండిలో సాగింది వారి యాత్ర!
ఆరావళి పర్వతపాదంలోవున్న అరవైపాకల సమూహం హోమాపూర్ గ్రామం!
అక్కడ చేరుకోంగానే అనూహ్య, అలసటతో మరి కదల్లేనని ఆగిపోయింది!
'ఏమైంది అనూహ్యా — ఇంక ఒక్క పూట శ్రమే - కొండపైకి వెళ్తే అక్కడే చిన్న సత్రంవుంది మనం విశ్రాంతిగా వుండొచ్చు''--
కేశవచిత్తుడి అన్నిరోజుల సాన్నిహిత్యంలో కూడా అనూహ్యని, చెట్టుపాదుకి చిటారుకొమ్మకీ వున్న సామీప్యాన్నే చూపించాడు.
అదే అర్థంగాలేదు అనూహ్యకి!
హోమాపూర్ దాదాపు రాజస్థాన్ సరిహద్దుల్లో వుంది!
మరీ మొత్తం గ్రామానికే ఒకటో రెండో వీధి దీపాలున్న కుగ్రామం! భాష పూర్తిగా మోటు రాజస్థాన్?
అనూహ్యకీ, కేశవచిత్తుడికీ ఏమాత్రం అర్థంగాని ధ్వని ఆ భాష!
అనూహ్య ఆ గ్రామం మొదట్లో కాలిబాట పక్కగావున్న మైలురాయి మీద కూర్చుండిపోయింది — తల కడుపులో దోపుకుని!
''అనూహ్యా — ఇంతదూరమొచ్చి ఇక్కడిలా చేస్తే ఎలా?!''
''లేదండీ — నేను కదల్లేనని కాదు — రాకూడదు''—




ఒక్కొక్కమాటనీ ప్రాణాలు ఒలుస్తున్నట్టు పలికింది.
"రావాలనే గదా నాన్నగారు పంపించింది"–
కేశవచిత్తుడు విభ్రముడై అన్నాడు!
"అయ్యో వారి మాటకాదనటం కాదండీ – నేను మైలపడ్డాము అందుకని"–

అమాహ్యా తన ఇబ్బందిని అతి ఇరకాటంగా చెప్పింది!

పడతులపట్ల ప్రకృతి నియమించిన కఠోర నిర్బంధం అది!

ఆ మాట విని కేశవచిత్తుడు, పిండిన తడిగుడ్డలా అయిపోయాడు!

"మరెలా — మూడ్రోజులు ఎక్కడుంటాం — నీతో గుడికెళ్ళకూడదుగదా"—

అతన్లో ఆకాశంలో నక్షత్రాలన్నీ ప్రశ్నలు —సందేహాలు సమస్యలు—

అన్నిటికి — అమాహ్యా అభ్యర్థనగా చూసే చూపొక్కటే సమాధానం.

ఓ అరగంట అయోమయం తర్వాత —

హోమాపూర్‌లో మాట్లాడే మాండలికంతో సంబంధం లేని సంజ్ఞా సంకేతాలతో—

ఆ గ్రామ ముఖియా ఇల్లు కనుక్కొని అక్కడికి చేరుకున్నారు!

అమాహ్యాకి అడుగులు పడటం, ఎడారిలో తామరపూలు పూయించే ప్రయత్నించేలా వుంది!

అతికష్టంమీద ముఖియా ఇంటి పెరట్లో మరి ఆడాళ్ళ సాయంతో మూడు సాయంత్రాలూ వెళ్ళబుచ్చింది.

ఆ మూడు రోజులూ అమాహ్యా కేశవచిత్తుడు ఎదురెదురుగా మాట్లాడలేదు!

ముఖియా ఆదరణ ఆప్యాయతకి అమాహ్యాకి మానవత్వం మీద, సమాజ సంస్కృతిపైన గొప్ప నమ్మకం పెరిగింది!

అయితే అమాహ్యా, గుంజకట్టిన దూడలా, ఆ పెరట్లో వున్న గదిలాంటి పాకదాటి రాకపోవటం తన బట్టలు ఎవరైనా ముట్టుకోనివ్వకపోవటం—

తన కంచం తినగానే కడిగి బోర్లించడం—

హోమాపూర్‌లో వున్న అరవై గుడిసెవాసుల స్త్రీలకి గొప్ప వింతగా అన్పించి—

అమాహ్యాని — పురాతన వస్తువుని చూసినంత వినమ్రతతో చూసారు!

ఆ మూడు రోజులూ, కేశవుడికి పనేలేదు — వదిలేవి వంతెన్లా! ముఖియాకి నమస్కరిస్తూ నాల్గోరోజున బయద్దేరబోయేముందు

"ముఖియాగారు మీ రుణం తీర్చుకోలేనిది విలువ కట్టలేం గాని ఇది వుంచండి"—

కేశవచిత్తుడు ముఖియా చేతిలో వంద రూపాయలుంచబోయాడు!

అంతే!

అప్పటిదాకా హుక్కా పీలుస్తున్న ముఖియా కోపంగా లేచి —

"అతిథి దేవోభవ"—

అని వెళ్ళి పోయాడు హుక్కా విసిరికొట్టి!

కేశవుడి మనసు వరదలో విస్తరాకులా వణికింది!

వారి ఆదరణకి చేతులెత్తి మొక్కుతూ, ముఖియాకి ముఖం చూపించలేక వారి ఆడాళ్ళకి

చెప్పి సెలవు తీసుకుని కొండపైకి బయల్దేరారు!

కాలి నడక!

ఆ దారి అతి తక్కువగా వాడుతూ వుండటంవల్ల పిచ్చిమొక్కలు ఎక్కువగా, మతిస్థిరంలేని వాడి ఆలోచనల్లా పెరిగాయి!

రెండుగంటల ప్రయాణ తర్వాత ఆ ఆలయం చేరుకున్నారు!

శిథిలాలయం అది! సున్నం రాలిపోయి, జాజిరంగు వెలిసిపోయింది!

రాతి మంటపం బీటలు వారింది!

గుడి తలుపులు మూసివున్నాయి — లోపల దీపం మటుకు వెలుగుతోంది-

గుడి ప్రాకారంలో ఒక మూల రెండుగదుల సత్రం వుంది.

ఆ తలుపులకి తాళం లేదు — కాని అంత శుభ్రంగా లేవు.

ఎత్తు అయిన కొండమీదుండటం వల్ల—

చల్లటి గాలివీచి, అక్కడి వాతావరణానికి

అలౌకిక ప్రశాంతతని కల్గిస్తున్నాయి—

ఒంటరి బాటసారికి, ఈలపాట వోటివెంట ఓదార్పునిచ్చినట్టు!!

అమాహ్యా—

తిరుగుతున్న బొంగరంలా అంతా కలయజూసి వచ్చింది!

[illegible]దచిత్తుడు మండపంలో ఓ స్తంభానికి ఆనుకుని అలసటగా కళ్ళు మూసుకున్నాడు!

అమాహ్యాకి ఆ భంగిమ ఎంతో హృద్యంగా, ఆహ్వానింపుగా కన్పించింది.

తన చేతిలో వున్న వెండి మరచెంబు, పెట్టె ఒకపక్కన పెట్టి—



మెల్లిగా కేశవచిత్తుడి దగ్గరికి చేరింది.

అనూహ్య పెదవులు వణుకుతున్నాయి.

సన్నటి తీగెలాంటి జ్వాల వెన్నులోంచి పుట్టి మెదదాకా పాకింది.

ఆ వేడిమికి, ఆమె తేలికైన మేఘంలా తేలిపోయేట్లు చేసింది. తనని తాను అదుపులో పెట్టుకోవాలన్న వూహని తట్టుకోలేకపోయింది.

అంతే!

ఒక్కసారిగా, జలపాతం కొండమీది నుంచి దూకినట్టు.

అనూహ్య—కేశవచిత్తుడిపైకి ఒరిగి—

అతని పెదవుల్ని తన పెదవుల్తో గాఢంగా—ఒత్తి చుంబించింది.

పులదండలో గుత్తిలా గుచ్చిన పూలలా ఆ పెదాలు పెనవేసింది.

ఇదంతా ఓ లిప్తకాలంలో— మంచి భావం మెదిలి కరిగినట్టు జరిగింది.

అయితే కేశవచిత్తుడు వులికిపడి లేచాడు—

ఇసకదారిలో నడుస్తున్నవాడి కాల్లో తుమ్మముల్లు గుచ్చుకున్నట్టు.

ఏమిటిది అనూహ్య — గుళ్ళో నా మరీ అడ్డూ అపు లేకుండా—

ఒంటిమీద బల్లి పడితే విదిలించినట్టు ఒక్కతోపు తోసాడు.

అనూహ్య వెనక్కి వెల్లకిలా పడబోయి ఎడమచేయి నేలకి తాటించి నిలదొక్కుకుంది.

ఆకాశం పైనుంచి నేలమీదికి తోసేసిన నల్లమట్టి ముద్దలా చితికిపోయింది అనూహ్య మెదడు!

ఆ విభ్రమనుంచీ తేరుకోవడానికి ఆమెకి కనీసం అరగంట పట్టింది!

అంతలో సూర్యుడు బాగా నడినెత్తిపైకి వచ్చాడు!

కేశవచిత్తుడు, వదిలేసిన చెప్పులా అనూహ్యని అక్కడే విడిచి ఆ గుడి ప్రాంగణంలో ఉన్న రెండు గదుల సత్రంలో విడిదికోసం వెతుకుతూ వెళ్ళాడు.

అనూహ్య — ఆకలితో — అంతకన్నా అవమానంతో రగిలిపోయింది!

తనంటే అసహ్యమా?

ఏవగింపా? జుగుప్సా?

పట్టణంలోనే తన అందాలకి ఎంతోమంది పట్టంకట్టేవారు ఆ అందం పట్ల తన సొంతదనం ఎవరన్నా దోచుకుంటారేమోనన్న అసూయ?

అతి నిష్ఠాగరిష్ఠుడా? తనపట్ల అయిష్టుడా?

ఏదీ అర్థంగాలేదు—

పుల్లలన్నీ పీకేసిన పిచ్చిక గూడులా అయింది అనూహ్య మనసు.

ఆ అంతర్మథనంలో అల్సిపోయిన అనూహ్య కొండెక్కిన నిప్రాణవల్ల పెట్టెమీద తలపెట్టి—

దణ్ణెంమీద ఆరేసిన చీరెలా పడుకుంది!

ఓ గంట తరువాత కేశవచిత్తుడు— కొన్ని పొట్లాలతో ఆ సత్రపు గది తాళం చెవితో వచ్చాడు.

రాలిన పూవులా ఆదమర్చి నిద్రపోతున్న అనూహ్యని తట్టిలేపి—

"ఏమిటీ మొద్దునిద్ర — ఇంత ఇది తిను — ఆ గది తాళం తీసి వస్తాను"

చాలా యాంత్రికంగా చెప్పి తను ఆ గది వైపు వెళ్లాడు.

అనూహ్యలో ఆకలి దావాగ్నిలా రేగుతోంది—

కాని—

వ్రకోషం సముద్రపు అలలా పొంగి, ఆ పొట్లాల్లోంచి వస్తున్న ఘుమఘుమల్ని పక్కకి తోసింది—

కేశవచిత్తుడు వెనక్కి వచ్చి చూసి—

"ఆకలిగాలేదా — అలా వదిలేసావ్ — పద ఆ గదిలోకి వెళ్దాం"— అంటూ పెట్టె పట్టుకు కదిలాడు!

అతనికి తన చౌరవ వచ్చినట్టు లేదనుకున్న అనూహ్య తన తొందరపాటుకి తనవే తిట్టుకుంటూ—

"గదులుండగా గుడి మంటపంలో గడ... పడటం తప్పే" అనుకుని సర్దుకుంది!

ఆ సత్రం గది కాస్త శుభ్రంగానేవుంది!

అక్కడున్న చీపురుతో కసువు వూడ్చి ఆ గుడి ప్రాంగణంలో వున్న చిన్న కొలనులోవున్న పాచినీళ్ళు తెచ్చి ఆ గది కడిగింది? ఆకుల్ని దోనెలా తయారుచేసి!

ఆపనంతా అయేసరికి ఓ అరగంట పట్టింది!

అంతసేపూ కేశవచిత్తుడు మూసివున్న గర్భగుడి ముందు కూర్చుని జపం చేసుకుంటున్నాడు!

అనూహ్య పూర్తిగా అలిసిపోయింది!

అప్పుడు కేశవచిత్తుడు వస్తూ చేతిలో కొన్ని పూలు తెచ్చాడు!



## జిరాక్స్

రఘు అందించిన ప్రేమలేఖను చూసి అడిగింది రమ —

"ఇది జిరాక్స్ కాపీలా ఉందేంటి?"

"లా ఉండటమేంటి? జిరాక్స్ కాపీనే!"

"మరి ఒరిజినల్?"

"లలితకిచ్చా..." చెప్పి నాలుక్కరుచుకున్నాడు.

— ఎం.రాధాకిషన్ (సికిందరాబాద్)

ఆ పూలు అప్పటిదాకా అతని దోసిలిలో అంజలి ఘటిస్తూ వున్నవే! ఆ గుడి చుట్టుపక్కల మొల్చిన మొక్కలవే అవి!

''అనూహ్యా — ఇదో ఈ ప్రసాదం తీసుకో''

పూలు అందించాడు!

అందుకుంటున్న అనూహ్య కళ్ళు సూర్య కిరణాలు పడ్డ వజ్రాల్లా తళుక్కుమన్నాయి!

''మీరేం తినరా?!''

అనూహ్య పలుకులు ఆర్ద్రంగా, ఆప్యాయంగా ధ్వనించాయి తేనెపట్టులోంచి తేనెలూరిన ట్టు!

కేశవచిత్తుడు ఆ గది శుభ్రంగా కడిగి, తుడిచి, గుళ్ళో దొరికిన సున్నపురాళ్ళ పొడితో ముగ్గేసి వుండటం చూసి — అనూహ్యకి — ఏ స్థితిలోనైనా సర్దుకోగల ప్రజ్ఞత వుందని ఆనందపడ్డాడు.

ఆ మాటే పైకన్నాడు.

''అనూహ్యా — నీకు జలబిందువులా ఎలాంటి పాత్రలోనైనా ఇమిడే తత్వం వుంది సుమా''—

మెచ్చుకోలుగా అనూహ్య తల నిమిరాడు!

అది చాలు, ఆ మంచు ఘనీభవతత్వం కరిగి వరద రావటానికి కేశవచిత్తుడ్ని, అనూహ్య అతని ఒళ్ళోకి ఒరిగిపోయి అల తీరాన్ని తడిపేసినట్టు పెనవేసింది!

కేశవచిత్తుడు, అనూహ్యని అలానే పొదవి పట్టుకుని కాసేపు తల నిమురుతూ, చెంపలు సవరిస్తూ వుండిపోయాడు!

ఎండలో ఎంతో దూరం పరిగెత్తిన వాడికి చెట్టునీడ దొరగ్గానే అలసట ఎక్కువైనట్టు—

కేశవచిత్తుడి ఒళ్ళోనే తలపెట్టుకుని — అనూహ్య

అతను తినిపిస్తున్న, పొట్లాల్లోని పెరుగన్నం, పులిహోర తింటూనే నిద్రపోయింది!

కేశవచిత్తుడు అలానే గోడకానుకుని నిద్రపోయాడు!

మెళుకవ వచ్చేసరికి—

సాయం సంధ్య జారి చీకట్లు ముసురుకుంటున్నాయి!

ముందుగా అనూహ్య లేచింది!

ఆమెకి శతకోటి సహస్ర దివ్వెల వెలుగు చుట్టుకున్నట్టుంది—

అప్పుడే ఉదయిస్తున్న జాబిల్లి పూర్ణబింబాన్ని చూస్తే?

ఆరోజు పౌర్ణమి!

తామిద్దరే—

ఏ అవాంతరంలేని ఏకాంతం!

ఆ గదిలో వున్న స్విచ్ విరిగిన లైటు వేసింది—
గదంతా పచ్చటి వెలుగు పర్చుకుంది—
ఆ మసక కాంతి ఆమెలోని తమకాన్ని తట్టిలేపింది.
కేశవ చిత్తుడికి తన కదలిక భంగం కల్గించకుండా, బరువైన పుస్తకాల అడుగునుంచీ కాగితాన్ని లాగినట్టు జాగ్రత్తగా లేచి— గదిబైట కొచ్చింది.
అప్పుడుగాని అనూహ్య గమనించలేదు.
ఆ గుడివున్న కొండకి అవతలివైపు చిన్న నది పారుతోంది ఆ నదిలోకి మెట్లున్నాయి—
వికసిస్తున్న జాబిలి వెలుగు ఆ నీళ్ళ మీదపడి—
వెన్నెల పరుపులు పర్చినట్టనిపించింది అనూహ్యకి
వెంటనే—
గదిలోకెళ్ళి పెట్టెతీసి పెళ్ళినాటి మధుపరకం తీసుకుని ఆ నదిలో స్నానానికెళ్ళింది!
అనూహ్యకి వెన్నెల్లో స్నానం చేసినట్టుంది.
ఎవరూ లేని ఆ ఏకాంత స్థలంలో అప్పుడే రెక్కలొచ్చిన పక్షిలా హాయిగా, ఆనందంగా జలకాలాడి, గట్టుమీదే తడి చీరె మార్చి మధుపరకం కట్టుకుంది.
అనూహ్య తెలుపు—
వెన్నెల తెలుపు—
ఆమె కట్టిన మధుపరకం తెలుపు
ఇన్ని తెలుపులకి తెల్లదనమే తెల్లబోయినట్లైంది!
తడిచీర పిండి మెట్లెక్కివచ్చిన అనూహ్యకి అప్పటికే కేశవచిత్తుడు— పట్టుబట్టలు కట్టుకుని గర్భగుడి తాళంతీసి దీపం వెలిగించి— ధ్యానం చేసుకుంటూ కనిపించాడు!
తడి జడకి తువాల పిడప చుట్టుకున్న అనూహ్య— తన ఆలస్యానికి చలించింది.
తను కూడా వెళ్ళి గుళ్ళో దేవికి సాష్టాంగ పడింది!
ఆ పూజ ఓ గంటసేపు సాగింది!



## చాంగ్ ఫ్యామిలీ

మనం రకరకాల ఇంటిపేర్లను వింటూ ఉంటాం! మన రాష్ట్రంలో లెక్కలేనన్ని ఇంటిపేర్లు ఉన్నాయి. అసలు ప్రపంచంలో అత్యధిక ప్రజలు కల్గివున్న ఇంటి పేరేమిటో తెల్సా?
చాంగ్! చైనాలో 'చాంగ్' అనే ఇంటిపేరు ఏడున్నర కోట్ల మందికి ఉందట. ఇదే ప్రపంచరికార్డని వారు చెప్పుకొంటున్నారు. కంగ్రాట్స్ టూ చాంగ్ ఫ్యామిలీ!

— జూపిటర్.

అమూహ్యకి— అసహనం ఆకాశంలా అనంతంగా పెరుగుతోంది.

జాబిల్లి పూర్తిగా శ్వేత సముద్రాన్ని నిర్మించాడు పైన!

'త్రిపాదూర్ధ్వ ఉదిత్పురుషః పాదోస్యేహాభవత్పునః
తతో విష్వఙ్వ్యక్రామత్ సాశనానశనే అభిః—

వేద మంత్రాన్ని కనీసం వందసార్లు జపించి— కేశవచిత్తుడు తీర్థం తీసుకుని, అమూహ్యకిచ్చి లేచి గుడి తలుపులు తాళంవేసి స్వ తం గ[illegible]లోకి వచ్చాడు!

వెనకాలే వచ్చిన అమూహ్య ఆ గదిలోపు[illegible] [illegible]ళ్ళు, ఫలహారాలు గిన్నెల్లోవున్న వెచ్చని అన్నం కూరలు చూసి ఆశ్చర్యపోయింది!

"ముఖియాపంపించారు మనకోసం— ఆ శాంబరీ ఆలయ వ్యవస్థాపకులం కదా మనమంటే అంతులేని గౌరవం"—

కేశవచిత్తుడు ఆమె ఆశ్చర్యానికి సమాధానం చెప్పాడు.

"అంటే మన ఏకాంతానికి భంగమే వుండదన్నమాట"—

అమూహ్య పొంగిపోతూ అన్నది.

"ఏతావానస్య మహిమాతో జ్యాయాంశ్చ పూరుషః
పాదోస్యవిశ్వాభూతాని త్రిపాదస్యా మృతందివి"

కేశవుడు శ్లోకం చదివాడు!

"ఏమండీ ఈ ఏకాంతంలో వేదాల వేదనెందుకండీ"—

గోముగా అడిగింది అమూహ్య!

"ఏకాంతం అన్నది నీ మానసిక స్థితి— అన్ని వేళలా భగవంతుడు మనల్ని అవలోకిస్తూనే వుంటాడు"—

"ఇప్పుడుకూడాన"— అంటూ చటుక్కున కేశవచిత్తుడ్ని బుగ్గలమీద ముద్దెట్టుకుంది!

"వూ"—

మెల్లిగా నివారించాడు!

మాపుడు వేల్తో అన్నం వడ్డించమన్నట్టు!

అమూహ్య అంటించిన తారా జ్వాలా ఆ ఆరగింపుసేవ పూర్తిచేసింది.

ఆప్యాయంగా తనే కలిపి కేశవ చిత్తుడికి గోరుముద్దలు తినిపించింది!

ఆ తర్వాత అన్నీ సర్దేసింది.

కేశవ చిత్తుడు తేప్పి కూర్చున్నాడు— అభిషేకించిన శివలింగంలా! అమూహ్య విప్పారిన పుష్పంలా.

సెలయేటి అలలా నవ్వుతూ అతన్ని తాకింది!

కేశవచిత్తుడు అమూహ్యని దగ్గరికి తీసుకున్నాడు.

గాలికి ఎగిరిన వుత్తరీయాన్ని భుజాలచుట్టూ కప్పుకున్నట్టు?
ఆ దగ్గరితనంలో స్పందన లేదు—
ఇటికలు ఒక దానిపక్కనొకటి పేర్చినట్టుంది!
అనూహ్యలో అగ్ని యజ్ఞం చేస్తోంది—
జ్వాల బడబానలంలా రేగింది!
వెన్నెల్లో జివ్వుమంటున్న చలిగాలి!
ఎత్తయిన కొండపైని ఏకాంతం!
కేశవచిత్తుడ్ని అనూహ్య రెండుచేతుల్తో చుట్టేసింది సివంగి, దుప్పిపైన దూకినట్టు!
అతన్ని వూపిరి సలపకుండా ముద్దుల్తోముంచెత్తింది.
నుదురు, పెదాలు, చుబుకం, గుండెలు, అన్నీ— ఆ వానలో తడిసిపోయాయి!
ఆ వరద లేసింతర్వాత అనూహ్య అలా సోలిపోతున్నట్టు కేశవచిత్తుడిపైకి వాలిన అనూహ్య, అప్పటికే సగం వివస్త్రగా వివశగా వుంది—
ఆ ఆవేశానికి ప్రతిస్పందన లేని కేశవచిత్తుడి ధోవతిని లాగేయబోయింది—
అంతే—
ఆమె ఆశలమీద అశనిపాతం పడింది—
పడతి పదుమగుండెల మీద పిడుగుదూకింది!!!
"అనూహ్యా ఏంటిది అసభ్యంగా నాకిలాంటి పన్లంటే ఏవగింపు" కేశవచిత్తుడు అనూహ్యని ఒక్క తోపుతోసాడు!
"ఏమండీ"—
బిత్తరపోయిన అనూహ్య, కుప్పకూలిన పుస్తకాల దొంతరలా వెనక్కి పడింది!



కేశవచిత్తుడు లేవబోయాడు!

"నేనండీ మీ భార్యనండీ— నన్నెందుకు తోసేస్తున్నారు"—

"దగ్గరికి తీసుకోలేనుగనుక"—

"అంటే"—

అనూహ్య ప్రాణాలు శిలామయమైనాయి.

గుండెలు విపరీతమైన భయంతో సుడిగాలికి ఊగిపోయే ఎండుటాకులా రెపరెపలాడాయి!

"అగ్రజస్పర్శ జరిగినా"—

"జరిగిందండీ— నేను వారి పాదాలు స్పృశించాను — స్పర్శ నియమం పూరించాను" అనూహ్య బెదురుబెదురుగా చెప్పింది!

"అందుకే ఈ ఘోరం జరిగింది— నికృష్టురాలా పాదాలు తాకి స్పర్శ జరిగిందని అబద్ధం చెప్పావా— అందువల్లే నువ్వు మైలపడి మూడ్రోజులు బైటున్నావ్"

ఆవేశంతో వూగుతున్నాడు కేశవచిత్తుడు.

"మీరేమంటున్నారో నాకర్థంగావట్లేదండీ"—

"అన్నయ్య నిన్ను పూర్తిగా తాకుంటే ఈపాటికనలు నువ్వు మాతృత్వపు మార్గంలో వుండే దానివి— నీ మాయ మాటలతో మోసంచేసి, నియమాన్ని వుల్లంఘించావు, నన్నునల్గురిలో నవ్వులపాలు చేసావు"—

"నేను మీ భార్యనండీ— మీకు చెందుతాను, మీపొందులేకపోతే నగుబాటవుతానుకానీ"—

"నీ బొంద— నా పొందుతో నువ్వు పొందేది ఏముంది—

గాల్లో గీతలు గీసినట్టు "కేశవచిత్తుడు లేచి గది దాటబోయాడు!

అనూహ్యకి అప్పుడర్థం అయింది. తాను కట్టుకున్నది— తన తమకం తీర్చే మగాడ్ని కాదు. తనకి కేవలం వైవాహిక స్థానం ఆపాదించే ఆకారాన్ని! మగతనం లేని మొగుడ్ని!

అంతే!

అనూహ్యలో ఆడపులి ఆవులించిలేచింది! గాండ్రించింది. అక్కడున్న గిన్నెల్ని, పళ్ళాల్ని ఒక్కతోపుతన్ని లేచి నిలబడింది.

"ఏమండీ— మీ గురించి మీకు తెల్సుండీ నామెళ్ళో ఈ వురెందుకు బిగించారు?!" గర్జించింది అనూహ్య.

"... ...."

కేశవుడు గోడక్కొట్టిన చిత్తరువులా నిలబడ్డాడు.

"నల్గురిలో మగాడుగా చెలామణీ కావటానికి నదురు పిల్లని బలిపెడతారా? ఎవరిచ్చారీ హక్కు మీకు"



అమాహ్యా అరుపులు ఆ చిరు వెలుగులో వురుముల్లా వున్నాయి.

"వంశోద్ధారణకి"— కేశవచిత్తుడు వణుకుతున్నాడు.

"మీ చేతగానితనానికి, అదో మేలిముసుగు— మీలో వున్న లోపం లోకానికి తెలీకుండా దాచేందుకు శాస్త్రమని, శాసనమనీ, వేదమని వుపాసననీ నన్ను వుచ్చులో బిగించారు. మా

కటిక పేదరికం మీకు సాకుగా దొరికింది. మమ్మల్ని పుద్ధరిస్తున్నట్టు అందరిముందూ నాటకం— అసలు రహస్యం బైటపడకుండా ఈ తెరలడ్డం— ఎందుకండీ ఈ కిరాతకం''

అనూహ్య ఆగ్రహ వాగ్బాణానికి కేశవ చిత్తుడు కొంతసేపు దిమ్మెరబోయాడు, సమ్మెట దెబ్బలు తిన్న సీనారేకులా!

''ఈ తాళి మన సంప్రదాయానికే ఎగతాళి— మీ లోపం మీ వాళ్ళందరికీ తెలును. అయినా నన్ను కళ్ళకి గంతలు కట్టి బగ్గీకి బిగించే గుర్రంలా వాడుకున్నారు. మీరు, బావగారు, మావగారు—''

అనూహ్య మాట పూర్తిగాకముందే ఆమె చెంప ఛెళ్ళు మంది ఆ దెబ్బ కూడా చాలాగట్టిగా తగిలింది.

తన్నిన బంతిలా పడింది నేలమీద.

''మగతనం లేని మగాడివి నువ్వింతకన్నా ఏం చెయ్యగలవ్? నీ అన్నకి నన్ను అర్పించి— వేదాలు వల్లిస్తావ్'' వెక్కిళ్ళ మధ్య నేలకి తలకొట్టుకుని బిగ్గరగా ఏడుస్తూ పడిపోయింది.

కేశవచిత్తుడు, చితికిన మనసుతో గుళ్ళోకి వెళ్ళి కూర్చున్నాడు. ఆ రాత్రి అక్కడి వెన్నెల— వెలిసిపోయిన సున్నంలా వుంది.

అనూహ్య—

అలా ఏడ్చి ఏడ్చి నేలమీదే నిద్రపోయింది! ఏ ఆడపిల్లా వూహించని రాత్రులు అనూహ్యకి ఎదురవుతున్నాయి! మర్నాడు పొద్దున—

రాత్రంతా అలానే పడున్న అనూహ్యని తట్టిలేపాడు కేశవచిత్తుడు!

ముళ్ళపంది రాసుకుంటే కలిగే గగుర్పాటు, జుగుప్సతో అనూహ్య మొఖం తిప్పుకుని అటువైపు తిరిగింది.

''అనూహ్యా— నన్ను సరిగ్గా అర్థం చేసుకో— నీవన్న ప్రతిమాటా స్ఫటికంలా నిజం. కానీ అవసరం అటువంటిది— లే— లేచి స్నానం చేసివద్దాం''

చాలా అనునయంగా పలికాడు కేశవచిత్తుడు.

''నాకిక ఒకే స్నానం— నేను కంకాళంగా మారింతర్వాతే— లేదా నీ విధవనై ముండనైన తర్వాత''

అనూహ్య తన కోపాన్నంతా అలా వెళ్ళగక్కుతోంది! ఆమెను మెల్లిగా పట్టి లేపి నది దగ్గరికి నడిపించుకెళ్ళాడు. కేశవచిత్తుడి పట్టు విడిపించుకోవాలని ప్రయత్నించినా అనూహ్యని ఆవరించిన అలసట, నీరసం, ఎదురుతిరగనివ్వలేదు!

గొలుసు కట్టేసిన సింహంలా గింజుకుంటూ మెట్లదాకా నడిచి అక్కడ మొండికేసి కూర్చుండిపోయింది.

అనూహ్య నీవు వేదమంత్రాలుచ్చరిస్తూ పౌరోహిత్యం నెరపే వారింటి ఆడపడుచువి— అనవసరంగా ఆవేశపడ్తున్నావ్‌గానీ ఈ పద్ధతికి వేదామమతి వుంది తెల్సా."

కేశవచిత్తుదు అనూహ్య ప్రక్కన ఆ రాతిమెట్లపైన కూర్చుంటూ అన్నాడు. ఆమె ఘనీభవించిన శిలాజంలా వింటోంది! మనను, మేధస్సు, అన్నీ మొద్దుబారినై!

"మనం ఒక వ్యవస్థలో చేరేదాకా మన వ్యక్తిగత భావాలకి పూర్తి స్వేచ్ఛ వుంటుంది. ఆ తర్వాత ఆ వ్యవస్థ నియమాలకి లోబడి నడుచుకోవాలి"

కేశవచిత్తుదు పాఠం చెబుతున్న వాడిలా ఆగాడు.

"అనూహ్యా! రుగ్వేదంలో ఈ మీమాంశకు సరైన వివరణుంది. ఇమాంత్వమింద్ర మీడ్వః
సుపుత్రాం సుభగాం కృదు
దశాస్యాం పుత్రా నాధేహిపతి మేకాదశం కృధి
దీనర్థం నీకు తెలీదన్న భావంతో వివరిస్తాను.


వివాహిత స్త్రీ తన పతితో సంభోగించి సుపుత్రుడ్ని పొందాలి. అందుకు 'ఏదైనా అవాంతరం కలిగితే ఆమె అతనుగాక మరి పదిమందితో నియోగం చెందేందుకు అనుమతి వుంది. అయితే ఇది కేవలం సంతానోత్పత్తి కోసమే పరిమితం"

కేశవుడు ఆగాడు తన మాటల ప్రభావం అనూహ్యపైన ఎంతటి ప్రభావాన్ని చూపించాయో చూద్దామని. హిమశిఖరం మీద మంచు కురిసినట్లుంది అనూహ్య.

"మరోమాట అధర్వణ వేదంలో ఒక శ్లోకంలో
అదే వృష్ణ్య ప్రతిఘ్నీహైది శివాపశుభ్యః సుయమా సువర్చాః
ప్రజావత్ వీరసూర్ దేవృకామాస్వోనేమ మగ్నింగార్హ్యం సత్యం సపర్య అని— దేవరుడి పతికి ప్రియంగా ప్రవర్తిస్తూ వేదపుత్రుల్ని కనమని ఆదేశించారు!

వేదమే అనుమతిచ్చిన సందర్భంలో నీకింక వేరే అనుమానాలు అనవసరం"

కేశవచిత్తుడి మాటల్లో తన వెనకాలున్న గుబురు పొదల్లో కదిలిన అలజడిని




## వాకింగ్ మెడిసిన్

ఉదయపు నడక అందరికీ మంచిది! ముఖ్యంగా వయసు పైబడ్తున్నవారికి మరీ మంచిది! నడుస్తున్నప్పుడు సమయం వృథా చేయకుండా ఏదో ఒకటి ఆలోచించవచ్చు! అందువల్ల రచయితలు, సంగీత కళాకారులు, చిత్రకారులకు ఖచ్చితంగా వాకింగ్ అవసరం! ప్రతిరోజూ వాకింగ్ చేస్తే ముసలితనం అంత త్వరగా రాదట! అలాగే అన్నం తినేముందూ, తర్వాత... కాసేపు నడిస్తే జీర్ణశక్తి చాలా బాగా ఉంటుంది! ప్రయత్నించి చూడండి!

—జూపిటర్

గమనించలేదు.

జడివాన లాంటి తన ధోరణి ఆపకుండా–

"అన్నిటికంటే మించి నీవు మాటల చాతుర్యంతో నాకు భ్రూణహత్య పాతకం అంటగట్టావ్"

అనూహ్య కళ్ళెత్తి చివ్వున చూసింది! పెళ్ళయిన తర్వాత మగ స్పర్శేలేదు. ప్రాణి పుద్భవించనే లేదు. అయినా నేను పసి ప్రాణిని చంపించానా?

అన్న ప్రశ్న ఆమె కళ్ళలో వెలిగింది.

"భారత కథలో పైలుదు తన శిష్యుడికి, ఋతుస్నాత అయిన తన భార్యని కలవమని శిష్యుడైన ఉదంకుడికి చెప్తూ, ఋతుస్నాత అయింతర్వాత కలవనిపక్షంలో అది భ్రూణహత్యకి ంద సమానం అని వివరిస్తాడు. అలానే యయాతి శుక్రుడికీ చెప్తాడు.

ఋతిమతియై పుత్రార్థము. పతిగోరిన భార్యయందు బ్రతికూలుండై–

ఋతు విఫలత్వము జేసిన యతనికి మరి భ్రూణహత్య యగునంద్రుతిథుల్–

సరిగ్గా అదే జరిగిందీ విషయంలో– అన్నయ్యతో నీవు సహకరించి వుంటే, ఈసారి నీకీ ఋతుస్నానం తప్పేది. నన్ను భ్రూణహత్యా పాతకంనుంచీ తప్పించేదానివి. ఇప్పుడు నూదు అన్ని విధాలా చేటు తెచ్చావ్. నీ అతి తెలివివల్ల"

కేశవచిత్తుదు మెల్లిగా లేచి మెట్లు దిగి నదివైపు నడుస్తూ మళ్ళీ వెనక్కి వచ్చి–

"ఆఖరిమాటగా చెప్తున్నాను. యజుర్వేదంలో అశ్వమేథయాగ ప్రాముఖ్యత వివరించే శ్లోకం వుంది.

గణానాంత్వా గణపతిగ్ం హవాను హే ప్రియయాణాంత్వా ప్రియపతిగేం హవో మహే నిధీనాంతావ నిధిపతిగ్ం హవామహే వసోమమ ఆహ మజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్ః అని.

రాజ్యక్షేమంగోరి, యాజమాని పత్ని అశ్వమేథయాగానికి వుపయోగించే అశ్వంతోటే సంభోగిస్తుంది–

ఇది అంతకంటే హేయమైందికాదు కదా– నేను నా కుటుంబానికి రాజుని. నువ్వు నా పత్నివి. నా గ్రామం నా రాజ్యం! దాని క్షేమం కోసం నే చేసిన యజ్ఞం వివాహం యాగాశ్వం నా అన్నయ్య అనుకో ఎటుచూసినా నీ మీమాంసకి అర్థం లేదు– ఆలోచించు– నేను స్నానం చేసి వస్తాను. నువ్వూ కావిస్తే వెంటనే తిరుగుప్రయాణం అవుదాం.

కేశవచిత్తుదు అన్నిమెట్లూ దిగి నది దగ్గరికి నడిచివెళ్ళాదు! అక్కడో చిన్న తెప్పలాటి దోనె తేలుతూ వుంది. దాంట్లో కూర్చుని తెడ్డువేస్తూ నీటి ప్రవాహానికి వాలుగా ముందుకు వెళ్ళాదు.

ఆ ప్రయాణం అతని తత్వానికి ప్రతీక!

అనూహ్య–

అహల్యలా శిలారూపం ధరించిన మృతికలా వుంది! మనసు మూగగా రోదిస్తోంది! భర్త అదృష్టుడు!

సైగా ఏవో ఉటంకించి తన మనసు నొప్పిని పనికి పురమాయిస్తున్నాడు!

తన పేదరికం, ఒంటరితనం, ఆడతనం— సంకెళ్ళు సంకెళ్ళుగా తన జీవితాన్ని కేవలం కంచెతీగల పొలంగా మారిన ఆ క్షణం—

మృత్యువు ఎందుకు సొంతం చేసుకోదూ అని విలపించింది. మనసు శిలలా మూగగా రోదిస్తోంది.

కళ్ళు గాజుగుళ్ళలా తెర్చుకుని దేనినీ చూడటంలేదు!

ఆ క్షణంలో—

అక్కడ ఒక కారుమేఘం నేలమీదికి దూకింది.

అమాహ్యా—

మొద్దుబారిన తన ఇంద్రియజ్ఞానాలని జాగ్రతం చేసేలోపలే— వానచినుకు దూకుడుమంచి ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేని చిటారుకొమ్మ ఆకులా—

ఆ దూకుడికి— అదిరిపోయింది అమాహ్యా! పొదల గుబురులోంచి ముందుకు దూకిన అగంతకుడు—

తాటికల్లుకోసం చెట్టునెక్కే గీత కార్మికుడిలా— అమాహ్యాని—

రెండు చేతుల్తో పట్టుకుని ఆక్రమించాడు! నోరెత్తి అరవబోయింది. మాట పెగల్లేదు తంత్రులు తెగిన వీణానాదంలా!

అగంతకుడి బలిష్ఠమైన భుజాలు, అమాహ్యాని అప్పడాల కర్ర రొట్టెని వెడల్పు చేయడానికి పదేపదే బలంగా నొత్తినట్టు— నలిపేసాయి!

అమాహ్యా శరీరం—

ఆ ఒత్తిడికి, ఒరిపిడికి రవ్వలుచిమ్మే ఆకురాయిలా స్పందించింది! మనసు లోతు పొరల్లో ఎక్కడో— సాగర గర్భంలో చమురు విక్షేపంలా—




## చావు అనుభవం

ఫ్రాన్స్‌కు చెందిన ఓ మిలిటరీ ఆఫీసర్ బాటిస్టేడే మోంట్‌మోరిన్ అయిదుసార్లు చనిపోయినట్టు ప్రకటించారట! అయితే అయిదుసార్లూ అతను అంత్యక్రియల ముందు లేచి కూర్చున్నాడట! ఎలాగైతేనేం! అతడు చివరకు 1779లో 75 సంవత్సరాల వయసు నిండిన తర్వాత చనిపోయాడు! మంచి అనుభవం కదూ... ఆ ఆఫీసర్‌గారికి!!

— జూపిటర్.

ఆ రాపిడికి "ఆనందం" రగుల్తున్న—

లవణాలతో వుప్పటి రుచి సంతరించుకున్న సాగర తరంగాల్లా కన్నీళ్ళు వుబికొచ్చాయి!

ఏది జరగటానికి తానంతగా ప్రతిఘటించిందో— ఏ అనుభవాన్ని ఆకాశపు అంచులంత దూరం వుంచిందో— ఆ 'అనుభూతి' అశనిపాతమై—

శతకోటి కోట్ల పిడుగుపాటై— తన శీలధనాన్ని దహించింది!

ఏ మగస్పర్శ కోసం తానంతగా తపించిందీ—

ఆ స్పర్శ సర్పసదృశ్యమై ఎదురొచ్చిందో

అంతా ఒక అరాక్షర వ్యవధిలో జరిగింది—

నిరంతరం కొనసాగే ఈ సృష్టికార్యానికి— కాలం కేటాయించేది ఆ అరాక్షర వ్యవధే!

వర్షించిన మేఘంలా తేలికై— అతను లేచి నిలబడ్డాడు! చెదిరిన పంచె సవరించుకుంటూ! అనూహ్య గొంతులో ఏడుపు సన్నగా వానతుంపరలా మొదలై జడివానలా తారాస్థాయినందుకుంది!

అనూహ్య—

నలిపిన వులిపిరి కాగితంలా వుంది!

ఆమె చెక్కిళ్ళ వెంబడి ధారగా కార్తున్న కన్నీళ్ళు సాగర ఘోషకి ప్రతీకలు!

"ఆగ్నేయీ! నువ్వెందుకేడుస్తావ్! నేను చేసింది అబలపైన అత్యాచారం కాదు! వేదశాస్త్ర ప్రకారం నీకు నాకూ ఈ సంగమానికి అనుమతి వుంది"

పేరు తెలీని ఆ ఆగంతకుడు అనూహ్యతో అంటున్న మాటలకి అనూహ్య— జుగుప్సగా ఒకే ఒక్కసారి చూసింది! దాదాపు ఆరడుగులెత్తు చామనఛాయ రంగుతో ముఖంలో ఏమీ రాని పసివాడికి విజ్ఞానబోధన చేస్తున్న ఆచార్యుడి వదనంలో కన్పించే ప్రశాంతత—

అనూహ్యని నివ్వెరపరచాయి!

"ఆగ్నేయీ! ఋగ్వేదంలో నియోగ విధానం ఇందుకు సమ్మతిస్తున్నది. ఉదీర్ష్వ నార్యభి జీవలోకం గతాసుమేత ముపశేష ఏహిహస్త గ్రాభస్య దిధిషోస్త వేదం పత్యుర్జనిత్వ మభిసంబభూద— అంటే ఇందాక నీ భర్త చెప్పినట్టు సంసారానికి తాను అనర్హుడైనవాడు నీకు మరొకరితో సంతానం కోసం నియోగింపబడే అవకాశముంది. పైగా నీ బావగారు నీ కోసం చేసిన ప్రయత్నాన్ని నువ్వు వమ్ముచెయ్యటంవల్ల, నేను చేసిన ఈ యత్నం నిన్ను, నీ భర్తను అనవసర అనుమానాలనుంచీ దూరంచేస్తాయి!

సోమః ప్రథమోవివిదే గంధర్వో వివిద ఉత్తరః
తృతీయో అగ్నిష్టే పతిస్తురీయస్తే మనుష్యజాః

అన్నారు వేదపండితులు— అంటే వంశోద్ధారణ కోసం వివాహం చేసుకున్నవాడు పనికిరాకపోతే, తర్వాతి వాడివల్ల నువ్వు సంతానవతివి కావచ్చు! మొదటి పతిని సోముడని, రెండవ అతన్ని గంధర్వుడని, ఆ తర్వాతి వాడిని అగ్నిష్టుడని పిలుస్తారు. నేను నీకు

అగ్నిష్టుడను.

నీకు తాళికట్టిన భర్త తన అశక్తతలోనే ఒప్పుకున్నాడు. కాబట్టి శాస్త్ర ప్రకారం ఎటువంటి ఆటంకం వుండదు. నువ్వు నాకు కృతజ్ఞురాలివై వుండాలి''

వడగళ్ళవానలా గడగడా సంస్కృత శ్లోకాంతోపాటు మాట్లాడుతున్న ఆ ఆగంతకుడు—

కింద మెట్ల మీదినుంచి నదిలో వున్న తెప్పలో తిరిగొచ్చి పై కొస్తున్న కేశవచిత్తుడ్ని చూశాడు!

అదే అతను చేసిన పొరపాటు!

''భేష్ భేష్ అదీ అలా చెప్పు''

అంతా విని కేరింతలు కొడ్తున్నట్టు, హాయిగా చప్పట్లు కొట్టాడు కేశవచిత్తుడు!

ఆగంతకుడు దిక్కుచచ్చిపోయాడు.

''కాగల కార్యం గంధర్వులే తీర్చారు. నా కోరిక నెరవేరింది. శాంబరీ వుపాసన సత్ఫలితం''

చప్పట్లు కొడ్తూనే వున్నాడు కేశవచిత్తుడు!

తన భార్యని మరొక పురుషుడు రమిస్తే, ఆనందిస్తున్న మొగాడు! అప్పటిదాకా ఏడుస్తూ వున్న ఆమాహ్య—

ఆగిపోయిన వానలా ఒక్కసారిగా వూరుకుని ఆగంతకుడిని, కేశవచిత్తుడ్ని మార్చిమార్చి చూసింది?

ఆచూపు చాలు— అగ్ని రగుల్కొటానికి.

కేశవచిత్తుడి చేతులు రబ్బరుతిత్తుల్లా ఒకదాని కొకటి తగుల్తున్నాయి. ఆగంతకుడిలో



ఏదో మార్పు—

కొలిమిలో కాలిన ఉక్కు ముక్క సాగదీసి గొడ్డలిగా రూపాంతరం చెందినట్టు—

అతన్లో మనిషి మగాడై ముందుకురికాడు!

ఒక్కదూకులో కేశవచిత్తుడి దగ్గరికి లంఘించి కేశవచిత్తుడ్ని ఒడిసిపట్టుకున్నాడు.

కేశవచిత్తుడు కళ్ళలో చావుభయం నాట్యం చేసింది.

"హేస్వే" కీచుగా అరిచాడు కేశవచిత్తుడు. గొంతుమీద బిగుస్తున్న ఆగంతకుడి వేళ్ళని విడిపించుకోటం మొసలి పట్టుని నీళ్ళలో వుండి విదిలించుకోవటమే!

"ధూ"—

ఖాండించి వుమ్మేసాడు ఆగంతకుడు కేశవచిత్తుడి ముఖం మీద!

"తాళికట్టిన భర్తవు. ఆమెకు రక్షణ కల్పించవల్సిన భారం బాధ్యత నీది— మగతనంలేని మొగుడివైనంత మాత్రాన ఆమె మానప్రాణాల్ని గాలికొదిలి, హీనుడై తిరుగుతావా"

ఆగంతకుడు కేశవచిత్తుడ్ని ఒకచేత్తో పట్టుకుని, మరోచేత్తో చెంపల మీద కొట్టాడు!

ఆ దెబ్బ, లేడిపిల్లపైకి గజరాజు విసిరిన తొండం దెబ్బ! కేశవచిత్తుడు, మానసికంగా, శారీరకంగా దుర్బలుడు!

వూహించని ఈ సంఘటనకి బెంబేలెత్తిపోయాడు! అసలే, అర్భకుడు, అందులో అపలాటకంగా నిలబడ్డాడు. కాళ్ళు, వెదురుబద్దల్లా వణుకుతూ పట్టుతప్పాయి!

ఆ రాతి మెట్ల మీద వెనక్కి బొప్పాయి కాయలా దొర్లిపడ్డాడు!

అలా దొర్లిదొర్లి నీళ్లున్న చివరిమెట్టుకి చేరాడు! లేచి నిలబడబోయి, నది నీళ్ళు నిలిచివుండటంవల్ల మొలిచిన పాచిలో జారిపడ్డాడు!

ఆగంతకుడు, వురుకులు పరుగున అక్కడికి చేరుకున్నాడు!

"శాస్త్రం ఒప్పింది, వేదం చెప్పింది, నా తండ్రికి నచ్చింది..." బలహీనమైన స్వరంలో కేశవచిత్తుడు, తన వాదాన్ని వివరించబోయాడు!

ఆగంతకుడి కోపం శిఖరాగ్రమంది!

అక్కడ, అంతకుముందు కేశవచిత్తుడు తిరిగొచ్చిన తెప్పలో పడున్న తెడ్డు అందుకున్నాడు—

"నీ చేతకాని తనానికి ఆ శాస్త్రం వేదం ఒక మిష. పరాయివాడు నీ భార్యని ఆక్రమిస్తే చూస్తూ సంతోషించే నీవు— మగజాతికే కళంకం— శాస్త్ర శాసన ప్రకారం, ఆమెకు నేనిప్పుడు అగ్నిసృష్ట భర్తను. నా ఆఘ్నేయి ఆమె. మీతో బంధాలన్నీ అగ్నిలో దహించుకున్నట్టే? నా పత్నికి నేను నియుక్త భర్తను. ఆమెవైపు కన్నెత్తిచూసే పరాయి మొగాడ్ని చూస్తూ వూరుకోను"

అరుస్తూ ఆగంతకుడు తెడ్డుతో కేశవచిత్తుడి తల మీద నాలుగైదుసార్లు మోదాడు! కేశవచిత్తుడు కూలిపోయాడు. ఆ నిర్జన ప్రాంతంలో తన భాషలో అంతటి వేదజ్ఞాన వివరణ

క్షిస్తున్న ఆగంతకుడి సాహసానికి బిత్తరబోయిన అమూహ్యా—

"నన్ను చెరిచావు. నా కుంకుమ కూడా చెరిపేస్తావా"

అమూహ్యా— ఏడుపు గొంతు పెగుల్చుకుని అరిచింది!

ఆ గొంతు అమృతం నింపిన మధురశంఖం పూరించినట్టుంది! అమూహ్యా వారింపు విన్న ఆగంతకుడిలో వివక్షణ అప్పుడు కళ్ళుతెర్చింది!

చేతిలోని తెడ్డును వదేసి కిందపడ్డ కేశవచిత్తుడి దగ్గరే మోకాళ్ళ మీద కూర్చుని చూసాడు.

రాతిమెట్లకి తలలు బాదుకుంటున్న ప్రతి అల, నదిలోకి తిరిగిపోతున్నప్పుడు కేశవచిత్తుడి రక్తాన్ని గుర్తుగా తీసుకెళ్తున్నాయి!

ఆగంతకుడి దెబ్బలకి తట్టుకోలేక వెనక్కి పడ్డ కేశవచిత్తుడి మెడకిందుగా, కోసుగా వున్న రాయి దిగబడింది.

కళ్ళు తేలేసాడు కేశవచిత్తుడు!

కంకాళంలో మార్తున్న ఆ కాయాన్ని చూసిన ఆగంతకుడు వెంటనే రాయి తగిలిన లీతువులా ఎగిరి తెప్పలోకి దూకి, తెడ్డు వేసుకుని నదీ ప్రవాహపు వోలులో పారిపోయాడు!

అమూహ్యాకి— జరిగిన ఘోరం తెల్సింది!

ఆమెలో అప్పుడు చలనం కలిగింది!

తనది ఏం జీవితం??

వింత అనుభవాలు? అమూహ్యామైన అసంభవాలన్నీ తనకోసమే కూడినట్టు!

కదలటానికి మొరాయిస్తున్న శరీరాన్ని బలవంతంగా కదిపి కేశవచిత్తుడి దగ్గరకి వెళ్ళి చూసింది!

తాను పెళ్ళికూతురిగా వచ్చిన నదీ తీరంనుంచి నూతన వధువు స్థాయి నుంచీ విధవగా వెళ్ళాలి!



## కంగారు

ఏదో ప్రశ్న అడిగాడు రవిని కెమిస్ట్రీ లెక్చరర్.

"నాలిక మీద ఆడ్తోంది కానీ... బయటకు రావటం లేదు సార్!" కంగారుగా అన్నాడు రవి.

"అయ్యయ్యో... జాగ్రత్త! అది పొటాషియం సైనైడ్!" అన్నాడు లెక్చరర్.

జోసెఫ్ (హైదరాబాద్)

మవునంగా చాలాసేపు ఏడ్చింది!

తర్వాత తనని తాను కూడదీసుకుని, కేశవచిత్తుడి శవాన్ని ఆ మెట్ల మీదుగా గుడి ఆవరణలోకి లాక్కొచ్చింది!

అనూహ్య—

జీవితంలో అరుణిమ రాలిపోతున్న గుర్తుగా ఆ రాతి మెట్ల మీద రక్తపు చారికలు పడ్డాయి!

ఎవరైనా వస్తారేమోనని ఎదురు చూసిన అనూహ్యకి ఆ కొండమీదికి దూసుకొస్తున్న చలిగాలి రంపాలు సూర్యకిరణాలుమటుకే కన్పించాయి!

అనూహ్య—

మధ్యాహ్నం సమయానికి కొండదిగి హోమాపూర్‌ముఖియా దగ్గరికి చేరింది.

నడక నేర్చిన శోకదేవతలా—

కదిలివస్తున్న కొయ్య బొమ్మలా వున్న అనూహ్యకి జరిగిన విపత్తు విన్న ఆ గూడెం వారు గుడి కొచ్చి చూసారు!

ముఖియ మనసు కరిగినీరైంది!

ఏం చెయ్యాలో తోచని వాళ్ళు అనూహ్యనే అడిగారు!

ఆ శవంతో ఆగ్నేయపురం— తిరుగు ప్రయాణం అసంభవం—

''అక్కడికలే తీసుకెళ్తాము'' అన్నది అనూహ్య!

సంకేతాలతో సంజ్ఞలతో వారికర్థమయ్యేలా చెప్పింది!

దహన సంస్కారానికి— అవసరమయ్యే డబ్బు అనూహ్య దగ్గరలేదు—

ఆమె చేతికున్న బంగారు గాజుల జత వెండి మర చెంబు పెట్టెలోవున్న పట్టుచీరె, పట్టు అంగవస్త్రాలు— అన్నీ వారి కప్పగించింది!

సాయంత్రానికల్లా— తను కలలు కన్న కాపురం—

కట్టెల్లో కొయ్యలా కర్రి కాలిపోయింది!

అనూహ్య-

రహదారి పక్కన మైలు రాయిలా జరుగుతున్న వన్నీ నిర్వికారంగా చూస్తూ కూర్చుంది!

కాల్తున్న చితి దగ్గరే కాపలాగా కూర్చుంది అనూహ్య—

తన ఆశ, జీవితేచ్ఛ, అన్నీ దగ్ధం అయిపోతుంటే.

ఏమీ అంటని ఆకాశంలా వుండిపోయింది!

ఆ రాత్రంతా అలానే నిరీహంగా కూర్చున్న అనూహ్య మర్నాడు ఉదయం—

తిరుగు ప్రయాణం మొదలుపెట్టింది!

అనూహ్య చేతిలో చిన్న మట్టికుండ.



అందులో అమరలోకాలు చేరుకున్న కేశవచిత్తుడి అస్థికలు!
ఆమె దగ్గర కొంత చిల్లర మిగిలింది!
హేమాపూర్ ముఖియా ఆవూరి చివరి వరకూ బండి కట్టించి పంపించాడు!
అక్కడ్నుంచి అనూహ్య ఆగ్నేయపురం చేరటానికి, చేతినిండా డబ్బులుంటేనే

వారంపైనే పడ్తుంది!
నదిలో నీటి చుక్క ఆవిరై, మేఘమై, వాన చినుకై, చివరికి మళ్ళీ నేలకు చేరినట్లే—
అమూహ్యా—
తిరిగి తనే అత్తిల్లు చేరాలని తీర్మానించుకుంది!
ఆమె తన జీవనయాత్రని, ఆ అస్థికపాత్రతో ప్రారంభించింది! కాలం—
దివారాత్రి దీపాలార్పి వెలిగిస్తోంది!
ఆగ్నేయపురంలో— కలవరం— రాయి విసిరిన కొలనులో అలల అలజడిలా మొదలైంది!
సంగమేశ్వర సిద్ధాన్తిగారితో సహా అమూహ్యా, కేశవచిత్తుడుజాడ తెలీక కంగారుపడ్డారు!
అప్పటికి దాదాపు నలభైరోజులైంది!
శివచిత్తుడు తన స్నేహితుడ్ని హోమాపూర్ పంపించి వెతికించాడు! ఎటువంటి సమాచారం ఇవ్వలేదక్కడి వారు! నటేలుకొడుకు కాంతి, అతని మిత్రబృందం పక్కవూర్లలో వెతికొచ్చారు. నిరాశ తప్ప మరేమీ తేలలేదు! సిద్ధాన్తి గారి పొలంలో బావి పూర్తిగా పూడ్చి జలదేవతారాధన ఆలయ నిర్మాణం పూర్తయ్యింది!
విగ్రహ ప్రతిష్టకి ముహూర్తం ఇంకా సరిగ్గా అయిదు రోజులుంది!
ఆ రోజు తూరుపు మరీ బద్ధకంగా తెలవారుతోంది, రోగిష్టివాడిలా!
సిద్ధాన్తిగారి భార్య సోమేశ్వరీదేవి కళ్ళాపు చల్లిన వాకిట్లో బియ్యపు పిండితో చక్రాల ముగ్గువేస్తోంది!
ఆఖరి చుక్కని గీతతో కలపబోతూ— అక్కడ అడ్డొచ్చిన మురికికాళ్ళని చూసి తలెత్తి నిర్ఘాంతపోయింది.
"ఎవరే అది? అమూహ్యా?!"
ఆవిడ మాటలు గుండెలు చించుకువచ్చాయి?
అమూహ్యా
శతాబ్దాల తరబడి నేలపొరల్లో కూరుకుపోయిన పాతరేసిన ఉక్కుపాత్రలా వుంది!
తలంతా దుమ్ముకొట్టుకుని, చీర చినుగులుపట్టి— పిచ్చిదాన్లా వుంది.
చేతిలో కుండ మటుకు అలానే వుంది! అరవిచ్చిన అరవిందంలా వుండే అమూహ్యా ఎండి ఒరుగైన కనకాంబరంలా నిలబడింది!
"కేశవుడేడే? ఇన్నాళ్ళెక్కడి కెళ్ళారు. చేతిలో అదేమిటి?!" అత్తగారు కురిపిస్తున్న ప్రశ్నల వర్షంలో నీరసించిన గొంతుతో అమూహ్యా సమాధానంగా.
"వారు లేరు"
అంటూ కన్నీళ్ళు ఎండిపోయిన కళ్ళతో చేతిలో కుండ ముందుకు చాచింది!
దాని మూతలాకట్టిన గుడ్డ తొలిగించి చూసిన సోమేశ్వరీదేవి ఆ వీధి గింగురుమనేట్టు

వెర్రికేక పెట్టింది.

"నా కొంప ముంచావు గదే ముదనష్టపుదానా— నా కడుపులో చిచ్చు పెట్టావే జేష్టాదేవి"

ముగ్గు గిన్నె విసిరికొట్టి ఆ ముగ్గులో కూలబడింది శాపనార్థాలు పెడ్తూ!

ఆవిడలా అంటుందని వూహించని అమూహ్యా—

కొమ్మలు అన్నీ కోసేసిన కాండంలా నిలబడింది! అత్తగారి అరుపులు విన్న ఇంట్లో వారందరూ పరిగెత్తుకొచ్చారు! క్షణాల మీద ఆ వార్త ఆగ్నేయపురం అంతా అంటుకుంది. గాలి మంటని వ్యాపింపజేసినట్టు!

అప్పటికే పూజలోవున్న సిద్ధాన్తిగారు మటుకు బైటకి రాలేదు!

వూరువూరంతా చేరింది.

శివచిత్తుడు వచ్చి వివరాలడిగాడు.

"కేశవుడెలా పోయాడు?"

"నదిలో స్నానం చెయ్యబోయి కాలుజారి రాయిపై పడ్డారు" అక్షరాలు అతకనట్టు పలికింది అమూహ్య.

"మరేం చేసావిన్నాళ్ళూ— వాడికాయమేది?!"


"అక్కడే దహన సంస్కారం చేయించారు"

అస్తికలున్న పాత్ర చూపించింది!

"అనాధ ప్రేత సంస్కారమా, మూర్ఖత్వం— ఇక్కడ ఇంతమంది వుండగా వాడికలా అనాధప్రేతంలా పోవాల్సిన ఖర్మమేం పట్టింది"

"నాకు వేరే దారి లేదు"—

"వాడికి శాస్త్రీయంగా తిరిగి సంస్కారం చేసి పుణ్యలోకాల గతిప్రాప్తింప జేస్తాను.



## జీతం

'పోయిన్నెల్లోనే కదా నీ జీతం పెంచాను! మళ్ళా ఇంకో పాతిక పెంచమంటావేంటే'' కోపంగా అంది తాయారు.

"అప్పుడు పెంచింది డియ్యే అనుకోండమ్మగారూ! ఇప్పుడడుగుతోంది గల్ఫ్ వర్ ఛార్జి" వల్లగా చెప్పింది పనిమనిషి

—మోటూరి రాధ
(సికింద్రాబాద్)

అప్పటిదాకా నువ్వు నా తమ్ముడి ముత్తైదు వల్లివే"

శివచిత్తుడు ఆవేశంగా వాకిలి గడపకి వున్న కుంకుమ బొట్టు అమూహ్యా నుదుట పెట్టి ఆమెను చెయ్యిపట్టి లోపలికి తీసుకెళ్ళాడు! ఆమె మెళ్ళో మంగళసూత్రం లేని విషయం అతని కళ్ళ పళ్ళేదు! అక్కడ జేరిన వారందరూ శివచిత్తుడి సంప్రదాయ తత్పరతకి ఆర్ద్రంగా నమస్కరించారు!

అయితే ఎలా పునః దహన సంస్కారం చేస్తారో అర్థంగాలేదు వారికి!

ఆ సందేహానికి సమాధానం మరోగంటకి దొరికింది. కేశవచిత్తుడు అస్థికల్తో పిండిబొమ్మని చేసి ప్రాణ ప్రతిష్ఠచేసి, సకల విధులు జరిపిస్తారు. ఈ వార్త ఆగ్నేయపురం దాటి ప్రయాణించింది! ఈ అవాంతరం వల్ల జలదేవ తారాధనాలయ ప్రారంభోత్సవం వాయిదా పడటం వచ్చని వాళ్ళలో పటేలు ప్రథముడు.

కానీ ఏమీ అనలేని స్థితి—

ఆ ఆలయ ఆదాయం శాశ్వతం— అందులో అతని వాటా పోగొట్టుకోవటానికి అతనేమాత్రం ఇష్టపడడు. అదేమాట శివచిత్తుడితో ఆ రాత్రి అన్నాడు?

శివచిత్తుడికి శివమెత్తినట్టుంది!

తన తమ్ముడి అనర్హ్యత మ రదలికి తెల్పే వుంటుంది. ఆ భయంకర అసహ్యాకరమైన రహస్యం గ్రామానికి వెల్లడి కాకుండా తన వంశాభివృద్ధికి తాను. తండ్రి ఆదేశానుసారం, వేదశాస్త్ర శాసనానుసారం చేసిన యత్నాలన్నీ విఫలమై—

తన కుటుంబాన్ని నట్టేట చిల్లిపెట్టిన నావలా చేసింది మూర్ఖురాలు!

ఆ వుక్రోషం, ఓటమి తెచ్చిన కోపం, శివచిత్తుడ్ని అమానుష కార్యానికి పురికొల్పాయి! పటేలు, శివచిత్తుడు కలిసి చేసిన ఆలోచనది!

"అమూహ్యా— "సతి"

"ఇప్పుడు దానివల్ల లాభమేంటి చిన్నయ్యవారూ"— పటేలు మేధస్సుకి అందని వూహ గురించి అమాయకంగా అడిగాడు!

"ఎక్కడ జలదేవత ఆలయం వెలయవల్సి వుందో అక్కడే సతిదేవత ఆలయం వెలుస్తుంది! కొన్ని ఏళ్ళ క్రితం సతీసహగమనం చేయించేవాళ్ళ మళ్ళీ పురాతన సంప్రదాయాన్ని తిరిగి మనం నెలకొల్పుతాం"

"చిన్నయ్యవారూ, పెద్దయ్యవారు ఒప్పుకుంటారా"—

పటేలు కళ్ళలో, సతీదేవతాలయ ఆదాయం మెరిసింది.

"దీనికి పురాణ దృష్టాంతరాలున్నాయి పటేలుగారూ! విక్రమార్కుడి షట్టభార్యలు, భారతంలో మాద్రి, చిత్తోడు రాణి పద్మిని అంతః పురవాసినులు ఇలా ఎన్నో"

"మన దేశంలో కూడా వున్నయ్యా చిన్నయ్యవోరూ".

"ఆ! వరంగల్లు, ఖమ్మం ప్రాంతాల్లో జరిగిన చరిత్రుంది. మన ఆగ్నేయపురంలో

జరిపించిన ఘనత మనకే దక్కుతుంది''

''ప్రజలు మెచ్చుద్దా''—

''పతీదేవత ఆలయాలు రాజస్థాన్ ప్రాంతంలో ఇప్పటికీ వున్నాయి! దీర్ఘకాల రోగగ్రస్తులకి, గొడ్రాళ్ళకి, పిల్లల జబ్బులకీ అది అమృతప్రాయమైన దివ్యఔషధం—

పతిచితి భస్మం తీసుకున్నవారికి అమరపరం ఖాయం. ఇక ఆలస్యం లేదు. నేను నాన్నగార్ని అడిగి ముహూర్తం నిర్ణయిస్తాను. పటేలుగారిగా అన్ని ఏర్పాట్లు చేయించాల్సింది మీరే''

శివచిత్తుదు తన పథకానికి పటిష్టమైన రూపం కల్పించాడు!

పటేలు దాన్ని ఆచరణలో పెట్టాడు!

మర్నాటికల్లా ఆగ్నేయపురం, అగ్నికుడ్యంలా వుడికిపోయింది.; అరుదైన పతీఆలయం, సిద్ధాన్తిగారి పొలంలో వెలవబోతోంది! సంగమేశ్వర సిద్ధాన్తిగారు ముహూర్తం సరిగ్గా మరో వారానికి నిర్ణయించారు!

ఈ నిర్ణయం పట్ల ఆగ్నేయపురంలో అందరూ— దేవత దిగి వచ్చినంత ఆనందంగా స్వీకరించారు.

ఒక్క కాంతి తప్ప!

అతన్లో మనసు, పురికొస మెలిపెట్టినట్టు బాధపడింది! అతడి సముద్ర ఘోషముందు సంగీత స్వరాలాపనే!

ఈవార్త విన్న అమూహ్య—

విరక్తిగా నవ్వుకుంది!

క్షణం క్షణం మరణించే కంటే ఇలా ఒకేసారి దహించుకుపోవటం క్షేమం— విముక్తి—



స్వేచ్ఛ!

రోజు తర్వాత రోజు చెట్టునుంచి ఆకుల్లా రాలిపోతున్నాయి!

ఆగ్నేయపురంలో పతిదేవత వెలుస్తోంది.

చుట్టుపక్కల వూర్లనుంచి జనం తండోపతండాలుగా తిరణాల ప్రజలా చేరుకుంటున్నారు!

సిద్ధాన్తిగారి పొలం జాతర స్థలంగా మారిపోయింది.

డేరాలు వేసి వచ్చిన జనాలకి రకరకాల తినుబండారాలు, వస్తువులూ అమ్ముతున్నారు!

ముహూర్తపు తేదీ దగ్గరికొచ్చింది— ఇక మూడు రోజులేవుంది! వచ్చిన ప్రతివారూ—

అనూహ్య దర్శనం చేసుకోవాలని ఆమెను తాకి

ఆశీర్వచనం పొందాలని తోసుకు తొక్కిసలాడుతున్నారు!

అనూహ్యని పట్టుచీరతో అలంకరించి, సిద్ధాన్తి గారింటి వాకిట్లోపల ముందులోగిల్లో కూర్చోబెట్టారు!

తెల్లవారుతూండగా మొదలైన 'క్యూ' సాయంత్రం అయినా తరగటంలేదు.

ప్రతివాళ్ళూ— అనూహ్య కాళ్ళు తాకి, దండాలు పెట్టి, తమ శక్తి కొద్దీ కానుకలు పళ్ళెంలో చదివించుకపోతున్నారు!

వారికి ప్రసాదంగా పసుపుకుంకుమ లందిస్తున్నాడు.

శివచిత్తుడు!

పసిపిల్లల్ని అనూహ్య కాళ్ళమీద పడేస్తున్నారు!

ముసలివాళ్ళు సాష్టాంగ పడ్తున్నారు.

ఆడామగా తేడాలేకుండా ఒకరి కంటే మరొకరు ఆ స్పర్శకోసం ఆ దర్శనం కోసం పరితపిస్తున్నారు.

ఈ తతంగం అనూహ్యకి విరక్తిని పెంచింది!

రాత్రి దాటితే తనని అవతారమూర్తిలా భావిస్తున్నారు!

ఈ వార్త తెల్సిన అనూహ్య తండ్రి అయోధ్య రామయ్య పరిగెత్తుకొచ్చాడు!

కాని—

ఆయనకి అనూహ్య దర్శనం లభించడం చాలా కష్టమైంది!

ఆగ్నేయపురం పొలిమేరల్లోనే—

పటేలుగారి పటాలం గ్రామంలోకి పోలీసులు, ఇతర అధికార్లు రాకుండా ఏర్పాట్లు చేసుకున్నారు!

ఇంకొక్కరోజుందనగా రాత్రి పదింటికి అనూహ్య తండ్రిని చూసింది!

ఆమెలో అట్టడుగున వున్న మమకారం, భూమి పొరల్లో వుండే జలధారలా కదిలింది!

“ఏంటీ ఘోరం తల్లీ”—

ఒంటరిగా వున్న అనూహ్యతో విలపించాడు!

కన్నీటి వుప్పెనని ఆపుకున్న అనూహ్య.

"నేనిప్పుడు సతీదేవతని— నీ కూతుర్ని కాదు అయోధ్యరామయ్య నీకే మన్నా కోరికలుంటే నా కాళ్ళు తాకి కుంకుమ తీసుకెళ్ళు" పళ్ళ బిగువున బాధనాపుకుని చెప్పి లేచి లోపలికెళ్ళింది! కొయ్యబారిపోయిన తండ్రి కూలబడిపోయాడు!

అదేరోజు రాత్రి పెరట్లో పందిరి కింద అనూహ్య.

చీరెకు నిప్పంటించుకుని ఆత్మాహుతికి ప్రయత్నించింది!

సరిగ్గా అదే సమయానికి అటు లఘుశంక తీర్చుకోటానికి లేచిన శివచిత్తుడు చూచి గబుక్కున అనూహ్యని పట్టుకుని నేలమీద దొర్లించి, చీరవిప్పేసి, మంటలార్పి "నువ్వు కాల్చుకుచచ్చిపోతే, అది ఆత్మహత్య— కుటుంబానికి అభిశాపం, అప్రతిష్ఠ— అదే పని సామూహికంగా సమాజపరంగా మేం చేస్తే నువ్వు దేవతవై నిల్చిపోతావు—

సతీ ఆలయం వెలిసి ఈ గ్రామం అన్ని అరిష్టాల నుంచీ విముక్తి పొందుతుంది ఏదైనా నువ్వు దహించుకుపోవటమే జరుగుతుంది"—

శివచిత్తుడు అనూహ్య మరణంతో కల్గివున్న లాభాన్ని వివరించాడు!

అనూహ్యకి అదే సరనిపించింది.

"నాకు ఎవరి సుఖంలేదు— నా భర్తకు దక్కనిది ఎవ్వరికీ దక్కనివ్వను— నావల్ల మీ కుటుంబం, మీ గ్రామం లాభపడితే అదే సార్థకం"—

అనూహ్య అలా అని అక్కడ దణ్ణెంమీద ఆరేసున్న మరో చీర చుట్టుకుని గదిలో కెళ్ళింది!

శివచిత్తుడు, ఆ మర్నాడు పొద్దునే జరగవల్సిన సతికి— కేశవచిత్తుడు పిండి, ఆస్థికల బొమ్మ ప్రాణప్రతిష్టకీ ఏర్పాట్లలో మునిగిపోయాడు!

గది చేరుకున్న అనూహ్య భళ్ళున వాంతి చేసుకుంది!



గర్వం

"అబ్బ! నాకెంతో సంతోషంగా ఉందండీ! ఇపుడు మేము కూడా మనింట్లో ఇన్‌కంటాక్స్ రైడ్ జరిగిందని మా లేడీస్ క్లబ్‌లో గర్వంగా చెప్పుకోవచ్చు! తన గుట్టు రట్టయిందని లబోదిబోమంటున్న భర్తతో అందో భార్యామణి!

—జోకర్ (హైదరాబాద్)

తాపీ ఉద్రేకాన్ని తట్టుకోలేక ఆమెకువి మంచినీళ్ళు తాగి పడుకుంది!

తెలవారబోతూండగా మళ్ళీ వాంతి చేసుకుంది!

అనూహ్యకి నోటి వెంబడి నీళ్ళూరి కళ్ళు తిరిగి కడుపులో ఎలాగో అనిపించి— అర్థమైంది.

ఓరి భగవంతుడా! తాను గర్భవతి!

చావు దగ్గరపడ్డ క్షణాన తల్లికాబోతోందా!!

తను బతకాలి!

తనకి చావాలనివున్న తనలో ప్రాణిని చంపే హక్కు లేదు తనకి! అనూహ్యాని స్నానం చేసి రమ్మని కబురొచ్చింది! అంటే ఆఖరిస్నానం అన్నమాట!

ఆమె మనసు సాగర మథనంలా కలవరపడ్తోంది.

తాను గర్భవతి నంటే ఈ కుటుంబంలో ఎవరూ నమ్మరు తనకి జరిగిన అత్యాచారం ఎవరికీ తెలీదు—

స్నానం చేయబోయే ముందు తుపాను రేగిన సాగరంలా కళవెళపడుతూ— వాకిలి వైపు ఆలకించింది!

కేశవచిత్తుడి అస్థికలు పెట్టి పిండి బొమ్మ చేసి ప్రాణప్రతిష్టచేసి — మరణించినట్టు ప్రకటించి పాడెకట్టి ఆ బొమ్మని— పాడెకి కట్టారు!

బద్దలైన అగ్నిపర్వతంలా వుడికిపోతున్న అనూహ్య మావగారి పూజా మందిరంవైపు చూసింది!

బైట శివచిత్తుడితోపాటు ఇతరులు వేదాలు మంత్రాలు చదువుతూ చేస్తున్న ఘోషలో మావగారి గదినుంచి ఎటువంటి ధ్వని రావట్లేదు.

అనూహ్యకి—

ఆ గదొక్కటే తనకి ముక్తి ద్వారం అనిపించింది.

రివ్వున ఒక్క వుదుటున ఆ గదిలోకి వురికింది!

గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తి ధ్యానంలో వుండి కళ్ళు మూసుకుని స్ఫటిక లింగార్చన చేస్తున్నాడు!

ఓంకారనాదం ఆ గదిలో ప్రతి ధ్వనిస్తోంది!

అనూహ్య—

ఇక ఆగలేకపోయింది—

యమపాశం చూసిన మార్కండేయుడు శివలింగాన్ని పట్టుకున్నట్టు—

సిద్ధాన్తి గారి కాళ్ళు పట్టుకుంది!

ధ్యానం భంగమైన ఆయన కళ్ళిప్పి చూసారు.

"నాకు ప్రాణభిక్ష పెట్టండి! నేను బతకాలి!

మీ కోడలిగా కాదు ఒక అబలగా అడుగుతున్నాను అర్థిస్తున్నాను— నాకీ బలవంతపు

మరణం వద్దు''—

తల ఆయన పాదాల మీదాన్చి కన్నీళ్ళతో కడిగింది.

''అదిప్పుడు అసంభవం. నువ్వు దేవతవని ప్రజలు కొలుస్తున్నారు. సతీమాతగా మార్చటానికి ముహూర్తం పెట్టాక నేను ఇప్పుడాపలేను — అరాచకం ప్రబలి అందరం నాశనం అవుతాం''

సిద్ధాన్తిగారి గొంతు అతిసౌమ్యంగా పలికింది.

''మీరు సర్వజ్ఞులు, వేదాల్లో ఏదో ఒక మినహాయింపు మీకు తెలీకపోదు. నన్ను అల్పజీవిగా ఎంచి కాపాడండి'' అనూహ్య బాధలో పుట్టిన జీవి కోసం పడే తపన.

ప్రకృతి తన సృష్టికోసం పడే వేదనని ప్రతిబింబించింది.

''వుంది. ఒకే ఒక్క లొసుగు — కానీ అది నీకు వర్తించదు''

సిద్ధాన్తిగారి స్వరం పశ్చాత్తాపంతో వణికింది.

నీళ్ళయిపోయిన కూజాలో ఆఖరి చుక్కల్లా!

''మీరే కాపాడాలి''

అనూహ్య తల పూర్తిగా ఆయన పాదాల మీద వాల్చేసింది.

సిద్ధాన్తిగారు కళ్ళు మూసుకుని చెప్తున్నారు.

''నీవు గర్భవతివి అయితే — అవునని నిరూపించగల్గితే సతీసహగమనానికి అనర్హురాలవు తావు. కానీ నీ భర్త కేశవుడందుకు అనర్హుడని నాకు తెల్సు''



## కార్లే... కార్లు

జోరుగా కారులో షికారుకెళ్తామా అనుకుంటూ సియోల్ జనానికి కార్ల పిచ్చి ఎక్కువైపోయిందట. జనవరి నాటి లెక్కలకి ఓసారి ప్రేక్షేపి చూస్తే ఒక మిలియన్ కార్లున్నట్టు తెల్సిందట. బాపురే ఇన్ని కార్లే అనుకుని భయపడ్డారట అక్కడి అధికారులు.

కారణం రోజుకు సగటున 650 కార్ల చొప్పున కొత్తవి చేరుతున్నాయట. ఇలా రోజూ రోజుకి వీటి సంఖ్య పెరుగుతూపోతుంటే 1992 నాటికి 1.6 మిలియన్లు, 1994లో 2 మిలియన్లు వుండొచ్చని వాళ్ళ భయం.

అసలే నత్తనడక నడిచే అక్కడి ట్రాఫిక్కి పది మిలియన్లు దాటిన అక్కడి జనాభా ఓ సమస్యైతే మధ్యలో ఈ కార్ల భయం ఒకటి. సియోల్‌తో పోలిస్తే కార్ల సంఖ్య తక్కువున్న మన నగరాల్లో యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువేనేమో?

—శారద

అమూహ్యలో లీలగా మెరిసిన ఆశ — ఆవేశంగా మారింది.

తాను గర్భవతి — కాని చెప్పుకోలేదు.

తన భర్త అనర్హుడని తెల్సి తననీ రొంపిలోకి దింపినందుకు మావగారి మీద పిచ్చికోపం వచ్చింది.

"మీరు మనుషులేనా, మీ కొడుకు సంసారానికి పనికిరాడని తెల్సీ నన్ను పెళ్ళి చేసుకోటానికి ఏ శాస్త్రం ఒప్పింది. పేదింటి పిల్ల ప్రాణాలు తియ్యమని ఏ వేదం చెప్పింది"

ఆవేశంతో ఆయన్ని అనరాని మాటలన్నీ అన్నది.

వానచినుకులు దూకిన సముద్రంలా గంభీరంగా వున్న సిద్ధాన్తిగారు "చూడమ్మా వంశోద్ధారణకు ఎన్నో త్యాగాలు చేసిన మహామహుల వర్తనలో ధర్మసూక్ష్మాన్ని అర్థం చేసుకోవటం అంత సులభం కాదు. మహాభారతంలో భీష్మ ప్రతిజ్ఞవల్ల కురువంశం తర్వాతి తరం లేకుండా అంతరించిపోతుందన్న క్షణాన వ్యాసుడే స్వయంగా తల్లి సత్యవతి ఆజ్ఞ మేరకు అంబ, అంబిక, అంబాలికలకు సంతానోత్పత్తిని కల్పిస్తాడు"

ఆయన భావం కొద్దిగా అర్థమైన అమూహ్య విచలితై నిలబడింది! ఆమె వెనకగా ఆ గది తలుపులు తెర్చి నిలబడ్డ శివచిత్తుడ్నీ అమూహ్యా, సిద్ధాన్తిగారూ చూళ్ళేదు.

కళ్ళు మూసుకున్న ఆయన

"వేద ప్రతిపాద్యం సనాతనం ధర్మమను పాలయంతీ
సతీత్వాం వి యోగే పతింవృణుతే — అని అథర్వణ వేదం,
వివాహిత పితం గృహిత్వైకాదశ పతి పర్యంతం నియోగంకురు
అని రుగ్వేదం చెప్తున్నాయి—

వ్యాసముని అడుగుజాడల్లో నా వంశాభివృద్ధికి — నా కొడుకులు చేయలేని పనీని నేను"—

ధడెల్మన్న శబ్దం విని సిద్ధాన్తిగారు కళ్ళు తెరిచి ఆశ్చర్యపోయారు.

ఎదురుగా అమూహ్యా లేచి నిలబడి తలుపు రెక్కని విసురుగా తోసి బైటకి నడుస్తూ

"చితిలో రగిలే నిప్పులే చల్లగా వుంటాయనిప్పుడు తెల్సింది" అమూహ్యా విసవిసా నడిచి స్నానానికెళ్ళింది.

మరో పావుగంటలో అమూహ్యని—

అపురూపమైన సతీదేవతగా అలంకరించారు.

కాళ్ళకి పసుపు, నుదుట కుంకుమ, చేతికి గాజులు, మెళ్లో పసుపుతాడు.

ఆమెకు నల్లమందు కల్పిన పాలు తాగించారు.

ఎవరేది చెప్తే అది చేస్తోంది యాంత్రికంగా.

మరో నిమిషంలో అమూహ్యని పాడె మీద కూర్చోబెడతారు.

వేల మంది జనం—



అదుపులేని హడావిడి!

బైట వాయిద్యాలు, డప్పులు మోగుతున్నాయి!

అమాత్యుని — ఆఖరిసారిగా దర్శనం చేసుకుందామని వూర్లో ప్రముఖులు కోరారు.

శివదత్తుడి అనుమతితో పటేలుగారి కుటుంబం వచ్చింది.

అమాహ్యా కళ్లు మూతలు పడ్తున్నాయి.

కాంతి అమాహ్యా కాళ్ళు తాకబోయాడు.

అంతటి నిస్త్రాణ స్థితిలోనూ ఆమె కాళ్ళు వెనక్కి తీసుకుని "నువ్వు నా?! నేను తల్లిని కాబోతున్నా నువ్వు నమ్ముతావ్ కదూ" — అమాహ్యా పాలిపోయింది. కాంతి ముఖం పాలిపోయింది. ఆ తర్వాతి అయిదు నిమిషాల్లో.

పతిదేవత కామువ్న — అమాహ్యా పాడె మీద వూరేగించబడ్తూ సిద్ధాన్తిగారి పొలంలో ఏర్పాటుచేసిన ఆలయానికి చేరుకుంది.

అమాహ్యా ఒళ్లో కేశవచిత్తుడి అస్తికలున్న పిండిబొమ్మ!

అమాహ్యా చేతులు కాళ్లు కట్టేసారు.

పాడెమీద అమాహ్యాని కూర్చోబెట్టి చితిపేర్చిన చోటికి తీసుకెళ్ళారు.

దారమ్మట జనం చేతులెత్తి దణ్ణాలు పెడ్తున్నారు.

చితిని ఏడడుగులెత్తు పేర్చారు.

చుట్టూరా మూడడుగుల లోతున కందకం తవ్వి వుంది.

ఆ చితికి తొమ్మిదివైపులా నిప్పంటించేందుకు నేతి డబ్బాలు సిద్ధంగా వున్నాయి!

పాడె చితిని చేరింతర్వాత, మంత్రోచ్చారణ మధ్య అమాహ్యా గాజులు పగలకొట్టి, బొట్టు చెరిపి, మెళ్ళో పసుపుతాడు తెంపి—

కేశవచిత్తుడి అస్తికల బొమ్మకి చుట్టిన బట్టలు ఊడదీసి వేయిపోసారు.

శివచిత్తుడు ఆధ్వర్యంలో ముప్పైమంది మంత్రాలు చదువుతున్నారు.

పరీక్ష అప్పుడే మొదలైంది.

కాంతి మెల్లిగా తన స్నేహితుల్తో అన్న రహస్యం, బహిరంగసత్యమై దావానలం అంటుకున్నట్లు—

"చిన్నయ్యవారి అడోరు తల్లి కాబోతున్నారంట— ఆమెను సతిచేస్తే మనూరు మట్టిగడ్డయి శ్మశానమవుద్దంట"—

ఒక చెవి నుంచి మరొకరికి—

దూది పర్వతం అంటుకున్న నిప్పురవ్వలిప్తలో లక్ష వంతులా దహించినట్టు, ఆ వార్త ఆ ప్రజావాహినిలో ప్రజ్వరిల్లింది.

"గర్భవతిని సతి చెయ్యకూడదు"—

"దింపండి, ఆపండి"—

జనం వెర్రెత్తినట్టు అరుస్తున్నారు.

శివచిత్తుడికి, పటేలుకి పాలుపోలేదు.

"ఆమె గర్భవతి కాదు, కాలేదు"

శివచిత్తుడు మాట జారాడు.

వెంటనే వెర్రి జనం విరగబడ్డారు.

"ఎలా కాదు? కాదని రుజావు చెయ్యండి"

"దింపండి – తల్లి కాలిస్తే భూమి తల్లి బద్దలవుతుంది"

జనం పిచ్చిగా పైపైకి రావటంతో, బెదిరిన శివచిత్తుడు అమాహ్యా ఎట్టి పరిస్థితుల్లోనూ తల్లి కాలేదన్న ధీమాతో "సరే ధన్వంతరి దగ్గరికి తీసుకెళ్దాం. ఆమె గర్భవతి కాదని రుజువైతే మీరెవ్వరూ ఇంక అడ్డు రాకూడదు"–

అని అమాహ్యాని చితిపై నుంచి దింపించాడు.

కాండంలేని కొమ్మలా సొమ్మసిల్లిపోయినామెను

ఆగ్నేయపురంలో ధన్వంతరిగా అందరికీ మందులిచ్చే సంగమేశ్వర సిద్ధాన్తిగారింటికే తీసుకొచ్చారు.

అయితే ఈ హడావిడిలో అంతకుముందు అక్కడికి చేరుకున్న ఓ ఆగంతకుడు అమాహ్యాని దూరం నించీ చూసి


"ఆగ్నేయీ"– అని పిచ్చిగా పరిగెత్తటం ఎవరూ గమనించలేదు.

అమాహ్యాని మోసుకొస్తున్న వారికంటే ముందు శివచిత్తుడు గబగబా పరిగెడుతూ సిద్ధాన్తిగారి దగ్గరకొచ్చి గోడ తగిలిన గోలీకాయలా ఆగిపోయాడు.

సంగమేశ్వర సిద్ధాన్తి ఎవర్తోనో రహస్యంగా మాట్లాడుతున్నాడు తన పూజా మందిరంలో

"సంగమేశ్వర సిద్ధాన్తిగారూ ఆపండి అక్రమాన్ని లేదా మీ రహస్యాన్ని బట్టబయలు చేస్తాను"–

ఆగంతకుడు బెదిరింపు స్వరం చాలా కఠినంగా ధ్వనిస్తోంది.



"నిర్మలశర్మా నేను నీకు రాసిన వుత్తరం చూపించి ఇంత రభస చేస్తావనుకుంటే నిన్నసలు ఆ పనికి నియోగించకపోదును" సిద్ధాన్తిగారి మాటలు చాలా పరితాపంగా వున్నాయి.

"సంగమేశ్వర సిద్ధాన్తిగారూ మీకు అంతరంగిక శిష్యుడివని నన్ను నీ కోడలికి నియుక్తపతిని కమ్మని రాసావు — ఆ పని నెరవేర్చాను కానీ, మగజాతికే మచ్చగా వున్న నీ కొడుకు మరీ ఇంత అర్భకుడనుకోలేదు — దెబ్బ కొట్టానేగానీ, ప్రాణాంతకమవుతుందనుకోలేదు"

"వాడి ప్రాణాలు తీసి పారిపోయి ఇప్పుడొచ్చి నా ప్రాణాలు తీస్తున్నావు"

"కాదు — ఆమె నియుక్తపతిగా కాపాడుకుందామని ప్రయత్నం. ఆమెని నా భార్యగా తీసుకెళ్తాను. గర్భవతి అని ప్రకటించు చాలు"

"నిర్మల శర్మా జనం వూరుకోరు. నిన్నూ నన్నూ రాళ్ళుపెట్టి కొట్టి చంపుతారు"

సిద్ధాన్తిగారి మాటలకి శివచిత్తుడు అడ్డు తగిలాడు.

"నాన్నగారూ! మీరనుకున్నట్టు ప్రజలు రాక్షసులు కారు. అనూహ్య గర్భవతి అవునో కాదో తెల్సుకోమని, సతికానున్న చితిమీది నుంచి దింపారు"

శివచిత్తుడికి జరిగిందంతా స్థూలంగా అర్థమైంది.

వంశోద్ధారణ కోసం తండ్రి తనను శాస్త్ర శాసనపరిధిలో బంధించినట్టు, తనకి తెలీకుండా మరదలిపైకి మరొకర్ని ప్రయోగించాడు. అదీ అత్యంత రహస్యంగా!

అది బెడిసి ఈ ఉపద్రవం వాటిల్లింది.

శివచిత్తుడు మరో మాట మాట్లాడకుండా, నిర్మలశర్మ చెయ్యి పట్టుకుని ఆ గది నుంచి బైటికి లాక్కొచ్చాడు.

జనసముద్రం సిద్ధాన్తిగారింటి ముందు, వుప్పెన వాకిట్లోకి దూకుతోంది.

అనూహ్యని ముందు వరండాలో పడుకోబెట్టి,

"పెద్దయ్యవారూ చూసి చెప్పండి, చిన్నకోడలు తల్లి కాబోతున్నదా?!"

పటేలు గొంతు పదును రంపం రాతిమీద రాసినట్టు పలికింది.

"చూస్తానుండండి"

అంటూ నాడి పట్టుకుని, గుండె చప్పుడు విని శ్రద్ధగా పరీక్షించాడు.

నిశ్శబ్దం!

తుఫాను ముందు ప్రశాంతత!

అందరూ ఆత్రుతగా, భయంగా ఫలితం కోసం ఎదురుచూస్తున్నారు.

నిర్మలశర్మ నిశ్చలంగా వున్నా,

ఆ జనవాహినిని చూసి అతన్లో వణుకు పుట్టింది!

శివచిత్తుడు మటుకు అక్కడలేడు.

మరో రెండు నిమిషాలలో అనూహ్యా గదిలో అన్నీ కలియజూసి వెతికి, ఆమె పరుపు కింద దాచుకున్న మంగళసూత్రం తెచ్చాడు!

సంగమేశ్వర సిద్ధాన్తిగారు, ఏదో రసం తన మందుల పెట్టెలోంచి తీసి బలవంతాన అనూహ్యా చేత తాగించారు.

వెంటనే వాంతి చేసుకుని మెలకువ తెచ్చుకుంది.

"నేను గర్భవతిని — నేను తల్లిని కాబోతున్నా — నన్ను కాపాడండి" అని వెర్రిగా అన్నది.

కొండపైనుంచి పడ్తున్న రాయి శబ్దం చేసినట్టు!

జనం మునివేళ్ళమీద నిలబడ్డారు.

శివచిత్తుడు మెల్లిగా తాను తెచ్చిన మంగళసూత్రం నిర్మలశర్మ చేతికిచ్చి—

"తమ్ముడూ ఈ అరిష్టానికి కారకులైన మమ్మల్ని క్షమించి ఆ నీ ఇల్లాలిని ఏలుకో" అన్నాడు.

సిద్ధాన్తిగారు మళ్ళీ పరీక్ష చేసి అనూహ్యాని,

తానే లేపి పడక్కుర్చీలో కూర్చోబెట్టి,

"మా చిన్నకోడలు గర్భవతి, ఆమె భర్త—"


ఆగిపోయిన సిద్ధాన్తిగారి వాక్యాన్ని శివచిత్తుడు పూరించాడు.

"నా సోదరుడే నిర్మలశర్మ — మీ అందరి సమక్షంలో వారికి పునర్వివాహం — శాంభరీ ఆలయంలో జరిగిన గాంధర్వ వివాహానికిది సర్వసమ్మతమైన ఆమోదం—"

నిర్మలశర్మను అనూహ్యాకి తాళి కట్టమని పురమాయించారు!!

అక్కడ చేరిన జనానికి సగం అర్థమైంది — సగం కాలేదు.

అయినా తల్లి కాబోతున్న ఓ అబల ఆహుతి ఆపినందుకు ఆనందిస్తూ, పౌరోహితులందించిన అక్షింతలు చల్లారు!



## విశ్రాంతి

"ఓ డాక్టర్‌ని కన్సల్ట్ చేస్తే నెలరోజులు సముద్రతీరంలో విశ్రాంతి తీసుకోమన్నాడు! ఎక్కడకు వెళ్ళమంటావ్?" అడిగాడు రేవంత్ ప్రశాంత్‌ని.

"ఇంకో డాక్టర్ దగ్గరకు వెళ్ళు!" బదులిచ్చాడు ప్రశాంత్.

—జోకర్ (హైదరాబాద్)

గుడిమెట్ల సంగమేశ్వర సిద్ధాన్తిగారు
"ఇహైవ వస్తం మావి యౌష్టం విశ్వమాయుర్ వ్యశ్నుతం
క్రీడంతౌ పుత్రైర్ నప్తృభిర్ మోదమానౌ స్వేగృహే"
మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.
వాయిద్యాలు మోగాయి!
ఆ సందడిలో — అక్కడలేని ఒకే ఒక వ్యక్తిని ఎవరూ గమనించలేదు.
శివచిత్తుడు—
ఒంటరిగా నడుచుకుంటూ సిద్ధాన్తిగారి పొలంలో

సతీదేవతాలయానికి సిద్ధంగా వుంచిన చితి దగ్గరికి చేరుకుని పేర్చిన కట్టెలపైన నేతిడబ్బాలు కుమ్మరించాడు.
అగ్గిపుల్లతో నిప్పంటించాడు!
ఎండుపుల్లలూ, మంచినేయి,
దూదిచొప్ప అంటుకున్నట్టు భగ్గుమన్నాయి.

అంతే!
ఒక్క వుదుటున ఆ అగ్నిశిఖలోకి ఎగిరి దూకాడు!
ఆ బడబాగ్ని ఒక్కొక్క అణువునూ దహిస్తూంటే
వానచినుకులు, బురద కడిగేస్తున్న ఆకులా అనుభూతి చెందాడు.
ఆగ్నేయపురం—

ఆ ఆత్మాహుతిని చరిత్రగా చెప్పుకుంది—
ఆ చరిత్ర చెక్కిన ఈ అక్షరాలు—
మగాడి బలహీనత దాచుకునే తెర వెనకాలుండే రాక్షసత్వాన్ని ఒలికించాయి!
అక్షరానికీ అక్షరానికీ మధ్య
అంతరిక్షం అంత మిథ్య—
ఆ మిథ్యలోంచి వుద్భవించిన ఒక సత్యం—
వ్యథ, వధ తప్పించుకోలేని
ఆడపడుచులకి — అంకితం.

(అయిపోయింది)

*